




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 9 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 106

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుళ చతుర్ధశి ఉ.7.48, మరియు అమావాస్య తె.5.46 వరకు శ్రవణం మ.12.34 వ్యర్జం ఉ.7.42 నుంచి తిరిగి తె.4.19 నుంచి 5.49 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు

# ఏపీలో పొత్తుల హడావిడి

చంద్రబాబు - అమిత్ షా భేటీలో పొత్తు పైన సానుకూలత వచ్చినా సీట్ల అంం పైన క్లారిటీ రాలేదని సమాచారం. పొత్తులో భాగంగా జనసేన, బీజేపీకి 40 అసెంబ్లీ, 8 ఎంపీ స్థానాలను ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమైనట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి తమ రెండు పార్టీలకు 55-60 అసెంబ్లీ స్థానాలు 10-12 ఎంపీ సీట్లు ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినట్లు సమాచారం.





## ఇప్పటికే బిజెపి నేతలతో చంద్రబాబు చర్చలు

- జనసేనాని సైతం ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధం ● మరోవైపు ఏపి సీఎం సైతం ప్రధాని మోడీతో నేడు సమావేశం ● ఇప్పటికే ఢిల్లీ చేరిన ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి
- ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ఎన్నికల పోరులో తమదే విజయమని వైసిపి ధీమా
- జగన్ సర్కారును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారంటున్న దేశం-జనసేన

గత ఏడాది ఎన్నికలు జరిగిన తెలంగాణలో పొత్తుల ప్రభావం కన్నా చాలా పార్టీలు ఎన్నికలలో పాల్గొన కుండా సైలెంట్ అయిపోవటంతో అధికార పార్టీ ఎన్ని ఎత్తులు వేసినా ఫలితం కనిపించలేదన్నది ఫలితాలతో తేలిపోయింది. ఇక ఈ ఏడాది ఎన్నికలు జరగాల్సిన ఏపీలో మాత్రం ఇంకా ఊగిసలాట కొనసాగుతోంది.చివరాకరికి వామపక్షవాదులు కూడా వైసీపీకి దగ్గరవ్వాలనే ఆసక్తి ప్రదర్శించకపోవటంతో సింగిల్ గా వస్తామంటూ వైసీపీ చెబుతోంది.

2లో

## మరో రెండు గ్యారెంటీలు
# అమలు

- కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ ● ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వెల్లడి ● ఇచ్చిన హామీలను సర్కార్ అమలు చేస్తుందని వివరణ ● ప్రగతి భవన్..ప్రజాభవన్‌గా సర్కార్ మార్చిందని తెలిపిన తమిళి సై

తెలంగాణలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. ముందుగా కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ తమిళిసై.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెను తొలగించారన్నారు.



3లో

## కంగారుగా ఢిల్లీకి సీఎం వైఎస్ జగన్



2లో

- పొత్తుల హడావుడితో హస్తిన బాట ● నేడు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ ● ఇండియా టుడే సర్వేతో అధికార పార్టీలో గుబులు
- నిధుల కోసమే అంటున్న సజ్జల

## బీసీలకు అవమానమే



3లో

- కేంద్ర బడ్జెట్‌లో రూ.2150 కోట్లేనా
- దేశంలోని 75 కోట్ల బీసీలపై చిన్న చూపు ఎందుకు ● జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతల చర్చలు

## వాడి వేడిగా అసెంబ్లీ
# సమావేశాలు



3లో

- అధికార, విపక్షాల సమర సన్నద్ధం ● సాగునీటి ప్రాజెక్టులపై హెూరెత్తనున్న సభ ● వ్యవసాయంపై ప్రత్యేక బడ్జెట్ ● అసెంబ్లీలో భట్టి విక్రమార్క, కౌన్సిల్‌లో శ్రీధర్ బాబు ● ప్రాజెక్టులపై చర్చకు బిఆర్ఎస్
- చర్చలో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు వాడి వేడిగా జరగనున్నాయి. అధికార పక్షమైన కాంగ్రెస్ మరియు ప్రధాన ప్రతిపక్షమైన బి.ఆర్.ఎస్ సభ్యుల మధ్య భాగ్యం కొనసాగే అవకాశాలుసు.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం అయిన నేపథ్యంలో ఉభయ సభలనూ ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# దేశానికి ఆదర్శం

- ఎంపీల వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ● ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినప్పుడల్లా మన్మోహన్ గుర్తొస్తారు ● మావి రాజకీయ విభేదాలు వ్యక్తిగత విభేదాలు కానే కావు ● దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి ● దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉంది



6లో

పార్లమెంటులో సమావేశంలో ఎంపీల వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను హృావిదయపూర్వకంగా ప్రశంసించారు. మన్మోహన్ జీతో తనకు సైద్ధాంతిక విభేదాలు ఉండవచ్చని, అయితే ఆయన ఎప్పుడూ దేశానికి మార్గదర్శకంగా వ్యవహరించారని ప్రధాని అన్నారు.

## భారత్-మయన్మార్ మధ్య
# రాకపోకలు బంద్



6లో

- ఇక యథేచ్ఛగా వచ్చి వెళ్లాలంటే కుదరదు ● తక్షణమే నిలిపివేస్తున్నామన్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

## అంతా ఇంతే!




మీ తిట్లు విని చాలా రోజులు అయింది కదా సార్

# లోకేశ్ శంఖారావం

- ఈ నెల 11 నుంచి ఉత్తరాంధ్ర పర్యటన ● యువగళం స్ఫూర్తితో మరో యాత్రకు శ్రీకారం చుడుతున్న లోకేశ్
- ఉత్తరాంధ్రలో కేడర్‌తో వరుస సమావేశాలు ● 11 రోజుల పాటు 31 నియోజకవర్గాలను కవర్ చేసేలా పర్యటన



2లో

జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈనెల 11వతేదీనుంచి శంఖారావం పేరుతో మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్ ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి యువనేత పర్యటన సాగనుంది.

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుంది. 11రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ యాత్ర సాగనుంది.

## నేడు తెలంగాణ
# క్యాబినెట్ భేటీ

- కీలక అంశాలపై చర్చ ● ఉచిత విద్యుత్ , ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్వేత పత్రం, వ్యవసాయ బడ్జెట్ వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం



## రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల




6లో

- 15 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం
- 27 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ● 27న సాయంత్రం 5 గంటల నుంచి కౌంటింగ్

## కోడికత్తి కేసు నిందితుడు శ్రీనుకు భారీ ఊరట.. బెయిల్ మంజూరు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి జగన్ పై కోడికత్తితో దాడి చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాస్ కు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. శ్రీను బెయిల్ పిటిషన్ ను విచారించిన కోర్టు జనవరి 24న తీర్పును రిజర్వ్ లో పెట్టి, ఈరోజు తీర్పును వెలువరించింది. గత ఐదేళ్లుగా శ్రీను జైల్లోనే మగ్గి పోతున్న సంగతి తెలిసింది. మరోవైపు శ్రీనుకు హైకోర్టు పలు షరతులు విధించింది. కేసు గురించి మీడియాతో మాట్లాడకూడదని ఆదేశించింది. రూ. 25 వేల పూచీకత్తుతో 2 ష్యూరిటీలు సమర్పించాలని చెప్పింది. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పీఎస్ లో హాజరుకావాలని ఆదేశించింది. ర్యాలీల్లో పాల్గొనకూడదని షరతు విధించింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌరహక్కు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కేసులో జగన్ రెండో సాక్షిగా ఉన్నారు. విమానాశ్రయం అసిస్టెంట్ కమాండెంట్ దినేశ్ కుమార్ తొలి సాక్షిగా ఉన్నారు. ఎన్ఐఏకు దినేశ్ తన వాంగ్మూలాన్ని ఇచ్చారు. రెండో సాక్షిగా ఉన్న జగన్ మాత్రం.. తాను కోర్టుకు రాలేనని చెవుతూ, అడ్వొకేట్ కమిషనర్ ను నియమించి, తన తరవున ఆయన సాక్ష్యం చెప్పేలా పిటిషన్ వేశారు. దీంతో, జగన్ తరవున అడ్వొకేట్ కమిషనర్ కోర్టుకు హాజరవుతున్నారు. ఇంకోవైపు, కుట్ర కోణంపై మరింత లోతైన విచారణ జరపాలని కోరుతూ మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన ఎన్ఐఏ కోర్టు 2023 జులై 25న పిటిషన్ ను డిస్మిస్ చేసింది. దాడి విమానాశ్రయంలో జరగడంతో కేసు ఎన్ఐఏ పరిధిలోకి వెళ్లింది.

# ఏపీలో పొత్తుల హడావిడి

- ఇప్పటికే బీజేపీ నేతలతో చంద్రబాబు చర్చలు
- జనసేనాని సైతం ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధం
- మరోవైపు ఏపి సీఎం సైతం ప్రధాని మోడీతో నేడు సమావేశం
- ఇప్పటికే ఢిల్లీ చేరిన ఏపి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి
- ఎన్ని పార్టీలు కలసి వచ్చినా ఎన్నికల పోరులో తమదే విజయమని వైసిపి ధీమా
- జగన్ సర్కారును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారంటున్న దేశం- జనసేన



అమరావతి... గత ఏడాది ఎన్నికలు జరిగిన తెలంగాణలో పొత్తుల ప్రభావం కన్నా చాలా పార్టీలు ఎన్నికలలో పాల్గొన కుండా సైలెంట్ అయిపోవటంతో అధికార పార్టీ ఎన్ని ఎత్తులు వేసినా ఫలితం కనిపించలేదన్నది ఫలితాలతో తేలిపోయింది. ఇక ఈ ఏడాది ఎన్నికలు జరగాల్సిన ఏపీలో మాత్రం ఇంకా ఊగిసలాట కొనసాగుతోంది. చివరాకరికి వామపక్షవాదులు కూడా వైసీపీకి దగ్గరవ్వాలనే ఆసక్తి ప్రదర్శించకపోవటంతో సింగిల్ గా వస్తామంటూ వైసీపీ చెబుతోంది. ఆ పార్టీ ఎవరినీ కలువుకోవాలనుకోవట్లేదు అందుకే ఒంటరి పోరు అంటోంది . ఇక ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టీడీపీ మాత్రం అందర్నీ కలువుకొని వైసీపీతో యుద్ధం చేయాలని చూస్తోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాలనేది చంద్రబాబు ఆలోచన. పైకి మాత్రం ఎవరు కలిసొచ్చినా రాకపోయినా.. అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ వచ్చిన టిడిపికి చంద్రబాబు అరెస్టు తదుపరి రాజమండ్రి సెంట్రల్ జైల్లో కలసిన జనసేనాని అప్పటికప్పుడే బాలకృష్ణ, నారాలోకేష్‌ల సమక్షంలో పొత్తు ప్రకటించడంతో కొత్త ఉత్సాహం ఇచ్చినట్టు అయ్యింది.

వాస్తవానికి 2014 ఎన్నికల్లో పార్టీ నిర్మాణం కోసం అంటూ పోటీకి దిగకుండా ఒడ్డునే ఉండి టీడీపీ, బీజేపీని సపోర్ట్ చేసి వారి విజయంలో భాగస్వామి అయ్యారు పవన్ కళ్యాణ్. 2019లో ఒంటరిగా బరిలో దిగి సింగిల్ సీటు సంపాదించారు. స్వయానా పవన్ రెండు చోట్లా ఓడిపోయినా, జనసేన బోణీ కొట్టిందనే సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు. ఆ ఒక్క ఎమ్మెల్యే కూడా వైసీపీ పంచన చేరే సరికి జనసేన స్కోర్ జీరోగా మిగిలి పోయిందనే చెప్పాలి. ఆపై బీజేపీతో పొత్తులో ఉన్న పవన్ ఆ ఒక్క పార్టీతోనే కలసి వస్తారని అనుకున్నా అనూహ్యంగా తెలుగుదేశం పార్టీ తో పొత్తు ప్రకటనలో 2024 ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వటంతో పాటు బిజేపిని కూడా తమ కూటమి వైపు నడిపించాలని వీలును బట్టి పార్టీ పెద్దలపై వత్తిడి చేస్తునే ఉన్నారు. బీజేపీని వదిలేసి టీడీపీతో కలసి వెళ్లడం మిత్ర ధర్మానికి సహేతుకం కాదని భావించే ఆయన టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కోసం ట్రై చేసినట్టు కనిపిస్తోంది, సీట్ల విషయంలో ఇప్పటికే పార్టీ నాయకులకు ఓ క్లారిటీ ఇచ్చారు పవన్, తాను సీఎం సీటు పోటీలో కూడా లేనని తేల్చేశారు. అయితే పొత్తులో ఉన్న బీజేపీతో పాటు టీడీపీతోనా కలసి కట్టుగా ముందుకు సాగుతుండటంతో ఎవరికి అనేది తేలాల్సి ఉంది., ఈ నేపథ్యంలో చంద్రబాబుకు ఢిల్లీ నుంచి పిలువు రావటం సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఎన్డీఏలోకి టీడీపీ తిరిగి చేరటం దాదావు ఖాయమైంది. అమిత్ షా తో చంద్రబాబు తాజా భేటీలో ఈ మేరకు చర్చ జరిగింది. కొన్ని ప్రతిపాదనల పైన తుది నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.



మరోవైవు చంద్రబాబు - అమిత్ షా భేటీలో పొత్తు పైన సానుకూలత వచ్చినా సీట్ల అం పైన క్లారిటీ రాలేదని సమాచారం. పొత్తులో భాగంగా జనసేన, బీజేపీకి 40 అసెంబ్లీ, 8 ఎంపీ స్థానాలను ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమైనట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి తమ రెండు పార్టీలకు 55-60 అసెంబ్లీ స్థానాలు 10-12 ఎంపీ సీట్లు ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినట్లు సమాచారం. అయితే, 9న బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించి పొత్తుల పైన నిర్ణయం తీసుకుంటామని అమిత్ షా చెప్పినట్లు తెలుస్తోంది. ఇటు తన పార్టీ నేతలతో చర్చించి సీట్ల ప్రతిపాదన పైన మరోసారి కలుస్తానని చంద్రబాబు చెప్పినట్లుగా సమాచారం.

2014లో టీడీపీ సపోర్ట్ తో ఏపీలో 4 అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ, 2019లో జీరో దగ్గరే ఆగిపోయింది. స్థానిక ఎన్నికలు, ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావం మరీ తీసికట్టుగా ఉంది. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా టీడీపీ జోరు చూపించింది కానీ, బీజేపీ ప్రభావం శూన్యం. కేంద్రంలో బీజేపీ తీసుకునే నిర్ణయాలకు వైసీపీ వంతపాడుతున్నా.. ఏపీ రాజకీయాల విషయానికొచ్చే సరికి ఆ రెండు పార్టీలు కలిసేలా లేవు. సింగిల్ గా ఫైట్ చేసినా, జనసేనతో కలసి పోరాటం చేసినా పెద్దగా తేడాలేదు. అందుకే టీడీపీతో బేరాలాడేందుకు బీజేపీ ఉత్సాహంగానే ఉన్నట్టు తెలుస్తోంది.

ఈ సమయంలోనే అవసరమైతే మూడు పార్టీల నుంచి సీట్ల ఖరారు అంశం పైన ముగ్గురు నేతలతో ఒక కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. ఢిల్లీకి రావాల్సిందిగా పవన్ కు పిలువు రావటంతో ఈ రాత్రి లేదా రేవు ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది

ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో వైసీపీకి కూడా లోలోపల భయం ఉన్నా.. మరీ అధికారం దూరంకాదనే ధీమాతో ఆ పార్టీ ఉంది. వైనాట్ 175 అనేది పెద్ద టార్గెట్ అని జగన్ కి కూడా తెలుసు. టార్గెట్ పెద్దదిగా ఉన్నప్పుడే కనీసం 151ని క్రాస్ చేయొచ్చనే ఆలోచన ఆ పార్టీనేతల్లో ఉంది. అయితే ప్రతిపక్షాలు ఏకమైతే మాత్రం గెలిచే సీట్ల విషయంలో తేడా రావొచ్చు. అందుకే 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తానని చెప్పే దమ్ము టీడీపీకి ఉందా, జనసేనకు ఉందా అంటూ రెచ్చగొడుతోంది. అటు సీఎం జగన్ ఢిల్లీ వెళ్తున్నారు. ఈ రాత్రికి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. రేవు ఉదయం ప్రధానితో సమావేశం కానున్నారు. అధికారిక టూర్ అని చెబుతున్నా..ఎన్నికల సమయం..పొత్త రాజకీయాల వేళ జగన్ పర్యటన పైన అనేక రకాలుగా చర్చ మొదలైంది. ఇప్పటి వరకు కేంద్రంలో పలు సందర్భాల్లో బీజేపీ ప్రభుత్వానికి బిల్లుల ఆమోదంలో జగన్ పార్టీ సహకరిస్తూ వచ్చింది. జగన్ అభ్యర్ధనల పైన కేంద్రం నుంచి సానుకూలత కనిపించింది. ఇప్పుడు బీజేపీ ఏపీలో టీడీపీతో జత కట్టటం ఖాయంగా కనిపిస్తున్న వేళ జగన్ పర్యటనకు ప్రాధాన్యత పెరిగింది.

క్లుప్తంగా చెప్పాలంటే ప్రతిపక్షాలన్నీ కలిస్తే వైసీపీకి నష్టం, విడివిడిగా పోటీ చేస్తే మాత్రం అధికార పార్టీకి లాభం. ఈరెండిటిలో ఏది జరిగినా అధికారం మాత్రం తమకు దూరంకాదనే ధీమాతో ఉంది వైసీపీ.

## కంగారుగా ఢిల్లీకి సీఎం వైఎస్ జగన్



ఢిల్లీ : ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఈరోజు ఢిల్లీకి వెళ్తున్నారు. సాయంత్రం ఆయన ఢిల్లీకి చేరుకుంటారు. ఢిల్లీ పర్యటనలో ఆయన ప్రధాని మోదీతో భేటీ అవుతారు. రేవు ఉదయం ప్రధానిని జగన్ కలవనున్నారు. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండానే హఠాత్తుగా జగన్ ఢిల్లీకి వెళ్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరోవైవు టీడీపీ అధినేత చంద్రబాబు నిన్న రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన సంగతి తెలిసిందే. దాదావు గంటసేవు వీరి మధ్య చర్చలు కొనసాగాయి. రెండు పార్టీల మధ్య పొత్తు పొడిచే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. అమిత్ షాను చంద్రబాబు కలవడం, మోదీని జగన్ కలవనుండటం ఏపీ రాజకీయాల్లో ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి. జరుగుతున్న పరిణామాలతో ఏపీ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి.

## వైయస్ షర్మిలకు 2+2 భద్రత పెంపు



కడప, సూర్య బ్యూరో ప్రతినిధి : పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అభ్యర్థన మేరకు రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ వన్ గన్ మెన్ సెక్యూ రిటీ నుండి టూ ప్లస్ టూ గా పెంచడం జరిగిందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధనల స్కేల్ మేరకు భద్రతా కల్పించడం జరిగిందని ఎస్.పి వివరించారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, వారికి గన్ మెన్లను కేటాయించమని ఇంటెలిజెన్స్ విభాగం ఇచ్చే సిఫారసు సెక్యూరిటీ రివ్యూ కమిటీ నివేదిక మేరకు గన్ మెన్లను కేటాయించడం జరుగుతుందని జిల్లా ఎస్.పి వివరించారు. కాగా వైయస్ షర్మిల రెండు రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని బహిరంగం గానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో షర్మిల రాష్ట్రవ్యాప్తంగా పీసీసీ అధ్యక్షురాలు హోదాలో పర్యటిస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రోటోకాల్ అంశాలను పరిగణలోకి తీసుకొని భద్రత ఏర్పాటు చేయడంతో పాటు వన్ ప్లస్ వన్ గన్ మెన్ సెక్యూరిటీ నుండి టూ ప్లస్ టూ గా పెంచడం జరిగిందని కడప జిల్లా ఎస్పీ తెలిపారు.

## రేషన్ సరుకుల పంపిణీలో విప్లవాత్మక మార్పులు



వెలగవూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో గత పదేళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఐసిడిఎస్, ఎండియం కమీషన్ 23కోట్ల 71 లక్షల రూ.లను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈమేరకు గురువారం వెలగవూడి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈనిధులకు సంబంధించిన చెక్కును విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు డోర్ డెలివరీ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 9260 మంది నిరుద్యోగులను ఎండియు ఆపరేటర్లుగా నియమించి వారికి 90 శాతం సబ్సిడీతో 9260 ఎండియు వాహనాలను సమకూర్చి వారికి నెలకు 18 వేల రూపాయలు వంతున చెల్లించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈఆపరేటర్ల ద్వారా నిత్యావసర సరుకులు కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నప్పటికీ చౌకధరల దుకాణదారుల శ్రేయస్సు దృష్ట్యా వారిపై ప్రభుత్వానికి ఉన్నటువంటి సానుకూల ధోరణి వల్ల వారిని స్టాకిస్టులుగా కొనసాగించడం జరుగుతోందని మంత్రి నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో నాణ్యతలేని రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేసే వారని కాని నేడు ఈప్రభుత్వం పూర్తి నాణ్యతతో కూడిన సరుకులను అందించడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రమంతటా సార్టెక్స్ బియ్యాన్ని పంపిణీ చేయడంతో పాటు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి కంది పప్పును పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో రాగులు ఇస్తుండగా ఉత్తరాంధ్రలో రాగి పిండిని పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. త్వరలో రాష్ట్ర మంతటా వీటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ రీసైక్లింగ్ చేసినా లేదా రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడినా అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యల తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# జగన్ ప్రభుత్వం అరాచకంపై లోకేష్ శంఖారావం

- 11 నుంచి ఉత్తరాంధ్రలో యువనేత పర్యటన
- రోజుకు 3 నియోజకవర్గాల్లో కేడర్‌తో సమావేశాలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈనెల 11వతేదీనుంచి శంఖారావం పేరుతో మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్ ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి యువనేత పర్యటన సాగనుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుంది. 11రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ యాత్ర సాగనుంది. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం, అదే సమయంలో వివిధవర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయడం, రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం యువనేత లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి కేడర్ తో సమావేశమవుతారు. 58నెలలుగా ఉత్తరాంధ్రలో జగన్ అండ్ కో చేసిన విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారు.

శంఖారావం యాత్ర సందర్భంగా వైసిపి పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైన కార్యకర్తలు, వివిధవర్గాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా కల్పిస్తారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, మహిళలపై మారణహోమం సృష్టించారు. వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 80మంది టిడిపి కార్యకర్తలకు హత్యలకు గురయ్యారు. వీరితోపాటు 188మంది దళితులు, 63మంది ఎస్టీలు, 40మంది బిసిలు, 23మంది మైనారిటీలను జగన్ ప్రభుత్వం పొట్టనబెట్టుకుంది. తెలుగుదేశం పార్టీ కేడర్ పై 2లక్షలు, బిసిలపై 26వేలు, ఎస్సీలపై 11వేల భౌతిక దాడులు జరిగాయి. జగన్ అరాచకపాలనలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున 50, గంటకు రెండు నేరాలు నమోదైనట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బి) గణాంకాలు చెబుతున్నాయి. మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ నెంబర్ 1 గా నిలిచింది. ఇక జగన్ అసమర్థ పాలన కారణంగా 4వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరోనా సమయంలో వైద్యసదుపాయాలు అందుబాటులో లేనికారణంగా 50వేలమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిశాయి. ధనదాహంతో జగన్ ప్రవేశపెట్టిన జె-బ్రాండ్ల మద్యం తాగి 30వేలమంది మృత్యువాతపడ్డారు. ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వ హత్యలే.

గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్టణాలను ఏకం చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చింది. అధికారపార్టీ పెద్దల అవినీతి, దౌర్జన్యాలను ఎండగడుతూ 226 రోజులపాటు 3132 కి.మీ.లు కొనసాగిన యువగళం అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. జగన్ పాలనలో బాధితులు మారిన అన్నివర్గాల ప్రజలకు నేనున్నాని భరోసా ఇస్తూ రాయలసీమ, కోస్తాంధ్రలో 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2197 గ్రామాల మీదుగా యువగళం పాదయాత్ర జైత్రయాత్రలా సాగింది. ఈ యాత్ర ద్వారా సుమారు కోటిమంది ప్రజలను యువనేత లోకేష్ నేరుగా కలుసుకొని వారి కష్టాలు తెలుసుకున్నారు.



ఉత్తరాంధ్రలో కూడా యువగళం పాదయాత్ర కొనసాగాల్సి ఉన్నప్పటికీ అధికారపార్టీ కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో 79రోజులపాటు యాత్రకు విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం పరిధిలోని అగనంపూడి వద్ద డిసెంబర్ 18వతేదీన యువనేత లోకేష్ యువగళం పాదయాత్రను అనివార్యంగా ముగించారు. యువగళం ముగింవు సందర్భంగా విజయనగరం జిల్లా పోలిపల్లి వద్ద నవశకం పేరుతో నిర్వహించిన బహిరంగసభ ఈ దశాబ్దంలో అతిపెద్ద సభగా చరిత్ర సృష్టించింది. తొలుత నిర్ణయించిన ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగక పోవడంతో ఆ ప్రాంతప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటనలు చేపడుతున్నారు.

శంఖారావం మొదటి మూడు రోజుల షెడ్యూల్ : 11-2-24 న ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి 12-2-24 న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాల వలస,13-2-24 న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

## రూ.1600 కోట్లతో ఆలయాల అభివృద్ధి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఐదేళ్ళ పాలనలో దేవదాయ, ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. వెలగవూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గడచిన ఐదేళ్ళ జగన్మోహన్రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని, అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందని అన్నారు. ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం బాధాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600 కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాలమండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వరదల్లా పారాయన్నారు. 2018 వరకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూపదీప నైవేద్యాల సౌకర్యం ఉండేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేద్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని తెలియజేసే విధంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా వార, మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అర్చక వెల్ఫేర్ బోర్డు, ఆగమ సలహామండలి, అర్చక ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేశామన్నారు.

# మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే

- ఆడపిల్లల్ని చదువులో, అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి
- పాడిపరిశ్రమలను గ్రామాల్లో మహిళలు జీవనోపాధిగా చేసుకోవాలి
- మహిళలను అన్ని విధాలా ప్రోత్సహించే వ్యక్తి చంద్రబాబు
- మహిళా పాడిరైతులతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి




అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. మహిళలు తమ శక్తిని ఎప్పుడూ తక్కువ అంచనా వేసుకోవద్దని సూచించారు. తుళ్లూరు మండలం, వెంకటపాలెం గ్రామంలో మహిళా పాడిరైతులతో భువనమ్మ ముఖాముఖి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనమ్మ మాట్లాడుతూ మహిళలను వంటింటి నుండి సమాజంలోకి తీసుకొచ్చి ప్రోత్సహించిన నాయకులు నందమూరి తారకరామారావు గారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కు ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ తర్వాత నారా చంద్రబాబునాయుడు కూడా మహిళలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక చర్యలు చేపట్టారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను వ్యాపారాలు, ఆర్థిక రంగంలో ప్రోత్సహించి ముందుకు నడిపారు. 1994లో హెరిటేజ్ సంస్థ బాధ్యతలను చంద్రబాబు నాకు అప్పగించారు. కంపెనీ ఎం.డీ గా నాకు బాధ్యతలు ఇస్తే నా వల్ల ఏం అవుతుంది? అని నేను అన్నప్పుడు నువ్వు చేయగలవు. నువ్వు ముందుకు నడిపించగలవు అని ఆనాడు చంద్రబాబు నాతో అన్న మాటలను నేను ఎప్పుడూ మర్చిపోలేను. కేవలం డిగ్రీ చదివి గృహిణిగా ఉన్న నాపై చంద్రబాబు పెట్టుకున్న నమ్మకం వర్ణించలేనిది. మహిళా శక్తిపై చంద్రబాబుకు అపారమైన నమ్మకం. 1994లో హెరిటేజ్ సంస్థలో కేవలం 400మంది పాడిరైతులు ఉండేవారు. అప్పుడు హెరిటేజ్ కంపెనీ టర్నోవర్ రూ.12కోట్లు మాత్రమే. నేడు 11రాష్ట్రాల్లో హెరిటేజ్ కంపెనీ ఉంది. నేడు కంపెనీ టర్నోవర్ రూ.2,789కోట్లకు పెరిగింది. 10చేతులు కలిస్తే ఏదైనా సాధ్యమే అని చెప్పడానికి హెరిటేజ్ కంపెనీ ఓ నిదర్శనం. 3లక్షల మంది రైతులు, మేము, సిబ్బంది ఓ టీమ్ గా పనిచేయడం వల్ల కంపెనీ ముందుకు వెళుతుంది. పాడిపంటలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది. ఒకప్పుడు మహిళలు పాలు, నెయ్యి అమ్ముకుని కుటుంబాలను నడిపేవారు. నేడు కూడా మహిళలు భర్త సంపాదనపై ఆధారపడకుండా కుటుంబాన్ని పోషిస్తున్నారు. మా ఇంట్లో కూడా మేం వ్యాపారం చేస్తూ మగవాళ్లపై ఆధారపడకుండా ఉన్నాం. నేను, నా కోడలు వ్యాపారం చేస్తున్నాం. గతంలో ఆడపిల్లలను చిన్న చూపు చూసి చదువు చెప్పించేవారు కాదు..కేవలం ఇంటి పనులు నేర్పించి వంటింట్లో కూర్చోబెట్టేవారు. నేడు మహిళలు చదువుల్లో ముందు ఉన్నారు. మహిళలు మీ ఆడపిల్లల్ని బాగా చదివించి భవిష్యత్తులో ముందుకు నడిపించాలని నా మనవి. మహిళలు ఏ పనిలో అయినా, ఏ రంగంలో అయినా రాణించగలరు. నాన్న ఆశయాల సాధన కోసం స్థాపించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టును చంద్రబాబు నిర్మించారు. దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వినుకొండలో 12మంది మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ ఇచ్చి, ట్రైనింగ్ ఇచ్చాం. హైదరాబాద్, వైజాగ్, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు నెలకొల్పాం. ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్ 6 నుండి ఇంటర్ వరకు నడువుతున్నాం. ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి మహిళలకు ప్రత్యేకంగా కాలేజీ నడిపిస్తున్నాం. స్కూలు, కాలేజీల ద్వారా వచ్చే లాభాల్లో ఏపీలోని చల్లపల్లి గ్రామంలో అనాథ పిల్లలకు, అనాథలకు సేవా కార్యక్రమాలు, ప్రతియేటా 360మంది పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్నాం. మహిళలు తమను తాము తక్కువ అంచనా వేసుకోవద్దు. భవిష్యత్తులో మహిళలంతా ముందుకు వెళ్లాలి. భావితరాన్ని నిర్మించి, ముందుకు నడిపే శక్తిని దేవుడు మహిళలకే ఇచ్చారు. దీన్ని మహిళలు ఎవరూ మర్చిపోవద్దన్నారు.



## కాళేశ్వరంపై క్యాబినెట్‌లో చర్చిస్తాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధిహైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించలేమని హైకోర్టు నుండి సమాచారం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చెప్పారు. గురువారంనాడు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడిన తర్వాత అసెంబ్లీలోని తన చాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. జడ్జిల కొరత ఉన్నందున సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు తెలిపిందన్నారు. రిటైర్డ్ జడ్జితో విచారణ విషయమై కేబినెట్ లో, అసెంబ్లీలో చర్చించనున్నట్టుగా ఆయన తెలిపారు. మేడిగడ్డపై చర్చను పక్కదారి పట్టించేందుకు కేఆర్ఎంబీ అంశాన్ని కేసీఆర్ తెరమీదికి తీసుకు వచ్చారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులకు గత ప్రభుత్వమే కేటాయించిందని రేవంత్ రెడ్డి చెప్పారు. నాగార్జున సాగర్ ను ఏపీ పోలీసులు ఆక్రమిస్తే కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ఆయన అడిగారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ చిత్తశుద్ధిని ప్రజలు చూశారన్నారు. అందుకే కృష్ణా బేసిన్ ప్రాంతంలో బీఆర్ఎస్ ఓటమి పాలైందని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ గురించి ప్రజలు ఆలోచించడం మానేశారని రేవంత్ రెడ్డి చెప్పారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ కు చాంబర్ ఇవ్వాలని కోరారు. వారికి చాంబర్ కేటాయించారు. ఎక్కడ చాంబర్ ఇవ్వాలి, ఎక్కడ ఇవ్వవద్దు అనేది తమ పరిధిలోని అంశం కాదు. ఇది స్పీకర్ పరిధిలోని అంశంగా ఆయన పేర్కొన్నారు. బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ తరవున కేసీఆర్, కడియం శ్రీహరి హాజరౌతారని సమాచారం పంపారన్నారు. అయితే కేసీఆర్ అందుబాటులో లేనందున హరీష్ రావు రావు బీఏసీ సమావేశానికి ఎలా హాజరౌతారో చెప్పాలన్నారు. అసెంబ్లీకి కేసీఆర్, కేటీఆర్ హాజరు కాకపోతే హిమాన్షు పంపుతారా అని ఆయన సెటైర్లు వేశారు. కేసీఆర్ కాలం చెల్లిన మెడిసిన్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి రోజా పెట్టిన చేపల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ అంటూ వ్యాఖ్యల గురించి ఆయన గుర్తు చేశారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవని కేసీఆర్ వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి ప్రతి రోజూ 12 టీఎంసీలు రాయలసీమకు తరలించేందుకు కేసీఆర్ సర్కార్ సహకరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

# త్వరలోనే మరో రెండు గ్యారెంటీలు అమలు



- కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ ● ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వెల్లడి
- ఇచ్చిన హామీలను సర్కార్ అమలు చేస్తుందని వివరణ ● ఉద్యోగ నియామకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ● ప్రగతి భవన్... ప్రజాభవన్‌గా సర్కార్ మార్చిందని తెలిపిన తమిళి సై

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. ముందుగా కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ తమిళిసై.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెను తొలగించారన్నారు. ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామని వెల్లడించారు. అర్హులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని చెప్పారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం. దశాబ్దకాలంలో నష్టపోయిన సంస్థలను తిరిగి కోలుకునేలా చేస్తాం అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వం ప్రజా సమస్యలను తెలుసుకుంటోంది. తద్వారా కోటి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయన్న విషయాన్ని మరోసారి సభలో ప్రస్తావించారు. ఇంటర్నెట్ కనీస అవసరంగా గుర్తించి అందించే ప్రయత్నం చేస్తున్నాం. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తున్నాం. మూసీని అభివృద్ధి చేసి ఉపాధి కల్పిస్తాం అని కాంగ్రెస్ పేర్కొన్న అంశాలను శాశసనభలో చదివి వినిపించారు. దేశానికి హైదరాబాద్‌ను ఏఐ రాజధానిగా మార్చే ప్రయత్నం చేస్తున్నాం. కొత్తగా రూ.40వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరినట్లు పేర్కొన్నారు. చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. ఎకో ఫ్రెండ్లీ టూరిజం హబ్‌గా హుస్సేన్‌సాగర్, లక్నవరంలను తీర్చిదిద్దుతామని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు ఇప్పటి వరకు 15 కోట్ల ట్రిప్పులు ప్రయాణించినట్లు వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను భారీ స్థాయిలో చేపడుతామన్నారు. మూసీ నది మరోసారి హైదరాబాద్ జీవనాడిగా మారుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ధరణి కమిటీ ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ (ఐఏ)కి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్‌ని అభివృద్ధి చెస్తామన్నారు. 50 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**టీఎస్పీఎస్సీ ద్వారా రెండు లక్షల ఉద్యోగాలకు భర్తీ :** టీఎస్పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెల్లడించారు. తెలంగాణలో శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. పెద్దఎత్తున మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు చేపడతామని.. ఆ నది మరోసారి హైదరాబాద్ జీవనాడిగా మారుతుందని చెప్పారు.

### గవర్నర్ ప్రసంగానికి హాజరుకాని కేసీఆర్..

ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తొలి రోజు హాజరు కాలేదు. కొద్ది రోజుల క్రితం స్పీకర్ ఛాంబర్లో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్ ఇవాల్టి నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో తొలి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరవుతారని తొలుత భావించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాక గురించి అంతా ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ కేసీఆర్ గురువారం జరిగే గవర్నర్ ప్రసంగానికి రారని, బడ్జెట్ రోజు వస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో తెలంగాణ అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది. ఎన్ని రోజులు సమావేశాలు నిర్వహిస్తారన్నది తెలియాల్సి ఉంది. దీని కోసం సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయం తీసుకోనున్నారు.

గత ప్రభుత్వ నిర్వాకాలను ప్రజలకు తెలిపాం ప్రస్తుతం తెలంగాణలో ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో కలిసివచ్చిన పార్టీలు, వ్యక్తులతోపాటు అప్పటి మన్మోహన్ సర్కారుకు కృతజ్ఞతలు తెలువుతున్నట్లు చెప్పారు. ప్రత్యేకించి సోనియాగాంధీ పోషించిన పాత్రను ప్రభుత్వం స్మరించుకుంటోంది. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు ఇప్పటివరకూ 15 కోట్ల ట్రిప్పులు ప్రయాణించారు. పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ధరణి కమిటీ ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తాం. మా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతను



పాటిస్తుంది. గత ప్రభుత్వం నిర్వాకాలను శ్వేతపత్రం ద్వారా ప్రజలకు తెలియజేశాం. రాష్ట్రంలో ప్రత్యేక నైపుణ్య వర్సిటీలు ఏర్పాటు చేస్తాం.

**12 ఫార్మా విలేజ్ క్లస్టర్లు! :** విద్యతో పాటు ఉద్యోగమూ సాధించేలా యువతలో నైపుణ్యాలు పెంపునకు కృషి చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, వికలాంగ పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటు అందిస్తాం. 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. హైదరాబాద్ను దేశంలోనే కృత్రిమ మేధ (ఏఐ) ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ సిటీ ఏర్పాటు చేస్తాం. రూ.2 వేల కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తాం. క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా చేయడమే మా లక్ష్యం. కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. భవిష్యత్కు నమూనా అని చెప్పారు.

**ఫిబ్రవరి 10న బడ్జెట్ :** గవర్నర్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడింది. తొమ్మిదో తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతుంది. అదే రోజు శాసనసభ కార్యకలాపాల సలహాకమిటీ (బీఏసీ) సమావేశాన్ని నిర్వహించి, సభను ఎన్ని రోజులు నడపాలనే దానిపై నిర్ణయం తీసుకుంటారు. ఆర్థిక శాఖను నిర్వహించే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫిబ్రవరి 10న బడ్జెట్ను ప్రవేశపెడతారు. అనంతరం బడ్జెట్పై సాధారణ చర్చ జరగనుంది. బడ్జెట్ సమావేశాలు సుమారు 7-10 రోజుల వరకు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది.

## తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్.. మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్
# డైరీని ఆవిష్కరించిన మంత్రి దామోదర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి సి. దామోదర రాజనర్సింహ్మ హైదరాబాద్ లోని డా.బి.అర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయంలో తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్ ,మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ్మ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లో మాట్లాడుతూ...వైద్య, ఆరోగ్య శాఖలోని మీడియా ఆఫీసర్లు జాతీయ, రాష్ట్ర స్థాయి లో ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు ముఖ్య భూమిక పోషిస్తున్నారని అభినందించారు. తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ వైద్య,ఆరోగ్య శాఖ ఉద్యోగులకు క్షేత్రస్థాయిలోఉపయోగించుకునే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు ప్రసాద్, కార్యదర్శి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రాములు,కోశాధికారి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, రవిశంకర్, స్వరూప రాణి, పుష్ప, రాజేశ్వర్ రెడ్డి, కుసుమ శ్రీనివాస్, నామాల శ్రీనివాస్,వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ స్థానంలో బీఏసీకి హరీశ్ రావు

- బీఏసీ మెంబర్ కాదంటూ మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం ● బయటకు వచ్చేసిన ఎమ్మెల్యే హరీశ్ ● ఈ నెల 14 వరకు జరగనున్న బడ్జెట్ సమావేశాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే ఉభయ సభలు నేటికి వాయిదా పడ్డాయి. అనంతరం బీఏసీ సమావేశం జరిగింది. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సమావేశాల పనిదినాలు, ఎజెండాను ఖరారు చేశారు. మరోవైపు బీఏసీ సమావేశం సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సమావేశానికి కేసీఆర్ కు బదులుగా హరీశ్ రావు వచ్చారు. తన బదులుగా హరీశ్ వస్తాడని కేసీఆర్ ముందుగానే సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ హరీశ్ రావడంపై మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఏసీలో మెంబర్ కాకుండా హాజరుకావడంపై అభ్యంతరాన్ని తెలియజేశారు. స్పీకర్ అనుమతితో కేసీఆర్ స్థానంలో తాను హాజరయ్యానని హరీశ్ చెప్పినప్పటికీ... అలా కుదరదని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీంతో చేసేదేమీ లేక... కాసేపటి తర్వాత సమావేశం మధ్యలో ఆయన బీఏసీ నుంచి బయటకు వచ్చారు. బీఏసీ సమావేశానికి కాంగ్రెస్ తరవున సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ హాజరయ్యారు. మరోవైపు ఈ నెల 13 వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 10వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రేపు గవర్నర్ ప్రసంగంపై చర్చ జరగనుంది.

# వాడి వేడిగా అసెంబ్లీ సమావేశాలు

- అధికార, విపక్షాల సమర సన్నద్ధం
- సాగునీటి ప్రాజెక్టులపై హోరెత్తనున్న సభ
- వ్యవసాయంపై ప్రత్యేక బడ్జెట్
- అసెంబ్లీలో భట్టి విక్రమార్క, కౌన్సిల్‌లో శ్రీధర్ బాబు ● ప్రాజెక్టులపై చర్చకు బిఆర్ఎస్
- చర్చలో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు వాడి వేడిగా జరగనున్నాయి. అధికార పక్షమైన కాంగ్రెస్ మరియు ప్రధాన ప్రతిపక్షమైన బి.ఆర్.ఎస్ సభ్యుల మధ్య భాగ్యం కొనసాగే అవకాశాలుసు.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం అయిన నేపథ్యంలో ఉభయ సభలనూ ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. కాగా 10వ తేదీన ప్రభుత్వం శాసనసభలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నది. సమావేశాలు 13వ తేదీ వరకూ కొనసాగుతాయి. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై ప్రభుత్వం బీఆర్ఎస్ పాత్రపైన చర్చ జరుగుతుంది.తెలంగాణలో వేడెక్కుతున్న రాజకీయాల వేళ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలయ్యాయి. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి, చర్చ చేపడతారు. అదే రోజు ప్రభుత్వం ధన్యవాదాల తీర్మానానికి సమాధానమిస్తుంది. కాగా 10వ తేదీన ప్రభుత్వం శాసనసభలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నది. మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ను ప్రవేశపెడతారు. శాసన మండలిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు ప్రవేశపెట్టనున్నారు. తిరిగి 12న అసెంబ్లీ ప్రారంభమయ్యాక బడ్జెట్పై చర్చ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ చర్చ ఎన్ని రోజులపాటు జరిగేదీ శాసన సభా వ్యవహారాల కమిటీ(బీఏసీ) సమావేశంలో నిర్ణయించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఈ సెషన్స్‌నే సాగునీటి పారుదల శాఖపై శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టనుంది. దీనిపై ప్రభుత్వం తరవున సీఎం రేవంతడ్డి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడే అవకాశం ఉంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై చర్చ జరిగే అవకాశముంది. ఇది కాకుండా కుల గణనపైనా ప్రభుత్వం ఈ సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

ఈ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి రెండు కొత్త పథకాలను ప్రకటించే అవకాశం ఉంది. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే వారికి బిల్లు కట్టే అవసరం లేదనే హామీ అమలు చేయనున్నారు. ఈ రెండు పథకాలను సీఎం సభలో ప్రకటించనున్నారు. అభయ హస్తం ద్వారా అప్లై చేసుకున్న వారిలో ఎంత మంది ఏ పథకానికి అర్హులన్న గణాంకాలను సేకరించిన ప్రభుత్వం ఈ సమావేశాల ద్వారా అమలు తేదీని ఖరారు చేయనుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల తొమ్మిదో తేదీ శుక్రవారం నుంచి సభకు హాజరు కానున్నారు. నీటి ప్రాజెక్టుల వివాదంపై వాడివేడిగా చర్చ జరగనుంది. ప్రభుత్వం తాజాగా కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై జరిగే చర్చలో కేసీఆర్ మాట్లాడే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ అంశపైన సీఎం రేవంత్ చేసిన సవాల్ కు బీఆర్ఎస్ సై అంది. బడ్జెట్ ప్రతిపాదనకు ఒక రోజు కేటాయించి రెండు నుంచి మూడు రోజులు బడ్జెట్ పై చర్చ చేపట్టే అవకాశం ఉంది.

వ్యవసాయంపై శ్వేతపత్రం విడుదల చేసి రెండు రోజులు సభలో చర్చ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాజెక్టుల విషచంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీ వేడీ చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.

### తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత కరెంట్

- సర్కారు మార్గదర్శకాలు
- తుది నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ కోరినట్టే ప్రజలు ఓటేసి కాంగ్రెస్ కు తెలంగాణా లో పట్టం కట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే పనిలో పడింది.ఆరు గ్యారెంటీల అమలులో బిజీగా ఉంది తెలంగాణా ప్రభుత్వం . ఇందులో భాగంగా ఇప్పటికే రెండు హామీలను అమలు చేస్తున్న రేవంత్ సర్కార్ ఉచిత విద్యుత్ హామీని అమలు చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో భాగంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందాలి అంటే కొన్ని షరతులు పెట్టింది. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికే 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ లభించనుంది.అలాగే ఒక ఇంటికి ఒక మీటర్ ఉన్న వారికే ఈ పథకం అమలవుతుంది. అద్దె ఇళ్లలో ఉన్న వారు సైతం ఈ స్కీం ను పొందవచ్చు.ఇక ఈ పథకం వర్తించాలంటే వారు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం చేసే వారై ఉండాలి. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి 2,181 యూనిట్ల లోపు వాడకం ఉండాలి.ఇక ఇది కూడా ఎలాగంటే ఒక వినియోగదారుడు 1500 యూనిట్లు కరెంట్ వాడితే దానికి 10 శాతం కలిపి 12నెలలకు దానికి 10 శాతం కలిపి ,. ఆ మొత్తం కరెంట్ ను 12 నెలలకు విభజించి ఆ యూనిట్లను మాత్రమే ఉచితంగా ఇస్తారు. మిగతాది లెక్క కడతారు. ప్రతీనెలా మీటర్ రీడింగ్ తో 10 రోజుల పాటు మొదటి వారంలోనే ఉచిత విద్యుత్ కు లబ్దిదారుల గుర్తింపు ఉంటుంది.మీటర్ రీడింగ్ తీసే సిబ్బందితోనే లబ్దిదారులను గుర్తిస్తారు. మీటర్ రీడర్ కు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ లింక్ చేసి రీడింగ్ తీస్తారు. ఈ విధానంలో కరెంట్ ఫ్రీగా ఇచ్చే లబ్దిదారులను గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తారు.

## కవిత వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించడమే

### కవిత వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలని కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఆంధ్ర వ్యక్తిని నియమించారని మాట్లాడటం చూస్తుంటే.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. పదేండ్లు పాలన చేసిన వాళ్లు రెండు నెలల పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. పొరుగు రాష్ట్రాల కాంట్రాక్టులను పెంచి పోషించినది కేసీఆరేనని అన్నారు. మహేందర్ రెడ్డి అవినీతి అధికారి అయితే బీఆర్ఎస్ పాలనలో డీజీపీగా ఎందుకు పెట్టారు? అని నిలదీశారు. సింగరేణిలో ఉద్యోగాలు ఇస్తే తప్పుపడుతున్నారు కానీ బీఆర్ఎస్ దళారులు సింగరేణిలో ఉద్యోగాలు పొందారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. మహేందర్ రెడ్డి మీలాగా లిక్కర్ స్కామ్, పేపర్ లీక్ చేశారా? లేక ఒకే రూమ్ లో కావాల్సిన వాళ్లకు పరీక్షా రాయించారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు.. తాము ఇస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి నిధులు, ఉద్యోగాలు ఎవరు తన్నుకుపోయారో అందరికి తెలుసని కొండ సురేఖ అన్నారు. సింగరేణిలో డిప్యూటేషన్, బదిలీలకు లెటర్లు ఇచ్చి ఎంత దండుకున్నావ్.. లెక్కలు తీయాలా? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే ఈ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు.

# బీసీలకు అవమానమే

- కేంద్ర బడ్జెట్‌లో రూ.2150 కోట్లేనా ● దేశంలోని 75కోట్ల బీసీలపై చిన్న చూపు ఎందుకు
- బీసీలకు 2లక్షల కోట్లు కేటాయించాలి ● పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చెయ్యాలి ● జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతల చర్చలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాం ను ఢిల్లీలో లో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్,పితాని ప్రసాద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు రూ. 2, 150 కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 47 కోట్ల 65లక్షల 768 కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు ఈ నిధులు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు. వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ఐ.ఐ.టి - ఐ.ఐ.యం - నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నవి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే సోమత లేక చదువు



మానుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కులవృత్తులు - చేతివృత్తులు దెబ్బతిన్నాయి. దీనితో ఈ కుల వృత్తుల వారు వృత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన స్కాలర్స్ అందరికీ స్టై ఫండు మంజూరు చేయాలని, గురుకులపాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.

**కేంద్రానికి సిఫార్సు చేస్తామని హామీ :** బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చారు .

## ఆఫ్రికాలో డబ్ల్యూటీఐటీసీ సమ్మిట్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలలోని ఐటీ, పరిశ్రమల రంగాలకు విదేశాల్లోని అవకాశాలను చేరువ చేసే క్రమంలో వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) మరో కీలక ముందడుగు వేసింది. ఆఫ్రికా ఖండంలోని అవకాశాలను పరస్పరం అందిపుచ్చుకునేందుకు డబ్ల్యూటీఐటీసీ సమ్మిట్ నిర్వహించనుంది. ఫిబ్రవరి 18 ఆదివారం దక్షిణాఫ్రికాలోని జోహనెస్బర్గ్ లో డబ్ల్యూటీఐటీసీ సమిట్ నిర్వహించనున్నారు. డబ్ల్యూటీఐటీసీ సభ్యులు హాజరు కానుండటంతో పాటుగా వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు సైతం విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా టెక్నాలజీ ఎక్స్ఛేంజ్ జరగనుండటంతో పాటుగా బిజినెస్ ఎక్స్పాన్షన్ టూర్ ఉండనుంది. దీనికి సంబంధించిన లోగోను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు.డబ్ల్యూటీఐటీసీ సమ్మిట్ పురస్కరించుకొని వివిధ దేశాల్లో నిర్వహించబోయే బిజినెస్ ఎక్స్పాన్షన్ టూర్ గురించి వివరించనున్నారు. ఫిబ్రవరి 12 నుంచి 24 తేదీలలో ఇథియోపియా, దక్షిణాఫ్రికా, లెసొథో, కింగ్డాం ఆఫ్ ఎస్వాథిని (స్వాజిలాండ్), మొజాంబిక్, కెన్యా, జింబాబ్వే, బోట్స్వానాలలో 25 మంది డెలిగేషన్లతో కూడి డబ్ల్యూటీఐటీసీ బృందం పర్యటించనుంది. అక్కడున్న వ్యాపార అవకాశాలను తెలుసుకోనున్నారు. దీంతోపాటుగా మహాత్మాగాంధీ మునిమనవరాలు, మాజీ ఎంపీ ఎలా గాంధీని డర్బన్లో సమావేశం కానున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆఫ్రికాలో డబ్ల్యూటీఐటీసీ సమ్మిట్ లోగో ఆవిష్కరించిన సందర్భంగా డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మఖ్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మఖ్తల మాట్లాడుతూ, ఆఫ్రికాలో డబ్ల్యూటీఐటీసీ సమ్మిట్ ద్వారా ఆఫ్రికాలోని తెలంగాణ సహా తెలుగు రాష్ట్రాలలోని అవకాశాలను తెలియజేస్తామని వెల్లడించారు. ఈ లోగో ఆవిష్కరణ సందర్భంగా కళ్యాణ్ కృష్ణ కౌశిక్ చిత్రవు, నివ్య పైడిపల్లి, శ్రీధర్ గోనెపల్లి, రవితేజ గుప్తా తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
9 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

అధిక ప్రోటీన్లను కలిగిన ఆహార పదార్థాల్లో పప్పు ధాన్యాలు ముఖ్యమైనవి. పప్పు ధాన్యాల ఆహారాన్ని తీసుకున్నపుడు కడుపు నిండిన భావన, త్వరగా ఆకలి వేయకపోవడం లాంటివి మన అనుభవంలోకి వస్తాయి. పప్పు కూరలు, పిండి వంటలు, ఆకుకూర పప్పు, ముద్ద పప్పు లాంటి వంటలు లేకుండా మన భోజనాలు పరిపూర్ణం కావడం లేదు. మనం తీసుకునే సాధారణ ఆహారంలో అత్యంత పోషక విలువలు కలిగిన పప్పు వంటలు తప్పనిసరిగా అవసరం అవుతున్నాయి. పది వేలకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన పప్పు ధాన్యాల చరిత్ర మానవ, జంతు పోషకాహార జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. అందరికీ పోషకాహార భద్రత కల్పించడంలో పప్పు ధాన్యాల అవసరం వెలకట్టలేనిది. మానవాళి ఆరోగ్య పరిరక్షణతో పాటు నేల సారం పెంచడానికి పప్పు ధాన్య పంటలు (లెగ్యూమ్స్) అనాదిగా ఉపయోగపడుతున్నాయని మనకు తెలుసు. పోషకాహార లోపం, శారీరక పెరుగుదల ఆగిపోవడం, రక్తహీనత, వ్యాధుల వ్యాప్తి లాంటి ప్రతికూలతలను అధిగమించడానికి సరైన సమాధానంగా పప్పు ధాన్యాల వినియోగ ఉద్యమం రావలసిన సమయం ఆసన్నమైంది. ఆర్థిక, సామాజిక, పర్యావరణ

## ఉన్న పప్పు ధాన్యాలు మెండుగా పోషక విలువలు!

పరిరక్షణలను దృష్టిలో పెట్టుకొని పప్పు ధాన్యాల పోషక విలువలు, పప్పు ధాన్యాల సాగు లాంటి అంశాలను సామాన్య ప్రపంచ మానవాళికి వివరించడానికి 2019 నుంచి ప్రతి ఏట 10 ఫిబ్రవరి రోజున "ప్రపంచ పప్పు ధాన్యాల దినం (వరల్డ్ పల్సెస్ డే)" నిర్వహించుకోవాలని ఐరాస సూచిస్తున్నది. పప్పు ధాన్యాల ప్రాధాన్యాన్ని ఏకరువు పెట్టడానికి 2016 సంవత్సరాన్ని "అంతర్జాతీయ పప్పు ధాన్యాల సంవత్సరం"గా ఐరాస కూడా పాటించడం చూసాం. ప్రపంచ పప్పు ధాన్యాల దినం – 2024 నినాదంగా "నేల, మానవాళి పోషణలో పప్పు ధాన్యాలు (పల్సెస్ : నరిషింగ్ సాయిల్ అండ్ పీపుల్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ఐరాస అంచనాల ప్రకారం ప్రపంచ దేశాల పప్పు ధాన్యాల దిగుబడులను 2050 నాటికి రెట్టింపు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కూడా ప్రణాళికలు వేస్తున్నది. ఆకలి, పేదరికం, ఆహార కొరతలను తగ్గించడానికి, సంపూర్ణ పోషకాహారం అందించడానికి పప్పు ధాన్యాల ప్రస్తావన తప్పనిసరిగా చర్చించవలసి వస్తున్నది.

భారత్‌లో పప్పు ధాన్యాలు లేని గృహాలు ఉండవు. కంది, పెసర, మినుము, శనగ, సోయా చిక్కుడు, అలసందలు లాంటి పప్పు ధాన్యాలు మన వంటల్లో విరివిగా కనిపిస్తాయి. పప్పు కూరలు, మొలకలు (స్ప్రౌట్స్), చిరుధాన్యాలు కలిపి వాడితే మరింత ప్రయోజనం ఉంటుందని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. పలు రకాలైన పప్పు వంటలను విధిగా తీసుకోవాలి. పప్పు ధాన్యాల్లో మాంసకృత్తులు, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ ఏ), ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు(ఫైబర్), ఆంటీ ఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. అదే విధంగా కొలెస్టరాల్, సంతృప్త కొవ్వులు చాలా తక్కువగా ఉంటాయి. మధుమేహం/గుండెపోటు/ పక్షవాతాలకు అడ్డుకట్ట వేయడం, జీర్ణ క్రియ మెరుగుపడడం, శక్తి విడుదల, రక్తనాళాలను శుద్ధి చేయడం, ఎముకల పటిష్టత పెరగడం, రోగనిరోధకశక్తి పెరగడం, క్యాన్సర్ నివారించబడడం, చెడు కొలెస్టరాల్‌ను తగ్గించడం, వెన్నుపూసను బలోపేతం చేయడం లాంటి అనేక ప్రయోజనాలు పప్పు ధాన్యాలతో ఒనగూడుతాయి. పిల్లల నుండి వృద్ధుల వరకు అందరి శారీరక పెరుగుదలకు అవసరమైన మాంసకృత్తులను పప్పు ధాన్యాలు మనకు అందిస్తున్నాయి. నిస్సారం అవుతున్న సాగు భూములను బలోపేతం చేయడంలో పప్పు ధాన్య పంటలు దోహదపడుతున్నాయి. గాలిలోని నత్రజనిని గ్రహించి నెలకు, మొక్కలకు అందించడంలో పప్పు ధాన్యాల పంటలు ఉపకరిస్తున్నాయి. పర్యావరణహిత సూక్ష్మజీవుల అభివృద్ధి, నేలను గుల్లగా మార్చడం, తేమను నిల్వ ఉంచడం, పోషకాలను మొక్కలు స్వీకరించే స్థితికి చేర్చడం, పప్పు పంటల ద్వారా పశు గ్రాసం అందడం, కలుపు తగ్గడం, నేల కోత అదుపు చేయబడడం లాంటి పలు ప్రయోజనాలు పప్పు ధాన్యాల సాగులో ఇమిడి ఉన్నాయి.

ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 సాధనలో భాగంగా పోషకాహార భద్రత, ఆకలిపై పోరు, ప్రపంచ శాంతి, ఆరోగ్యకర సమాజ స్థాపన, పేదరిక నిర్మూలన లాంటి అంశాలకు ఏకైక మార్గంగా పప్పు ధాన్యాల వినియోగం దోహదపడుతున్నది. సుస్థిర వ్యవసాయం, చవకైన పోషకాహారం,శరీరంలో చక్కరల నియంత్రణ, ఆరోగ్యకర జీర్ణ వ్యవస్థ, సమతుల ఆహారం, రైతులకు సాగు ఆదాయం, పలు రకాల పిండి వంటలు/కూరలు/సూపులు/బియ్యంతో కలిపిన వంటలు/ఆకు కూరలతో వంటలు/స్నాక్స్ లాంటి బహుముఖీల ప్రయోజనాలు కలిగిన పప్పులను మన నిత్య భోజనంలో భాగం చేసుకుందాం, ప్రజారోగ్యానికి పట్టం కడదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి పొత్తుల ఆట

■ వైసిపి, జనసేన, టిడిపిలతో ఏకకాలంలో సత్సంబంధాలు ■ జగన్ తో మెతక వైఖరిని అవలంబించి నేడు చంద్రబాబుతో పొత్తుకు రెడీ
■ ఇప్పటి వరకు అనేక అంశాలలో కేంద్రానికి బాసటగా నిలచిన టిడిపి, వైసిపి ■ టిడిపితో పొత్తు పెట్టుకున్నా వైసీపీతో సీక్రెట్ ఫ్రెండ్‌షిప్ కొనసాగిస్తుందా?
■ పొలిటికల్ గేమ్ ప్లాన్ భాగంగా స్లోగా రూట్ మర్చుతున్న వైసిపి

బి వెంకట రమణ
94407 40015

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆయా రాష్ట్రాలలో తమకు ఎవరు కీలకమైన మద్దతుదారులో వారికి చేరువుగా ఉండడం మామూలు విషయమే. కానీ ఆంధ్రప్రదేశ్ లో బిజెపి ఆట చాలా వింతగా కొనసాగుతోంది. అక్కడ అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, మరో ప్రతిపక్షంగా బలమైన శక్తిగా ఎదిగిన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ.. ఈ మూడింటితో ఏకకాలంలో సత్సంబంధాలు కొనసాగిస్తూ బిజెపి ఒక కొత్త ఆట ఆడుతోంది. ఈ ఆట పరిణామాలు ఎలా ఉంటాయో తెలియదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆసక్తికరమైన రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నిన్నటి వరకూ వైసీపీ అధినేత జగన్ తో మెతక వైఖరిని అవలంబించిన బీజేపీ నేడు చంద్రబాబుతో పొత్తుకు సిద్ధమ–యినట్లు వస్తున్న వార్తలతో జగన్ తో దూరం పెంచుకోవడానికేనా? అన్న అనుమానాలు బయలుదేరాయి. ఏపీలో బీజేపీ శత్రువులు లేరు. అధికారంలో ఉన్న వైసీపీతో సీక్రెట్ ఫ్రెండ్‌షిప్ ఉంటుంది..అది పార్లమెంట్‌లో బిల్లులు పెట్టిన సమయంలో బయటపడుతుంది. అటు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీతో పడనట్టే రాష్ట్రస్థాయి నేతలు నటించినా వచ్చే ఎన్నికల్లో జనసేన–టీడీపీ–బీజేపీ కలిసే పోటి చేస్తారన్న ప్రచారముంది. ఇప్పటికే దీనికి మోదీ–అమిత్‌షా అంగీకరించినట్టు టాక్. మొన్న అమిత్‌షా, చంద్రబాబు మధ్య భేటీ కూడా పొత్తుల గురించే జరగగా.. బయటకు మాత్రం.. ప్రస్తుతానికి తమ మధ్య ఏమీ లేనట్టు కలిసి డ్రామా ఆడుతున్నారు. ఇదంతా పొలిటికల్ గేమ్ ప్లాన్! అయితే ఏదో ఒక రోజు ఈ నటనను ఆపాల్సిన అవసర ముంటుంది. బీజేపీ అందుకే స్లోగా రూట్ మర్చుతోంది. ఇటివలే తిరుపతికి వచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తమ గేమ్ టీజర్ రిలీజ్ చేశారు.. వైసీపీపై చెలరేగిపోయి విమర్శలు గుప్పించారు.

### జగన్ విషయంలో మెతక వైఖరి

నిజానికి బీజేపీ, వైసీపీ పొత్తులో లేవు. రెండు పార్టీలు ఎప్పుడూ అధికారికంగా పొత్తు పెట్టుకోలేదు. కాకుంటే జగన్ ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా బీజేపీ రాజ్యమేలుతుంది. అయినా జగన్ విషయంలో మెతక వైఖరిని ఆ పార్టీ అవలంబిస్తుందనే అనుకోవాలి. కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు జగన్ పైన కాని, ఇక్కడి ప్రభుత్వంపైన కానీ పెద్ద విమర్శలు చేయలేదు. అలాగే జగన్ కూడా కేంద్ర ప్రభుత్వంపైన కానీ, బీజేపీ జోలికి పోలేదు. కావాలనుకున్నప్పుడల్లా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలసి వచ్చారు. అందుకే పొత్తులో లేకపోయినా రెండు పార్టీల మధ్య అంతర్లీనంగా అవగాహన ఉందనుకునే వారు చాలా మంది ఉన్నారు. ఇక కేంద్రంలో బీజేపీకి అవసరమైనప్పుడల్లా వైఎస్ జగన్ మద్దతుగా నిలుస్తున్నారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ కీలక బిల్లుల సమయంలోనూ కమలం పార్టీ వైపు నిలబడి నేనున్నానంటూ వారికి చెప్పకనే చెప్పారు.

అయితే వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని . రాష్ట్రంలో ల్యాండ్ స్కామ్, లిక్కర్ స్కామ్ జరుగుతోందని సీఎం జగన్ పేరును మాట వరుసకైనా లిఫ్ట్ చేయని జేపీ నడ్డా.. వైసీపీ సర్కారుపై మాత్రం నిప్పులు చెరిగారు. ఏపీలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని నడ్డా ఫైర్ అయ్యారు. ఇటు ప్రజలకు కూడా 2014దోస్తి రిపీట్ అవుతుందన్న సంకేతాలు పంపే విధంగా నడ్డా వ్యాఖ్యలు చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ నిలిచిందని..




రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయని నడ్డా చేసిన కామెంట్స్‌కు స్క్రిప్ట్ టీడీపీ నేతలే ఇచ్చినట్టుగా అర్థమవుతుంది. ఎందుకంటే టీడీపీ వాదననే నడ్డా తన భాషలో బయటకు చెప్పారు. కేంద్రం ఇచ్చే ఇళ్లకు వైసీపీ జెండా రంగులు వేసుకుంటున్నారన్న నడ్డా.. రాష్ట్రానికి కేంద్రం 40 లక్షల ఇళ్లు ఇస్తే.. 20 లక్షలు కూడా నిర్మించలేదని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల కోసం నిర్మించే రైల్వే లైన్ల కోసం పావలా వంతు నిధుల కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని.. గ్రామీణ సడక్ యోజన కింద కేంద్రం రోడ్లు వేయిస్తుంటే ప్రభుత్వం ఆ విషయం కూడా చెప్పడం లేదంటూ నడ్డా తీవ్రస్థాయిలో విమర్శించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నడ్డా చేసిన వ్యాఖ్యలతో వైసీపీ డిఫెన్స్‌లో పడిపోయింది. బయట వ్యక్తుల విమర్శలను ఏ మాత్రం తట్టుకోలేని వైసీపీ నాయకులు నడ్డా విషయంలో మాత్రం మౌనంగా ఉండిపోయారు. నడ్డా వ్యాఖ్యలను ఊహించని వైసీపీ నేతలు ఇప్పుడు ఎలా రియాక్ట్ అవ్వాలోనని తెగ ఆలోచిస్తున్నారు. నడ్డాపై రివర్స్ అటాక్ చేస్తే ఒక బాధ.. చేయకపోతే మరో బాధ అన్నట్టు తయారైంది వైసీపీ దుస్థితి!కక్కలేక..మింగలేక.. ఏం చేయాలో అర్థంకాని డైలామాలో పడిపోయారు.

నిజానికి నడ్డా వ్యాఖ్యలు బీజేపీ–టీడీపీ రహస్య దోస్తిలో టీజర్ మాత్రమే.! అసలు సినిమా ముందుంది. ఇన్నాళ్లు సీఎం జగన్‌తో పాటు వైసీపీకి ఉన్న 22మంది ఎంపీలను తెలివిగా..పార్లమెంట్ అవసరాలకు తగ్గట్టుగా వాడుకున్న బీజేపీ ఇక ఎన్నికలకు టైమ్ దగ్గరపడుతుండడంతో నిజస్వరూపాన్ని చూపించడానికి రెడీ అయ్యింది. ఇకపై ఏపీలో కేంద్రం టార్గెట్ వైసీపీనే! జగన్‌కు చివాట్లు పెట్టేందుకు..ప్రజల్లో అతడిని విలన్ చేసేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధమైనట్టుగా తెలుస్తోంది.

అదే సమయంలో వైఎస్ఆర్సీపి తో కూడా బిజెపి తన దగ్గరి బంధాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అంతేకాదు, బీజేపీ ఈ మూడు పార్టీలతో తన అనుబంధాన్ని ఎక్కడా తెంచుకోకూడదనేది పక్కా పథకంతో ఉన్నట్టు తెలుస్తోంది. వైఎస్ఆర్సిపి తో బిజెపి అనుబంధం బహిరంగ రహస్యమే. జగన్ కేసుల విషయంలో గానీ అవినాష్ రెడ్డి అరెస్టు విషయంలో గానీ కేంద్రం అనుసరిస్తున్న మెతక వైఖరి అందరికీ తెలిసిందే.అలాగే పవన్ కళ్యాణ్ ఎలాగూ తమతోనే ఉన్నాడని, చంద్రబాబు నాయుడు కూడా తమ కనుసన్నల్లో ఉంటే మంచిదని బిజెపి ఒక ఒక వ్యూహాత్మక ఆలోచనలో ఉంది. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉత్తరాదిన తమకు బలం ఏ మాత్రం తగ్గినా, దాన్ని దక్షిణాదిన పూడ్చుకోవాలన్నదే బిజెపి ఎత్తుగడ. ఆ క్రమంలోనే తెలంగాణలో కేసీఆర్ తో పరోక్ష బంధాన్ని పటిష్టం చేసుకుంటున్న విషయం ఇప్పుడు ఒక ఓపెన్ సీక్రెట్. ఆంధ్రప్రదేశ్లో కూడా ఎవరు గెలిచినా ఎవరు ఓడినా వారి మద్దతు గుత్తంగా కేంద్రంలో తమకు ఉండాలంటే ఏపీలో ప్రధాన పక్షాలన్నింటినీ తమకు దగ్గరగా ఉంచుకోవాలన్నదే బిజెపి వ్యూహం.

అయితే 2017 లో ఏపీకి స్పెషల్ స్టేటస్ విషయంలో చంద్రబాబు ఎన్డీఏతో కటీఫ్ చెప్పి తప్పుకున్నారు. అలాగే 2019లో కాంగ్రెస్ తో, ఇతర విపక్షాలతో జతకట్టి పరాజయం పాలయ్యారు. అప్పటినుంచి ప్రతిపక్షాలకు, బిజెపికి చంద్రబాబు సమదూరం పాటిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబును ఎలా తమ కక్ష్యలోకి ప్రవేశపెట్టాలి అన్న విషయం లో బిజెపి మేథోమథనం సాగించింది. ఇక టీడీపీతో పొత్తుకు బీజేపీ సిద్ధపడదని అందరూ అంచనా వేసుకుంటున్న సమయంలో తాజాగా చంద్రబాబును అత్యవసరంగా ఢిల్లీ రావాలంటూ బీజేపీ అధినేతలు ఆహ్వానం పంపిందే తడువుగా ఆఘమేఘాల మీద చంద్రబాబు ఢిల్లీకి వెళ్లారు. పొత్తు కుదురుతుందా? లేదా? అన్నది పక్కన పెడితే చంద్రబాబుతో కలసి నడిచేందుకు కమలం పార్టీ సిద్ధమయిందన్న సంకేతాలు ఫ్యాన్ పార్టీలో గుబులు పుట్టిస్తున్నాయనే చెప్పాలి. కానీ పైకి గంభీరంగా ఎవరితో ఎవరు కలిసినా తమకు అభ్యంతరం లేదని చెబుతున్నప్పటికీ ఎక్కడో తెలియని భయం మాత్రం వైసీపీ నేతలను వెంటాడుతూనే ఉంది. మోదీ, షాలను తట్టుకోవాలంటే మామూలు విషయం కాదన్నది జగమెరిగిన రాజకీయ నేతలందరికీ తెలుసు.

ఏపీలో జనసేన, టీడీపీ కూటమి బలంగా ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ వర్గాల ఏమైనా నివేదికలు ఇచ్చాయా? అన్న అనుమానమూ లేకపోలేదు. కాకపోతే బీజేపీ సొంతంగా ఈసారి లోక్‌సభలో 400 స్థానాలను సాధించాలన్న లక్ష్యంతో ఉంది. సొంతంగా గెలవాలంటే దక్షిణాదిలో ఇక్కడ టీడీపీతో పొత్తు పెట్టుకుంటేనే కొన్ని సీట్లయినా వస్తాయి. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణ తప్ప మరెక్కడ స్థానాలు వచ్చే అవకాశం లేదు. అందుకే పొత్తుకు సిద్ధపడిందన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. మొత్తం మీద చంద్రబాబు ఢిల్లీ పర్యటనతో అసెంబ్లీ లాబీల్లో ఈ రకమైన చర్చ ఎమ్మెల్యేల మధ్య జరుగుతుంది. మరి జగన్ కు బీజేపీ దూరం జరిగిందా? చంద్రబాబుకు దగ్గర యిందా? అన్నది రానున్న కాలంలో మరింత స్పష్టత రానుంది. మె–త్తం మీద ఈరోజు మాత్రం ఏపీ రాజకీయాల్లో బిగ్ డే అని చెప్పుకోవాలి.

అయితే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపితో కలిసి కూటమి కడితే వామపక్షాలు, కాంగ్రెస్ తదితర పార్టీలు ఆ కూటమికి దూరమవుతాయన్నది కొందరి అంచనా. అలాగే ఏపీకి బిజెపి అన్యాయం చేసిందని చాలామంది ఆంధ్రుల మనసులో ఉన్న అభిప్రాయం కూడా చంద్రబాబు దృష్టిలో ఉంది. ఈ నేపథ్యంలో బిజెపి చంద్రబాబు వైపు చేతులు చాపినా, చంద్రబాబు ఎలాంటి ఎత్తులకు పొత్తులకు వెళతారనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది. నాలుగున్నరేళ్లు చంద్రబాబు చాలా ఓపిగ్గా ఎదురు చూశారు. బీజేపీతో కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ పార్టీతో అప్పటికే అలయన్స్‌లో ఉన్న జనసేనతో అధికారికంగా కలసి ప్రయాణించాలని నిర్ణయించారు.అయితే ఏపిలో ఏ ఎన్నిక జరిగినా అధికార వైసిపి చేసిన దాష్టికాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు వ్యూహాత్మకం గా వ్యవహరిస్తున్నారని, ప్రస్తుత తరుణంలో ఎన్నికలను సజావుగా జరిగేందుకు కేంద్ర పెద్దల సహకారం తప్పనిసరిగా భావిస్తుండటంతో పాటు ఎన్నికల తర్వాత గెలుపోటములు, బలాబలాలు బేరీజు వేసుకొని తగిననిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉన్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. జగన్ ను విడివిడిగా పోటీ చేస్తే ఓడించలేమని భావించిన చంద్రబాబు బీజేపీకి ఓటు బ్యాంకు లేకపోయినప్పటికీ, తమకు రక్షణగా ఉంటుందని భావించి ఆయన హస్తిన నుంచి పిలుపు కోసం ఎన్నాళ్ల నుంచో వెయిట్ చేస్తున్నారు. నేడు ఫలించింది. ఎన్డీఏలో ఆయన చేరనున్నారు. తర్వాత సీట్ల పంపకంపై చర్చ జరగనుంది. మరి ఈసారి ఈ కాంబినేషన్ ఎలాంటి ఫలితాలను అందిస్తున్నది చూడాల్సి ఉంది.

# మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టిన రష్యా - ఉక్రెయిన్ యుద్ధం

■ శాంతి భద్రతలకు సంఘర్షణ వల్ల నష్టం కలిగే అవకాశం ■ యావత్ ప్రపంచం మీద కూడా ఈ యుద్ధం ప్రభావం
■ యుద్ధం ఆరంభించినప్పటి నుండి 10,382 మంది మరణం ■ దేశంలోని ఎక్కువ భాగాన్ని ఆక్రమించిన రష్యా సేనలు ■ వ్యాప్తి చెందుతున్న సైబర్‌వార్‌ఫేర్ మరియు రాజకీయ ఉద్రిక్తతలు

జనక మోహన రావు దుంగ
824704523

రష్యా – ఉక్రెయిన్‌లో యుద్ధం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఆయా దేశాలకే కాకుండా ప్రపంచం మీద కూడా ఈ యుద్ధం ప్రభావం ఉంటుందని శాంతి భద్రతలకు సంఘర్షణ వల్ల నష్టం కలిగే అవకాశం ఉంటుందని ఐక్యరాజ్యసమితి రాజకీయ వ్యవహారాల అధికారి ఫిబ్రవరి 6 వ తేదీన తెలిపారు. యు యన్ మానవ హక్కుల కార్యాలయం లెక్కల ప్రకారం ఫిబ్రవరి 2022లో రష్యా పూర్తి స్థాయి యుద్ధం ఆరంభించిన నుండి సుమారు 10,382 మంది మరణించారు. మరో 19,659 మంది గాయపడ్డారు. ఈ జనవరిలో 158 మంది పౌరులు మరణించారు. 483 మంది గాయపడ్డారు.ఇంతకు ముందరి నెలలతో పోలిస్తే డిసెంబర్ 2023 మరియు జనవరిలో పౌర మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. వాస్తవ సంఖ్యలు ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. భద్రతా మండలి రాజకీయ మరియు మరియు శాంతి నిర్మాణ వ్యవహారాల చీఫ్ డికార్లో " పౌరులు మరియు పౌర మౌలిక సదుపాయాలపై దాడులు ఎక్కడ జరిగినా అంతర్జాతీయ చట్టం ప్రకారం నిషేధించబడుతుందని, అవి ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని హెచ్చరించారు.

రష్యా–ఉక్రేనియన్ యుద్ధం ఫిబ్రవరి 2014 లో నాంది జరిగింది. ఉక్రెయిన్లో రెవల్యూషన్ ఆఫ్ డిగ్నిటీ తరువాత రష్యా క్రిమియాను ఉక్రెయిన్ నుండి స్వాధీనం చేసుకుంది. డాన్బాస్ యుద్ధంలో ఉక్రేనియన్ సైన్యంతో పోరాడుతున్న రష్యా అనుకూల వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చింది. రెవల్యూషన్ ఆఫ్ డిగ్నిటీ లేదా మైదాన్ తిరుగుబాటు అనేది 21 నవంబర్ 2013న కైవ్‌లోని మైదాన్ నెజాలెజ్నోస్టిలో పెద్ద నిరసనలతో ప్రారంభమైంది. ఉక్రెయిన్ అప్పటి అధ్యక్షుడు విక్టర్ యనుకోవిచ్ యూరోపియన్ యూనియన్ – ఉక్రెయిన్ అసోసియేషన్ ఒప్పందంపై సంతకం చేయడానికి నిరాకరించడమే కాకుండారష్యా మరియు యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవాలన్న ఆకస్మిక నిర్ణయంతో ఈ నిరసనలు చెలరేగాయి. యురేషియన్ ఎకనామిక్ యూనియన్ అనేది రష్యా మరియు యురేషియాలో ఉన్న ఐదు సోవియట్ అనంతర రాష్ట్రాల ఆర్థిక సంఘం. కాని యూరోపియన్ యూనియన్తో ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఉక్రెయిన్ పార్లమెంట్ మొగ్గుచూపింది. రష్యా దానిని తిరస్కరించాలని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెచ్చింది. యనుకోవిచ్ ప్రభుత్వం రాజీనామా చేయాలనే పిలుపులతో నిరసనల పరిధి విస్తరించింది. విస్తృతమైన ప్రభుత్వ అవినీతి , అధికార దుర్వినియోగం , మానవ హక్కుల ఉల్లంఘన వంటి వాటిని నిరసనకారులు వ్యతిరేకించారు . ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ యనుకోవిచ్‌ని ప్రపంచంలోని అవినీతికి అత్యుత్తమ ఉదాహరణగా పేర్కొంది. నవంబర్ 30న నిరసనకారులును హింసాత్మకంగా చెదరగొట్టడం మరింత ఆగ్రహానికి కారణమైంది. ఇది యూరోమైదాన్ 2014 రివల్యూషన్ ఆఫ్ డిగ్నిటీకి దారితీసింది.

తిరుగుబాటు సమయంలో కైవ్‌లోని ఇండిపెండెన్స్ స్క్వేర్ (మైదాన్) వేలాది మంది నిరసనకారులచే ఆక్రమించబడి భారీ నిరసనలకు వేదికైంది. నిరసనకారులు ఉక్రెయిన్‌లోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాలను ఆక్రమించారు. తిరుగుబాటు ఫిబ్రవరి 18–20 తేదీలలో క్లైమాక్స్‌కు చేరుకుంది. మైదాన్ కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య కైవ్‌లో జరిగిన భీకర పోరు ఫలితంగా దాదాపు 100 మంది నిరసనకారులు మరియు 13 మంది పోలీసులు మరణించారు . ఫలితంగా యనుకోవిచ్ మరియు పార్లమెంటరీ ప్రతిపక్షాలు మధ్యంతర ఐక్యత ప్రభుత్వం, రాజ్యాంగ సంస్కరణలు మరియు ముందస్తు ఎన్నికలను తీసుకురావడానికి ఫిబ్రవరి 21న ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. మరుసటి రోజు పార్లమెంటు యనుకోవిచ్‌ను పదవి నుండి తొలగించింది. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది . రెవల్యూషన్ ఆఫ్ డిగ్నిటీ వలన క్రిమియాను రష్యా స్వాధీనం చేసుకోవడం మరియు తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా అనుకూల అశాంతి అనేవి చివరికి రష్యా–ఉక్రేనియన్ యుద్ధంగా మారింది . 2014లో రష్యా క్రిమియాను స్వాధీనం చేసుకున్నప్పుడు ఉక్రెయిన్ యుద్ధభూమిగా మారింది. దేశం ఆగ్నేయంలోని డాన్‌బాస్ ప్రాంతంలో వేర్పాటువాదులకు ఆయుధాలను అందించడం ప్రారంభించింది. క్రిమియాను రష్యా స్వాధీనం చేసుకోవడం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక యూరోపియన్ రాజ్యం మరొకరి భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడం మొదటిసారి. 2014 మరియు 2021 మధ్య డాన్‌బాస్‌లో జరిగిన పోరాటంలో పద్నాలుగు వేల మందికి పైగా మరణించారు. ఇది 1990ల బాల్కన్ యుద్ధాల తర్వాత ఐరోపాలో అత్యంత రక్తపాతమైన సంఘర్షణ.

ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి దండయాత్రను ప్రారంభించింది మరియు దేశంలోని ఎక్కువ భాగాన్ని ఆక్రమించడం



ప్రారంభించింది. మొదటి ఎనిమిది సంవత్సరాల సంఘర్షణలో నావికాదళ సంఘటనలు, సైబర్‌వార్‌ఫేర్ మరియు రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌లో యు యన్ ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ( ఐ ఎ ఇ ఎ ) అధిపతి రాఫెల్ గ్రాస్సీ ఐరోపాలో అతిపెద్దదైన జపోరిజ్జియా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను సందర్శించనున్నారు. దాదాపు 18 నెలలుగా షట్‌డౌన్‌లో ఉన్న ఆరు రియాక్టర్లు ప్లాంట్‌కు ఇది నాలుగో సందర్శన. ఈ మిషన్ యొక్క లక్ష్యం ప్లాంట్ యొక్క భద్రత మరియు సైట్‌లోని అర్హత కలిగిన సిబ్బంది స్థాయిలకు అవసరమైన ప్రస్తుత శక్తి మరియు శీతలీకరణ వ్యవస్థల స్థితిని అంచనా వేయడం. ఉక్రెయిన్‌లో పరిస్థితిపై ఐ.ఎ.ఇ.ఎ యొక్క తాజా అప్‌డేట్ మరియు ఆక్రమిత ప్లాంట్ నుండి వచ్చిన కొత్త ప్రకటన ప్రకారం ఉక్రెయిన్ జాతీయ న్యూక్లియర్ ఆపరేటర్ ఎనర్‌గోటామ్ యొక్క ఉద్యోగులు ఎవరూ సైట్‌లో పని చేయడం కొనసాగించడానికి అనుమతించబడరు. ఈ సంఘటనలు అంతర్జాతీయ శాంతి మరియు భద్రతకు సంబంధించిన ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశాలని, సాంకేతిక అంశాలకు అతీతంగా ఇప్పుడు మరియు భవిష్యత్తులో – అక్కడ ఏమి జరుగుతుందో దాని యొక్క ప్రాథమిక చిక్కులపై సంభాషణ చేయడం కూడా చాలా ముఖ్యం అని గ్రాస్సీ అనడం కొసమెరుపు.

## కోర్టులలో జడ్జీలకు సలహాదారులని నియమించండి

### సంవత్సరాల తరబడి కేసులు పెండింగులో ఉన్నాయని గుర్తించండి

కానీ ముఖ్యమంత్రికి వందలాదిమంది సలహాదారులు ??? సంవత్సరానికి వారికి జీతాలుగా షుమారు 700 కొట్లు ఖర్చు. ముఖ్య సలహాదారునికి నెలకు రెండుకోట్లకుపైగాజీతం. బహుశా దేశంలో ఇంత జీతం తీసుకునే ఉద్యోగి ఇతనే కావచ్చు . కానీ న్యాయవ్యవస్థలో జడ్జీగారికి సలహాదారులులేక సంవత్సరాల తరబడి కేసులు పెండింగు. అహో యేమిప్రభుత్వము ??

ప్రతిజిల్లాలోను పేర్మినెంట్ లోకదాలత్ అని ఒక కోర్టు ఉంటుంది.అయనకు ఇద్దరు సలహాదారులు ఉండాలి. జడ్జీగారితో కలిపి ఆముగ్గురిలో మెజారిటీగా ఇద్దరు చెప్పిన తీర్పు అర్డర్ అవుతుంది.అయితే ప్రకాశం జిల్లాలో ఉన్న పెర్మినెంట్ లోకదాలత్ గారి ముందు ఉన్న ఒకకేసుకి ఇద్దరు సలహాదారులు లేక నాలుగుసంవత్సరాలుగా పెండింగులో ఉంది. ఇన్నిసంవత్సరాలుగా కెసు ఎందుకు తీర్పు చెప్పలేదు అనివిచారిస్తే ఇద్దరు సలహాదారులుండాలి , వారులేనందున జడ్జీగారు తీర్పుచెప్పలేకపోతున్నారు అనితెలిసింది. ఇంకా చాలా కేసులు ఆయనవద్ద సలహాదారులు లేక పెండింగులోఉన్నాయి. కక్షిదారులకు ఎంత ఇబ్బంది ? కేసు చిన్నది అయినా , జడ్జిగారికి తీర్పు చెప్పాలని ఉన్నా , అటుఇటు ఇద్దరు సలహాదారులు లేరని వాయిదాలమీద వాయిదాలు .సరిఅయిన సమయానికి దూరప్రాంతాలనుడి కోర్టుకి రాకపోతే జడ్జీగారు ఎక్కడ కెసు కొట్టేస్తారో అన్న భయంతో , హడావిడిగా కోర్టుకివస్తే , సలహాదారులు లేనికారణముగా , కోర్టువాకిట్లోనే వాయిదా అన్న శబ్దం వినిపిస్తుంది .నిరాశతో ఉసూరుమంటూ తిరుగు ప్రయాణం.ఇంకా ఇన్నాళ్లు ఇలా ? సత్వరమే పెర్మినెంట్ లోకదలాత్ లకు సలహాదారులను నియమించాలి.లేదా సలహాదారులు లేకపోయినా తీర్పు చెప్పవచ్చని చట్టం లో మార్పు అయినా చెయ్యాలి.

నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

# టియాగో -టిగోర్ ఐసిఎన్‌జి ఏఎంటి

### తొలి ఏఎంటి ఐసిఎన్‌జి కార్ల ప్రారంభం

ముంబై : భారతదేశపు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు అయిన టాటా మోటార్స్ ఈరోజు టియాగో, టిగోర్ ఐసిఎన్జి ఏఎంటి- భారతదేశపు 1వఏఎంటి ఐసిఎన్జికార్లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. 28.06 కిమీ/కిలో మైలేజీతో, ఈ కార్లు టియాగో ఐసిఎన్‌జికి రూ 7.89 లక్షలు, టిగోర్ ఐసిఎన్‌జి (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) కోసం రూ 8.84 లక్షల ప్రారంభ ధరలో అందుబాటులో ఉంటాయి. ప్రస్తుత రంగు అంగిలికి జోడిస్తూ, కంపెనీ టియాగోలో ఆసక్తికరమైన కొత్త టోర్నాడో బ్లూ, టియాగో ఎన్ఆర్జిలో గ్రాస్‌ల్యాండ్ బీజ్, టిగోర్‌లో మెటోర్ బ్రాంజ్‌ను పరిచయం చేయనుంది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ మిస్టర్ అమిత్ కామత్ మాట్లాడుతూ వి టాటా మోటార్స్ ఐసిఎన్‌జి సెగ్మెంట్‌లో ట్విన్-సిలిండర్ టెక్నాలజీ , హై ఎండ్ ఫీచర్ ఎంపికలు, సిఎన్‌జిలో డైరెక్ట్ స్టార్ట్ వంటి వివిధ పరిశ్రమలతో విప్లవాత్మక మార్పులు చేసింది. గత 24 నెలల్లో మేము 1.3 లక్షలకు పైగా వాహనాలను విక్రయించాము. వాల్యూమ్లను మరింత పెంచడానికి, మా కస్టమర్లకు ఉత్తమమైన వాటిని అందించడానికి మా ఏఎంటిలో విడుదల చేస్తున్నామన్నారు.




### టయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్

## 'చైల్డ్-టు-కమ్యూనిటీ అప్రోచ్'



బెంగుళూరు : రహదారి భద్రత కోసం సమిష్టి ప్రయత్నంలో, టయోటా కిర్లోస్కర్ మోటార్ తన టయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ - రోడ్ సేఫ్టీ - మై రైట్ మై రెస్పాన్సిబిలిటీ ద్వారా సురక్షితమైన రహదారి వాతావరణాన్ని సృష్టించేందుకు చురుకుగా పని చేస్తోంది. అదే విధంగా, బెంగుళూరులోని లో జరిగిన టయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ వార్షిక ఈవెంట్ యొక్క ముగింపును కంపెనీ ప్రకటించింది, పాఠశాల పిల్లలను చేరుకోవడానికి మరియు రోడ్డు భద్రతా అంబాసిడర్లుగా మార్చడానికి. ముఖ్య అతిథి - ఎంఎన్ అనుచేత్, ఐపిఎస్, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), కర్ణాటక ప్రభుత్వం, అతిథుల సమక్షంలో గౌరవం మిస్టర్ సి. మల్లికార్జున్, కర్ణాటక ప్రభుత్వ రవాణా అదనపు కమిషనర్, డాక్టర్ జి. గురురాజ్, నిమ్హాన్స్ మాజీ డైరెక్టర్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో-సైన్సెస్) రోడ్డు భద్రతపై కన్సల్టెంట్, జ్యూరీ సభ్యులు సీనియర్ ఎగ్జిక్యూటివ్ సుదీప్ ఎస్. దాల్వి, చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డైరెక్టర్ టయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్షంలోకి వెళుతున్న నికాన్ జెడ్ 9



న్యూఢిల్లీ నికాన్ ఇండియా ప్రైవేట్. లి జనవరిలో నికాన్ జెడ్ 9ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. నాసా వ్యోమగాములు భూమి, అంతరిక్షం యొక్క ఐకానిక్, ఉత్కంఠభరితమైన చిత్రాలను నక్షత్ర నాణ్యత, స్పష్టతతో సంగ్రహించడంలో సహాయపడతాయి. నికాన్ జెడ్ సిరీస్‌కి ఇది ఒక ల్యాండ్‌మార్క్ అచీవ్‌మెంట్, ఎందుకంటే ఇది స్పేస్ స్టేషన్ సిబ్బంది ఉపయోగించే నికాన్ మొదటి మిర్రర్‌లెస్ కెమెరా కావటం విశేషం. నాసా కోసం 20వ నార్త్‌రోప్ గ్రుమ్మన్ కమర్షియల్ రీ సప్లై సర్వీసెస్ మిషన్‌లో కక్ష్యలో ఉన్న ప్రయోగశాలకు బహుళ నికాన్ జెడ్ 9 బాడీలు, నిక్కర్ జెడ్ లెన్స్‌ల యొక్క అద్భుతమైన ఎంపిక పంపబడ్డాయి. జనవరి 30, 2024న కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్‌లోని స్పేస్ లాంచ్ కాంప్లెక్స్ 40 నుండి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌పై సిగ్నస్ కార్గో స్పేస్‌క్రాఫ్ట్ మోసుకెళ్లిన విషయం విదితమే.

## పొన్నూరులో బెస్ట్ అగ్రోలైఫ్ మెగా ఫార్మర్ మీట్



అగ్రో-కెమికల్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న బెస్ట్ ఆగ్రోలైఫ్, చీరాల రీజియన్ పొన్నూరు టెరిటరీలో అత్యంత విజయవంతమైన మెగా ఫార్మర్ మీట్‌ను నిర్వహించింది. రాన్‌ఫెన్, క్యూబాక్స్ పవర్, ట్రైకలర్, సిటీజెన్, ఇర్మా, రిచ్ గ్రో వంటి ఫోకస్ ఉత్పత్తులపై ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణలు. రీజినల్ సేల్స్ మేనేజర్, రాయుడు బెస్ట్ ఆగ్రోలైఫ్ కంపెనీ ఉత్పత్తులను గురించి వివరించారు. అదే సమయంలో, సాంకేతిక ప్రదర్శనకు ఎఫ్ఎంఎం గొట్టిపాటి రవీంద్రనాథ్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి 230 మంది రైతులు హాజరయ్యారు. యాజలి ఎఫ్పిఓ - పొన్నూరు టెరిటరీలో మెగా ఫార్మర్ మీట్ విజయం సాధించినందుకు మేము సంతోషిస్తున్నాము. వ్యవసాయ సంఘంలో సహకారం, ఆవిష్కరణలను పెంపొందించడంలో మా అంకితభావాన్ని ఈ కార్యక్రమం ఉదహరించింది. ఈ ప్రాంతం యొక్క వ్యవసాయ వృద్ధి శ్రేయస్సుకు తోడ్పడటానికి ఎదురుచూస్తున్నాము, అని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ సారా నర్సయ్య చెప్పారు.

## కాంపాక్ట్-ఫార్మాట్ నెక్సా సర్వీస్ వర్క్ షాప్స్ విస్తరించిన మారుతి సుజుకీ



తమ కాంపాక్ట్-ఫార్మాట్ నెక్సా సర్వీస్ వర్క్ షాప్స్‌ను దేశవ్యాప్తంగా విస్తరి స్తున్నట్లు మారుతి సుజుకీ ప్రకటించింది. తమ వ్యూహాత్మకమైన చర్యతో కంపెనీ ప్రముఖ నెక్సా సర్వీస్ అనుభవాన్ని పట్టణేతర కేంద్రాల్లోని కస్టమర్స్ కు కూడా అందించాలని లక్ష్యంగా తీసుకుంది. మొదటిగా ఆరంభించబడిన ఆరు కేంద్రాలు అటెలి (హర్యాణా), చర్ఖి దాద్రి (హర్యాణా), బంకురా (పశ్చిమ బెంగాల్), దహోద్ (గుజరాత్), నిర్మల్ (తెలంగాణ), ఊటీ (తమిళనాడు)లలో కీలకంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఆఫ్టర్-సేల్స్ సర్వీస్ అనుభవాన్ని పెంచడానికి కంపెనీ వారి నిబద్ధత గురించి మాట్లాడుతూ, హిసాషి టకేయుచి, మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ, మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్, ఇలా అన్నారు, సాధ్యమైనంత ఎక్కువమంది ప్రజలకు ఆనందమైన ప్రయాణం ఇవ్వడమే మా లక్ష్యం, ఆఫ్టర్-సేల్స్ సర్వీస్ అనేది ఆనందకరమైన కారు యజమాన అనుభవాన్ని కలిగించడానికి కీలకమైన అంశం. పట్టణ' పట్టణేతర కేంద్రాల్లో వినియోగదారుల ప్రాధాన్యతలు ఒకే రకంగా పెరుగుతుండటంతో ఈ రెండు ప్రాంతాలు నుండి మా నెక్సా సేవలు కోసం గణనీయమైన ఆసక్తి పెరిగింది. మా నెక్సా సేల్స్ లో దాదావు 30% పట్టణేతర కేంద్రాలు నుండి వచ్చాయి. ఈ కస్టమర్స్‌కు సేవలు అందించడానికి మేము ఈ కాంపాక్ట్ ఫార్మాట్ గల నెక్సా సర్వీస్ వర్క్ షాప్స్‌ను పరిచయం చేసాము. 2024-25 ఆర్థిక సంవత్సరం చివరికి అలాంటి 100 వర్క్ షాప్స్‌ను ఏర్పాటు చేయడమే మా లక్ష్యం.

## పిఎన్‌బి మెట్‌లైఫ్ మరిన్ని శాఖలు ప్రారంభం

pnb MetLife

*Milkar life aage badhaein*

న్యూఢిల్లీ : దేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటైన పిఎన్‌బి మెట్‌లైఫ్ భారతదేశం అంతటా 10 కొత్త శాఖలను ప్రారంభించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ దాని పెరుగుతున్న ఖాతాదారుల కోసం కస్టమర్ సేవను మెరుగుపరచడానికి వీలుంది. ఇప్పటికే 149 శాఖల నెట్వర్క్తో దేశవ్యాప్తంగా కస్టమర్-సెంట్రిక్ ఉత్పత్తులను, పరిష్కారాలను వినియోగదారులకు పూర్తి స్పెక్ట్రమ్ సేవలందదిస్తున్న పిఎన్‌బి మెట్‌లైఫ్ తాజాగా 10 కొత్త శాఖలు ఏర్పాటు చేసింది. ఇవి న్యూఢిల్లీ, ఉజ్జయిని, అయోధ్య, బేతుల్, భద్రక్, ఒంగోలు, కోట, పెరింతల్మన్న, కాన్పూర్, భువనేశ్వర్ లలో ఏర్పాటు కాబడ్డాయి. ఈ విషయంపై పిఎన్‌బి మెట్‌లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ సమీర్ బన్సాల్ మాట్లాడుతూ భారతదేశంలోని ముఖ్య నగరాల్లో 10 కొత్త శాఖలను తెరవడం పిఎన్‌బి మెట్‌లైఫ్‌కు కీలకమైన మైలురాయి మా కస్టమర్లు ఎక్కడ నివసిస్తున్నా వారికి సేవలను అందించడంలో నిరంతర పెట్టుబడిని సూచిస్తుంది మా విస్తృతమైన బ్యాంకు భాగస్వామి శాఖల నెట్వర్క్తో అనుబంధంగా, దేశంలో మా మొత్తం యాక్సెస్ పాయింట్లను 18,000కు పైగా చేర్చిందని హర్షం వ్యక్తం చేసారు.

### సీగ్రామ్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్

# ది ఒరిజినల్ సౌండ్ ఆఫ్ జనరేషన్ లార్జ్



మొదటి ఎడిషన్ యొక్క అద్భుతమైన విజయాన్ని అనుసరించి, సీగ్రామ్ యొక్క రాయల్ స్టాగ్ అనుభవపూర్వకమైన సంగీత ఉత్సవం, రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్‌ను తిరిగి తీసుకువస్తుంది, ఇది విభిన్న సంగీత శైలుల - బాలీవుడ్, హిప్-హాప్‌ల కలయికను జరుపుకుంటుంది. కొత్త బీట్లు, అసలైన సౌండ్‌స్కేప్‌ను సృష్టిస్తూ, ఈ సంవత్సరం లైనప్‌లో ప్రముఖ కళాకారులు బాద్‌షా, అర్మాన్ మాలిక్, నిఖితా గాంధీ, నీతి మోహన్, డీ ఎంసీ, ఇక్కా, డినో జేమ్స్, డిజె అలీ మర్చంట్ ఉన్నారు. 'లివింగ్ ఇట్ లార్జ్' స్ఫూర్తిని పురస్కరించుకుని, సీగ్రామ్ యొక్క రాయల్ స్టాగ్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ యొక్క రెండవ ఎడిషన్‌ను అందజేస్తుంది, ఇది ఒక రకమైన సంగీత ఉత్సవం, ఇందులో బాలీవుడ్‌లోని అత్యంత ఇష్టపడే మెలోడీలు హిప్-హాప్ యొక్క పల్సటింగ్ బీట్లను కలుస్తాయి. 07 ఫిబ్రవరి 2024న ముంబైలో జరిగిన ప్రత్యేక ప్రివ్యూలో, బ్రాండ్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్‌లో స్టోర్‌లో ఉన్న వాటిని ఆవిష్కరించింది. చాలా సంవత్సరాలుగా, బ్రాండ్‌కు సంగీతం కీలకమైన వినియోగదారు అనుసంధాన కర్తగా ఉంది. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్, నేటి తరం యొక్క అసలైన ధ్వనిని సృష్టించడానికి, బాలీవుడ్ మెలోడీ మరియు హిప్-హాప్ గల్లీ వైబ్ వంటి సంగీత పరిశ్రమలోని రెండు విభిన్న శైలులను అద్భుతంగా ఒకచోట చేర్చింది.

ఇది ట్రెండ్లను అనుసరించడం కాకుండా ట్రెండ్‌లను సృష్టించే తెగ; ఆత్మను హత్తుకునే అనుభవాల కోసం నిరంతరం అన్వేషణలో ఉన్న తెగ. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ ఈ తరానికి సంక్రమించిన సంగీతాన్ని, బాలీవుడ్ స్కోర్లను మిళితం చేసి, వారితో మాట్లాడే శైలి, హిప్ హాప్‌తో వారి ఊహలకు రెక్కలు వచ్చేలా చేయాలని భావిస్తోంది.

# కైనెటిక్ గ్రీన్ ఇ-లూనా వచ్చేసింది



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్, అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎదురుచూస్తున్న ఈ-లూనా, అధునాతన సాంకేతికత మరియు ఫీచర్లతో కూడిన స్టైలిష్, మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూ-వీలర్ను ఈరోజు ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమంలో ప్రవేశపెట్టింది. న్యూఢిల్లీ. ఐకానిక్ లూనా యొక్క ఈ సరికొత్త ఎలక్ట్రిక్ వెర్షన్‌ను భారత ప్రభుత్వం రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ హనీఫ్ ఖురేషీతో కలిసి ఆవిష్కరించారు , కైనెటిక్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ అరుణ్ ఫిరోడియా, కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకుడు, సీఈఓ అయిన సులజ్జా ఫిరోడియా మోత్వాని, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం, రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోమోటివ్ పరిశ్రమలో విద్యుత్ విప్లవం ఊపందుకుంది, కైనెటిక్ గ్రీన్ యొక్క -లూనా, దాని బహుముఖ లక్షణాలతో, ప్రారంభం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. స్థోమత, స్థిరమైన రవాణా కోసం ప్రభుత్వ దృష్టితో సరిపోలుతుంది. ఇ-లూనా గురించి నా దృష్టిని ఆకర్షించింది కేవలం కార్బన్ పాదముద్రను తగ్గించడం మాత్రమే కాదు, టైర్ 1 నగరాలతో పాటు, ఇ-లూనా కూడా ఇ-మొబిలిటీని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. టైర్ 2, టైర్ 3 నగరాలు, భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలకు. ఇక్కడే నిజమైన భారత్ ఉంది! ఇది భౌగోళిక సమ్మేళనాన్ని ప్రోత్సహించే వాహనం. ఇది భారతదేశం వృద్ధి చెందడానికి, విస్తరిస్తుంది. ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక సూపర్ పవర్గా మారుతుంది. ఇలాంటి ఉత్పత్తులతో, ఎలక్ట్రిక్ మొబిలిటీ అనేది కేవలం లగ్జరీ మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ ఆచరణాత్మకమైన, సరసమైన ఎంపికగా ఉండే భవిష్యత్తును మనం ఊహించగలము. కైనెటిక్ గ్రీన్ వారి విజన్ కోసం నేను అభినందిస్తున్నాను, మన దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ యొక్క ప్రకృతి దృశ్యాన్ని మార్చడంలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అని అన్నారు.

# ఐక్యూ00 నియో 9 ప్రో ప్రీ-బుకింగ్ ప్రారంభం




న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ00 , ఫిబ్రవరి 8, 2024న నియో 9 ప్రో ప్రీ-బుకింగ్లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేకమైన డీల్లు, పొడిగించిన వారంటీని అందిస్తోంది. వినియోగదారులునియో 9 ప్రో ని అమెజాన్, ఐక్యూ .కామ్ లో ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. ఫ్లాగ్‌షిప్ స్థాయి పనితీరు, సున్నితమైన హస్తకళతో, స్మార్ట్‌ఫోన్ దాని విభాగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేసింది. వినియోగదారులు పరిమిత ప్రీ-బుకింగ్ స్టాక్‌లపై కింది ప్రయోజనాలను ఫస్ట్-కమ్-ఫస్ట్-సర్వ్ ఆధారంగా పొందవచ్చు: ఐక్యూ నియో 9 ప్రో ఆర్డర్‌పై అదనపు రూ 1000 తగ్గింపు. 2 సంవత్సరాల వారంటీ (12 నెలల పొడిగించిన వారంటీతో సహా). లాంచ్ రోజున ప్రత్యేకమైన ఆఫర్లు, ఫిబ్రవరి 22న ప్రకటించబడతాయి. వినియోగదారులు రూ. 1000 రీఫండబుల్ మొత్తాన్ని చెల్లించవచ్చు. ఇది యొక్క చివరి చెల్లింపులో సర్దుబాటు చేయబడుతుంది. మఅద్భుతమైన డిజైన్, డిస్ప్లే ఫీచర్లతో కూడిన బోల్డ్ స్టేట్‌మెంట్‌తో ఐక్యూ నియో 9 ప్రో డ్యూయల్ టోన్, ప్రీమియం లెదర్ డిజైన్‌ను కలిగి ఉంది. ఇది సౌకర్యవంతమైన, ప్రీమియం అనుభూతిని అందిస్తూనే చక్కదనాన్ని జోడిస్తుంది. అదనంగా, స్మార్ట్‌ఫోన్‌లో ప్రత్యేకమైన స్విర్ల్ కెమెరా మాడ్యూల్, అత్యాధునిక ఫ్లాగ్‌షిప్ 50 మెగాపిక్సెల్ సోని ఐమాక్స్920 కెమెరా అమర్చబడి, అద్భుతమైన రాత్రిపూట ఫోటోగ్రఫీ కోసం అసాధారణమైన తక్కువ-కాంతి పనితీరును అందిస్తుంది. ఐక్యూ నియో 9 ప్రో అసాధారణమైన పనితీరు మరియు పవర్-ప్యాక్డ్ సామర్థ్యాలను వాగ్దానం చేస్తుంది. ఇది స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో గేమ్-ఛేంజర్‌గా మారుతుంది.

# మళ్లీ 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి గౌతమ్ అదానీ



అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన ధనవంతుల జాబితాలో చేరారు. గతేడాది హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన సంపద భారీగా కుంగిన విషయం తెలిసిందే. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో 101 బిలియన్ డాలర్లతో ప్రస్తుతం 12వ స్థానంలో కొనసాగుతున్నారు. గతకొన్ని రోజుల్లో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా లాభపడ్డాయి. 2022లో 150 బిలియన్ డాలర్ల వద్ద గౌతమ్ అదానీ సంపద గరిష్ట స్థాయికి చేరుకుంది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

ఆయన సంపద దాదావు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో తొలి 25 మందిలో స్థానం కోల్పోయారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్ .. ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు తమ దర్యాప్తులో హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. ఇదే విషయంపై దృ్యష్టిపెట్టిన సెబీ 22 అంశాల్లో దర్యాప్తు పూర్తి చేసింది. మరో రెండు అంశాలపై విచారణ కొనసాగుతున్నట్లు గత నెల సర్వోన్నత న్యాయస్థానానికి నివేదించింది. సెబీ దర్యాప్తును సవాల్ చేస్తూ సిట్ విచారణకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ దర్యాప్తుపై సంతృ్యప్తి వ్యక్తం చేస్తూ అదనపు చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో షేర్లు భారీగా పుంజుకున్నాయి. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరల్ని కృ్యత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖా పెట్టి రుణాలను పొందినట్లు ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు సైతం పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో సరళ నిబంధనలున్న కరేబియన్, మారిషస్‌ల నుంచి యూఏఈలో పలు డొల్ల కంపెనీలను అదానీ కుటుంబం నియంత్రిస్తోందని తెలిపింది. వీటి ద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతోందని పేర్కొంది. ఈ ఆరోపణల్ని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.

# ఆర్‌బీఐ ఎఫెక్ట్.. సెన్సెక్స్ 700 పాయింట్లు డౌన్

### సెన్సెక్స్ 723 పాయింట్లు, నిఫ్టీ 213 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరపతి విధాన నిర్ణయాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఊహించినట్లుగానే మరోసారి వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచిన ప్పటికీ.. ద్రవ్యోల్బణం విషయంలో గవర్నర్ శక్తికాంత దాస్ చేసిన వ్యాఖ్యలు మదుపరులను మెప్పించలేదు. ఆర్‌బీఐ నిర్దేశించుకున్న లక్ష్యమైన 4 శాతం పైన ద్రవ్యోల్బణం ఉందని చెబుతూనే.. వడ్డీ రేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండబోదన్న సంకేతాలిచ్చారు. దీంతో బ్యాంక్, ఆటో షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 21,700 స్థాయికి చేరింది. సెన్సెక్స్ 72,473.42 (క్రితం ముగింపు 72,152.00) పాయింట్ల వద్ద ఉదయం లాభాల్లో ప్రారంభమైనా, ఆర్‌బీఐ నిర్ణయాలు వెలువడిన కాసేటికే నష్టాల్లోకి జారుకుంది. ఓ దశలో 900 పాయింట్లకు పైగా నష్టంతో 71,230.62 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 723.57 పాయింట్ల నష్టంతో 71,428.43 వద్ద ముగిసింది. నిఫ్టీ 212.55 పాయింట్లు నష్టపోయి 21,717.95 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. ఎస్‌బీఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.95గా ఉంది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో



బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.35 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్సు 2050 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎల్ఐసీ విలువ ఛ7 లక్షల కోట్లు: ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ షేర్లు మరోసారి రాణించాయి. ఎల్ఐసీ విజయం గురించి ప్రధాని మోదీ రాజ్యసభ వేదికగా బుధవారం కొనియాడిన నేపథ్యంలో కంపెనీ షేరు ఉదయం 9.5 శాతం మేర దూసుకెళ్లింది. దీంతో మార్కెట్ విలువ తొలిసారి రూ.7 లక్షల కోట్లు దాటి ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీలను అధిగమించింది.

### ఎంజి మోటార్స్ బేట్ ఎక్స్ ఎనర్జీలతో తొలి ఆఫ్-గ్రిడ్ సోలార్-ఈవి ఛార్జింగ్ స్టేషన్



ఎంజి మోటార్ ఇండియా భారతదేశపు మొట్టమొదటి ఆఫ్-గ్రిడ్, సోలార్-ఈవి ఛార్జింగ్ స్టేషన్ కోసం బేట్ ఎక్స్‌ఎనర్జీస్ (2020లో స్థాపించబడిన గ్రీన్‌ఫీల్డ్ స్టార్టప్)తో తన సహకారాన్ని ప్రకటించింది, ఇది పునర్నిర్మించిన ఎంజి ఈవి బ్యాటరీల ద్వారా ఆధారితమైనది, ఇది గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. స్థిరమైన చలనశీలత. ప్రత్యక్ష ప్రదర్శనను ఏర్పాటు చేసిన్నె ఐటి ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ అజయ్ సూద్ ఉత్పత్తిని ప్రారంభించారు. ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ ఎంజి మోటార్ ఇండియాలో, మా కార్యకలాపాల యొక్క అన్ని డొమైన్లలో ఆవిష్కరణ, సుస్థిరతను నడపడానికి మేము కట్టుబడి ఉన్నాము. బలమైన ఈవి ఎకో సిస్టమ్‌ను రూపొందించడంలో మేము ముందుండటంలో కూడా మేము గర్విస్తున్నాము. మా భాగస్వాములతో దేశ ఆర్థిక వ్యవస్థ సూత్రాలను చాంపియన్ చేయడం ద్వారా మరియు ఉపయోగించిన బ్యాటరీలను పునర్నిర్మించే సామర్థ్యాన్ని ఉపయోగించడం ద్వారా పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపుతుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

### ఈవీ అడ్డంకులను అధిగమించేందుకు ఓలా

## అతిపెద్ద ఎలెక్ట్రిఫికేషన్ పుష్




బెంగుళూరు: ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాల వ్యాప్తిని మరింతగా పెంచడానికి, భారతదేశ విద్యుదీకరణ ప్రయత్నాలకు గణనీయమైన పుష్‌ను అందించడానికి ఓలా ఎలక్ట్రిక్ శక్తివంతమైన 6 కిలోవాట్ మోటార్,190 కి.మీ.ల సుదూర రేంజ్‌తో ఎస్1 ఎక్స్ 4 కిలోవాట్స్‌ని విడుదల చేసింది. రూ 1,09,999 ధరతో వస్తున్న ఎస్1 ఎక్స్ 4 కిలోవాట్స్ డెలివరీలు ఏప్రిల్ 2024 నుండి ప్రారంభమవుతాయి. బ్యాటరీపై కస్టమర్ల ఆందోళనలను పరిష్కరిస్తూ, ఈవీ స్వీకరణకు అతిపెద్ద అడ్డంకిని తొలగిస్తూ కంపెనీ తమ అన్ని స్కూటర్లపై 8 సంవత్సరాలు లేదా 80,000 కిమీల వరకు ఎక్స్‌టెండెడ్ బాటరీ వారంటీని కూడా ప్రకటించింది. ఈ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఎం.డి భావిష్ అగర్వాల్ మాట్లాడుతూ: ప్రొడక్ట్స్, సర్వీసెస్, ఛార్జింగ్ నె ట్‌వర్క్, ఎక్స్‌టెండెడ్ బాటరీ వారంటీపై చేపట్టిన మా తాజా ప్రకటనలు దేశవ్యాప్తంగా ఈవీ స్వీకరణలో ఉన్న అడ్డంకులను అధిగమించడానికి పెద్దఎత్తుగా దోహదపడుతాయి. సరికొత్త ఎస్1 ఎక్స్ 4 కిలోవాట్స్ అందుబాటులో ఉండే ధర వద్ద 190 కిమీల రేంజ్ తో అత్యంత ఆకర్షణీయమైన ఈవీ ప్రతిపాదనగా నిలుస్తుంది. భారతదేశం అంతటా మా సర్వీస్, ఛార్జింగ్ నెట్‌వర్క్‌ని విస్తరించడంతో పాటు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా మా 8 సంవత్సరాల ఎక్స్టెండెడ్ బ్యాటరీ వారంటీ ఈవీ పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది, మా కస్టమర్లందరికీ యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరుస్తుంది అన్నారు.

## ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ కొత్త ఫండ్ ఆఫర్

ముంబై : ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొత్త ఫండ్ ఆఫర్ ఎల్ఐసి ఎంఎఫ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈటిఎఫ్‌ని విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ కొత్త ఫండ్ ఆఫర్ ఫిబ్రవరి 08, 2024న ప్రారంభించబడింది, 12 ఫిబ్రవరి 2024న మూసివేయబడుతుంది. ఈ పథకం నిరంతర విక్రయం, పునర్ కొనుగోలు కోసం 19 ఫిబ్రవరి 2024న తిరిగి తెరవబడుతుంది. ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్‌లో ఫండ్ మేనేజర్ ఈక్విటీ సుమిత్ భట్నాగర్, ఈ పథకంకు ఫండ్ మేనేజర్. ఈ పథకం నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌తో బెంచ్‌మార్క్ చేయబడుతుంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్ ద్వారా ప్రాతినిధ్యం వహించే సెక్యూరిటీల మొత్తం రాబడికి దగ్గరగా ఉండే రాబడిని అందించడం ఈ పథకం యొక్క పెట్టుబడి లక్ష్యం. పథకం లక్ష్యం నెరవేరుతుందన్న భరోసా లేదా హామీ లేదు. ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవికుమార్ ఝా మాట్లాడుతూ, ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ ఎల్ఐసి ఎంఎఫ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈటిఎఫ్ సంభావ్యత గురించి ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం ఉన్న స్థూల వాతావరణం దృష్ట్యా, మేము సరైన సమయంలో ఫండ్‌ను ప్రారంభిస్తున్నామని భావిస్తున్నాము. అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశంలో వృద్ధి బలంగా ఉంటుందని అంచనా వేయబడింది. ఈ నేపథ్యంలో, ఎల్ఐసి ఎంఎఫ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈటిఎఫ్ యొక్క కొత్త ఫండ్ ఆఫర్‌కు సభ్యత్వం పొందవలసిందిగా మేము పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నాము అని అన్నారు.

# ఆర్‌బిఐ ద్రవ్య విధానం భేష్

### కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రెసిడెంట్ హెడ్ కార్పొరేట్ బ్యాంకింగ్ అను అగర్వాల్



వరుసగా ఆరవ పాలసీ సమీక్ష కోసం ఆర్బిఐ వడ్డీ రేట్లపై ఎటువంటి మార్పు లేకుండా తన వైఖరిని కొనసాగిస్తున్నందున, ఆర్థిక రంగానికి ఇది తీసుకువచ్చే స్థిరత్వాన్ని మేము అంగీకరిస్తున్నామన్నారు కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రెసిడెంట్ హెడ్ కార్పొరేట్ బ్యాంకింగ్ అను అగర్వాల్. నిరంతర విరామం రెపో రేటు భారతదేశ ఆర్థిక పథానికి సానుకూలంగా ప్రయోజనం చేకూర్చేందుకు సిద్ధంగా ఉంది. అంతేకాకుండా, ఈ ఆర్థిక ఏడాదిలోలో కనిపించిన మూలధన వ్యయంలో గణనీయమైన వృద్ధి, ప్రభుత్వంచే బలమైన కాపెక్స్ పుష్‌తో కలిసి ఆర్థిక పునరుజ్జీవనానికి కీలకమైన క్షణాన్ని నొక్కి చెబుతుంది. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ మైలురాయిని సాధించే దిశగా భారతదేశం ఉందని హర్షం వ్యక్తం చేసారామె.

### ద్రవ్య విధానంపై ఆర్‌బీఐ చర్యలు స్వాగతించేవే

### కోటక్ మహీంద్రా బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ ఉపాసనా భరద్వాజ్



ఆర్‌బీఐ రేట్లు, వైఖరిని ఆశించిన పంక్తులలో నిలుపుకుంది. ఇంకా, ద్రవ్యోల్బణం 4%కి చేరుకోవడంపై దృష్టి పెట్టడం చెక్కుచెదరకుండా ఉందన్నారు కోటక్ మహీంద్రా బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ ఉపాస్నా భరద్వాజ్. ఆర్‌బీఐ లిక్విడిటీ పరిస్థితులను రెపో రేటుకు రాత్రికి రాత సరిదిద్దుతుందని ఆశించవచ్చు. వైఖరిలో మార్పు 25 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో ముగింపులో అనుసరించవచ్చు మరియు తదనంతరం 25 ఆర్థిక ఏడాది రెండో త్రైమాసికం నుండి నిస్సారమైన రేటు తగ్గింపులను అనుసరించవచ్చని అభిప్రాయపడ్డారామె.



# కాంగ్రెస్‌లో చేరిన మాజీ డిప్యూటీ మేయర్

● బిఆర్ఎస్‌లో అన్యాయం జరిగిందని ఆవేదన
● దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న బాబా ఫసియుద్దీన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి సభ్యత్వానికి అధికార ప్రతినిధి పదవికి మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కు ఫాక్స్ ద్వారా పంపించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో బాబా ఫసియుద్దీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా వేసి దీపా దాస్ మున్షి బాబా ఫసియుద్దీన్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బాబా ఫసియుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ తాను గత 22 ఏళ్లుగా గులాబీ కండువాకు సిపాయిగా పని చేశానని అన్నారు. అయితే తన రాజకీయ ఎదుగుదలను కొందరు అడ్డుకుంటూ ఇబ్బందుల గురి చేస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు చేసినప్పటికీ వారిని నిలువరించకపోగా ప్రోత్సహించడం తన కు ఇబ్బంది కలిగిందన్నారు. విద్యార్థి ఉద్యమంలో కీలకంగా పని చేసిన తనకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కొందరి వల్ల అవమానం జరుగుతుండడం దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలో చేరే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# దేశానికి ఆదర్శం

● ఎంపీల వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ
● ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినప్పుడల్లా మన్మోహన్ గుర్తొస్తారు ● మావి రాజకీయ విభేదాలు వ్యక్తిగత విభేదాలు కానే కావు ● దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి ● దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉంది

న్యూఢిల్లీ... పార్లమెంటులో సమావేశంలో ఎంపీల వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను హృాఎదయపూర్వకంగా ప్రశంసించారు. మన్మోహన్ జీతో తనకు సైద్ధాంతిక విభేదాలు ఉండవచ్చని, అయితే ఆయన ఎప్పుడూ దేశానికి మార్గదర్శకంగా వ్యవహరించారని ప్రధాని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినప్పుడల్లా మన్మోహన్ జీ గురించి తప్పకుండా చర్చిస్తారని మోదీ అన్నారు. రాజ్యసభలో చాలా మంది ఎంపీల పదవీకాలం ముగుస్తోంది, వీరిలో మన్మోహన్ సింగ్ ఎంపీ పదవి కూడా ముగియనుంది. ఈ నేపథ్యంలో మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడుతూ ప్రశంసల వర్షం కురిపించారు ప్రధాని నరేంద్ర మోడీ. మన్మోహన్ జీతో నాకు రాజకీయ విభేదాలు ఉండవచ్చని, అయితే వ్యక్తిగతం ఎలాంటి విభేదాలు లేవన్నారు మోడీ. ఆయన ఎప్పుడూ దేశానికి మార్గదర్శకంగా వ్యవహరించేవారని ప్రధాని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినప్పుడల్లా మన్మోహన్ జీ గురించి తప్పకుండా చర్చిస్తారని మోదీ అన్నారు. నాయకుడిగా, ప్రతిపక్ష నేతగా తన విలువైన ఆలోచనలతో మన్మోహన్ సింగ్ ఆరుసార్లు ఈ సభకు భారీ సహకారం అందించారని ప్రధాని మోదీ అన్నారు. మన్మోహన్ సింగ్ వీల్చైర్పై పార్లమెంటుకు వచ్చి ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచిన క్షణం నేను మర్చిపోలేనన్నారు. తమ పార్టీ గెలవదని మన్మోహన్కు తెలుసునని, అయినప్పటికీ ఎన్నికల్లో పాల్గొనేందుకు వీల్చైర్పైనే వచ్చారని ప్రధాని మోదీ అన్నారు.

అంతకుముందు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృాఎద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. ఇవాళ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా? అని ప్రశ్నించారు. బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా? నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం అని స్పష్టం చేశారు.దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు.కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు ప్రధాని మోదీ. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృాఎద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృాఎద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

# భారత్-మయన్మార్ మధ్య రాకపోకలు బంద్

● ఇక యథేచ్ఛగా వచ్చి వెళ్లాలంటే కుదరదు
● తక్షణమే నిలిపివేస్తున్నామన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
● దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

డిల్లీ: పొరుగుదేశం మయన్మార్ లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్ లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం స్పాఎష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రకటన చేశారు. సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా సమతుల్యత తదితర కారణాల దృాఎష్ట్యా భారత్, మయన్మార్ మధ్య స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలుపెట్టాం. అందువల్ల తక్షణమే ఈ



ఎఫ్ఎంఆర్ను నిలిపివేస్తున్నాం అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపుర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్లు మయన్మార్తో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఇప్పటి వరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటి వీసా లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే, ఇటీవల ఆ దేశం నుంచి భారత్లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరకట్టేందుకు సరిహద్దులో 1,643 కిలోమీటర్ల పొడవునా కంచెను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల వెల్లడించారు. ఇప్పటికే మణిపుర్లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థద్వారా మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.



# పాక్‌లో సార్వత్రిక పోలింగ్
## ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు..!

● ఉగ్రవాదం, హింస, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ ● దేశవ్యాప్తంగా 90వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ● ఎన్నికల విధుల్లో 6.5లక్షల మంది సిబ్బంది ● మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు

ఇస్లామాబాద్: ఉగ్రవాదం, హింస, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది.గురువారం ఉదయం 8 గంటలకు ఓటింగ్ మొదలవ్వగా సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఎన్నిఆక సంఘం తెలిపింది. దేశవ్యాప్తంగా 90వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటింగ్ పూర్తవ్వగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇటీవల పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. వీటిని దృాఎష్టిలో పెట్టుకొని భద్రతను కట్టుదిట్టం చేశారు. దాదావు 6.5లక్షల మంది సిబ్బంది విధుల్లో ఉన్నారు.

**మొబైల్ ఇంటర్నెట్ బంద్..!**
ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు హోంశాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ అథారిటీ మాత్రం దీన్ని తోసివచ్చింది. ఆంక్షలు విధించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొంది. ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని తెలిపింది. కానీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటర్నెట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో నవాజ్ షరీఫ్ నేతృాఎత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్-ఎన్, బిలావల్ భుట్టో నాయకత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ), ఇమ్రాన్ఖాన్ సారథ్యంలోని పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్(పీటీఐ) మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. అవినీతి కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ జైలులో ఉండటం.. పీటీఐ పార్టీ బ్యాట్ గుర్తుపై ఈసీ నిషేధం విధించడంతో షరీఫ్కు చెందిన పీఎంఎల్ (ఎన్).. ఈ ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా అవతరించే అవకాశం ఉంది. అయితే, ఎవరికీ పూర్తి మెజార్టీ రాకపోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోసారి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

**పోస్టల్ బ్యాలెట్తో ఓటేసిన ఇమ్రాన్:** ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జైల్లో ఉన్న ఆయన పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసినట్లు పాక్ మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా.. ఆయన సతీమణి బుష్రా బీబీ మాత్రం ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. తోషాఖానా కేసులో ఆమె దోషిగా తేలడంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. అప్పటికే పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసింది

## మోడీ వ్యాఖ్యలను ఖండించిన టి కాంగ్రెస్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీ పై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. గురువారం గాంధీ భవన్ మోడీ వ్యాఖ్యలను ఖండిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఏఐసీసీ మీడియా అబ్జర్వర్ సుజాతా పౌల్‌తో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లోక్ సభలో తన చివరి ప్రసంగంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ పై విషం చిమ్మేల ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిచారు. దేశంలో రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది నెహ్రూ, అంబేద్కర్. ఈమధ్య మోడీ ఇందిరా గాంధీ గురించి మాట్లాడుతున్నారు . ఆమె ఎవరికోసం ప్రాణాలు వదిలింది.దేశం కోసం దేశ ప్రజల కోసం కాదా అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులివ్వకుండా వివక్ష చూపుతూ ఇండియా కూటమిని కూల్చడమే లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు భవానీ రెడ్డి, రియాజ్, రాజలింగం, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల



న్యూఢిల్లీ.. రాజ్యసభ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదలైంది.. 56 రాజ్యసభ స్థానాలకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ చివరికి రాజ్యసభలో 56 మంది పదవీకాలం పూర్తి కానుంది. తెలంగాణలో 3, ఏపీలో 3 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అత్యధికంగా యూపీలో 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 15 వరకు రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది.

ఫిబ్రవరి 27 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 27న సాయంత్రం 5 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుంది. తెలంగాణలో ఏప్రిల్ నాటికి వద్దిరాజు రవిచంద్ర, లింగయ్య, సంతోష్ పదవీ కాలం పూర్తి కానుంది. ఏప్రిల్ నాటికి ఏపీ నుంచి సీఎం రమేష్, కనకమేడల, వేమిరెడ్డి పదవీకాలం పూర్తి కానుంది.

# ఢిల్లీలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిరసన

● కేంద్ర నిధులలో అన్యాయం జరుగుతోందంటూ ఆరోపణ
● తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మద్దతు

దిల్లీ: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దేశ రాజధాని దిల్లీలోని జంతర్మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. కేంద్రం నుంచి అందే నిధుల విషయంలో తమకు అన్యాయం జరుగుతోందంటూ ఆరోపించారు. ఆయనతో పాటు పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. వారంతా కేరళ హౌస్ నుంచి జంతర్మంతర్ వరకు ర్యాలీగా వచ్చారు. దిల్లీ, పంజాబ్ సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మన్ కూడా నిరసన వేదిక వద్దకు వచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. మరోపక్క కేరళలో కాంగ్రెస్ నేతృాఎత్వంలోని యూడీఎఫ్ ఇందులో పాల్గొనేందుకు నిరాకరించగా.. కన్నడ నేతలు, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మద్దతు తెలిపారు. బుధవారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నేతృాఎత్వంలో ఆందోళన జరగ్గా.. తాజాగా కేరళ సీఎం కూడా అదే బాటపట్టడం గమనార్హం. నిన్న నిరసనలో పాల్గొన్న కర్ణాటక సీఎం సిద్ధూ కేంద్రంపై విమర్శలు చేశారు. దేశంలోనే అత్యధిక పన్నులు కేంద్రానికి చెల్లించే రాష్ట్రాల్లో రెండోదైన కర్ణాటక సుమారు రూ. 1.88 లక్షల కోట్లు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సులను అమలు చేయకపోవడమే దీనికి కారణమన్నారు. 1972లో నాటి కేంద్ర సర్కారు ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపును అందిపుచ్చుకున్న దక్షిణ భారత రాష్ట్రాలు జనసంఖ్యను నియంత్రించాయన్నారు. నేడు అదే తమకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఈ విమర్శలను ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ తోసివుచ్చారు. ఈ ఆరోపణలు దేశ విభజనకు బీజాలు నాటేలా ఉన్నాయని వ్యాఖ్యానించారు.



# గంజి పరివర్ సేవా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

● పేదవారిని ఆదుకోవడం అభినందనీయం
● ఎమ్మెల్సీ ఎల్ రమణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గంజి పరివర్ సేవా ట్రస్ట్ 2024 నూతన క్యాలండర్ ఆవిష్కరణ ట్రస్ట్ అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ హైదర్ గూడ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఎల్. రమణ, విశిష్ట అతిథి రాపోలు ఆనందభాస్కర్, మాజీ రాజ్యసభ సభ్యులు, సంసద్ రత్న అవార్డు గ్రహీతలు క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీఎల్ రమణ మాట్లాడుతూ పద్మశాలి కులంలో గంజి ఇంటి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి 2 సంవత్సరాలు కావస్తుంది. విద్యా, వైద్యం తో అనేక కార్యక్రమాలు చేపట్టి నిరుపేద వారికీ ఆర్థికమైన సహాయ సహకారాలు అందించి మన్ననులు పందుతున్నారు.

ఆనందభాస్కర్ మాట్లాడుతూ అనేక సంస్థలను చూశాను కానీ, ఇలా ఒకే ఇంటి పేరుతో ట్రస్ట్ నెలకొల్పి వినూత్నంగా మెరిట్ విద్యార్థులకు ప్రతిభా అవార్డు పేద వారికి ఆర్థికంగా 25 వేలు, 50 వేలు, లక్ష రూపాయలు ట్రస్ట్ ద్వారా అందించి సహాయం చేస్తున్నందుకు అధ్యక్షులు గంజి శ్రీనివాస్ కు హృాఎదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంజి స్వామినాదం, గంజి కృాఎష్ణ, కోశాధికారి గంజి వెంకటేష్, ఒకే సలహాదారులు గంజి నాగేశ్వరరావు, గంజి వద్రపసాద్, గంజిసత్యనారాయణ, డాక్టర్ గంజి మల్లేష్, గంజి అశోక్, గంజి ఉమాపతి, గంజి చండీశ్వర్, గంజి వెంకటేశ్వర్లు,గంజి రాజేందర్, గంజి వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అధికారంలో ఉన్నప్పుడు మీకు బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఎందుకు గుర్తుకు రాలేదు?

ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించిన రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో బీఆర్ఎస్ పార్టీకి శిత్తశుద్ధి ఉంటే.. ఏ సంఘం దగ్గరికి వెళ్లకుండా ఫామౌస్ దగ్గరకి వెళ్లి కేసీఆర్ ను నిలదీయండనీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సూచించారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ నుంచి రాజ్యసభ సీటును మలిదశ ఉద్యమాన్ని మలువు తిప్పిన ఉద్యమకారుడు శ్రీకాంతచారి తల్లికి ఇవ్వాలని అడగాలన్నారు.అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ సీటు ఇస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేయించారు. కాని, ఇవ్వకుండా అవమానించారు. ఇప్పటికైనా బీసీ బిడ్డ, మహిళ శంకరమ్మ కి రాజ్యసభ సీటు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి.2019 పార్లమెంటు ఎన్నికల్లో రూ. 100 కోట్ల నుంచి 500 కోట్లకు చేవెళ్ల, నల్లగొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, మెదక్ సీట్లు అమ్ముకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీదన్నారు. గ్రానైట్ కంపెనీ యజమానికి, డబ్బులు వసూలు చేసేవాళ్లకు రాజ్యసభ సీట్లు అమ్ముకున్నది బీఆర్ఎస్ పార్టీ.లోక్ సభ ఎన్నికల్లో అయినా బీఆర్ఎస్ పార్టీ వందల కోట్ల కు అమ్ముకోకుండా వెనుకబడిన వర్గాల నేతలకు ఇవ్వాలన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్సీ కవిత అర్థం చేసుకోవాలి. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చేయకుండా మోసం చేశారు.కేసీఆర్ కు ఆరోగ్యం సహకరించనందున ఆయనకు సమకాలీకుడు అయిన దళిత నాయకుడు కడియం శ్రీహరి గారిని ఫ్లోర్ లీడర్ చేయండి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎస్సీ, ఎస్టీలకు చెందినవారికి అవకాశం ఇవ్వండి.దుబాయ్, అమెరికా, సింగపూర్ లలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిజీగా ఉన్నారు.2014లో బీఆర్ఎస్ ప్రభుత్వ తొలి కేబినెట్ లో కేవలం ఇద్దరు, 2018లో రెండో కేబినెట్ లో ముగ్గురు బీసీ నాయకులను మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించారు. జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నరని మీరు చేసిన సకనజనుల సర్వే చెప్పినప్పుడు కేవలం ఇద్దరు, ముగ్గురు బీసీలకు మాత్రమే మంత్రి పదవులు కల్పించి,, బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు ఒప్పుకొని కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాసి క్షమాపణ అడగాలి. వారు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు.

## అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

కేసీఆర్‌పై వీహెచ్ మండిపాటు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారం పోయినా కేసీఆర్ కు అహంకారం తగ్గలేదని ఆయన విమర్శించారు. నల్గొండలో భారీ బహిరంగసభ ద్వారా ప్రజల్లోకి కేసీఆర్ వెళ్తున్నారని... గత పదేళ్ల కాలంలో ఏనాడైనా ప్రజల్లోకి ఆయన వెళ్లారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం... ఉంటే ఫామ్ హౌస్ లేదా ప్రగతి భవన్ లో ఉండేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బయటపడుతుందనే... కృష్ణా జలాల గురించి మాట్లాడుతూ ప్రజల దృష్టిని దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని వీహెచ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి, ఓర్చుకోలేకపోతున్నారని... ఫ్రస్ట్రేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ అవినీతిపై కూడా దర్యాప్తు చేయిస్తామని అన్నారు.

## తప్పుడు ధ్రువ పత్రాలపై నేషనల్ బీసీ కమిషన్ ఫిర్యాదు

తప్పుడు పత్రాలు సృష్టించి ప్రజా ప్రతినిధులుగా గెలిచారని ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించి బీసీ రిజర్వేషన్స్ స్థానంలో ఎంపీపీగా ఓసి కులానికి చెందిన ముద్దసాని సులోచన ఎన్నికయ్యారు, ప్రభుత్వాన్ని అధికారులను తప్పుదోవ పట్టించారని, ప్రజలను మోసం చేశారని, తన తండ్రి కులం బీసీ గనుక నేను కూడా బీసీ అని ఎన్నికల అఫాడవిట్ లో చూపించారు, కాని వాస్తవానికి ముద్దసాని సులోచన తండ్రి పేరు అలేటి మల్లారెడ్డి కాగా అతడు 1976 సంవత్సరంలో మంద కొమురయ్య అను మారు పేరుతో బీసీ యాదవ కులంగా తప్పుడు పేరుతో సింగరేణిలో ఉద్యోగం చేశారు, తగిన అన్ని ఆధారాలు జతపరుస్తూ అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ 6వ వార్డ్ కార్పొరేటర్ కోల మాలతి రెడ్డి బీసీ మహిళా కు రిజర్వ్ అయిన స్థానంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి పోటీ చేసి గెలిచారు, వారి కుల ధ్రువీకరణ పత్రం చెల్లదని కలెక్టర్ గారు కూడా నోటిఫికేషన్ జరి చేశారు, అయిన వారు అదే పదవిలో కొనసాగుతున్నారు, కాబట్టి వారిపై చర్యలు తీసుకోవాలని అన్ని ఆధారాలతో ఢిల్లీలోని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజు గంగారాం ఆహిర్ గారికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా వెంటనే స్పందించిన కమిషన్ చైర్మన్ విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు అల్ల రామకృాఎష్ణా, రామగిరి చంద్రకాంత్ తదితరులు హాజరైనారు.

## ప్రతిపక్షనేతగా కేసీఆర్‌కి అవమానం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గగ్గోలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ లో మెజారిటీ సీట్లు దక్కించుకొని కాంగ్రెస్ అధికారం చేపట్టింది. 39 స్థానాలతో సెకండ్ ప్లేస్ లో ఉన్న బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా దక్కింది. తుంటికి ఆపరేషన్ తర్వాత లేట్ గా ఎమ్మెల్యే బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ తానే ప్రతిపక్ష నేతగా ఉండాలని డిసైడ్ అయ్యారు. గురువారం నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. కానీ బడ్జెట్ రోజున అంటే 10నాడు అసెంబ్లీకి రావాలని మాజీ సీఎం, ప్రస్తుత ప్రతిపక్ష నేత కేసీఆర్ డిసైడ్ అయ్యారు. దాంతో అపోజిషన్ లీడర్ హోదాలో తమ నేతకు ఇచ్చిన ఛాంబర్ చూద్దామని అసెంబ్లీ ఆవరణలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు షాక్ తిన్నారు..ప్రతిపక్ష నేతకు యేళ్ళ తరబడి కేటాయిస్తున్న ఆఫీసు కాకుండా చిన్న రూమ్ ఇవ్వడంతో అవాక్కయ్యారు. మొదటి అసెంబ్లీ సమావేశాలప్పుడు గతంలో అపోజిషన్ లీడర్ కు ఇచ్చిన ఛాంబరే కేటాయించినా ఇప్పుడు సడన్ గా ఎందుకు మార్చారని బీఆర్ఎస్ లీడర్లు ప్రశ్నిస్తున్నారు. 39 మంది ఎమ్మెల్యేలకు నాయకత్వం వహిస్తున్న ప్రతిపక్ష నేత ఆఫీసును ఇన్నర్ లాబీ నుంచి ఔటర్ లాబీకి మార్చారని మండిపడ్డారు. ఎల్ఓపి కి చిన్న ఛాంబర్ ఇవ్వడం అంటే కేసీఆర్ ను అవమానించడమే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు కూడా పెద్ద రూమ్ ఇచ్చాం మొన్నటిదాకా భట్టి విక్రమార్కకి కూడా పెద్ద ఛాంబరే ఇచ్చామనీ అసెంబ్లీ స్పీకర్ కు కంప్లయింట్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. నియోజకవర్గాల్లో గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూడా అవమానిస్తున్నారని అధికారులు, పోలీసులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఆరోపిస్తున్నారు.

## అసెంబ్లీ ఆవరణలో కేటీఆర్, రాజగోపాల్‌రెడ్డి ఇద్దరి మధ్య ఆసక్తికర చర్చ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ అవరణలో మాజీ మంత్రి కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. రాజగోపాల్ రెడ్డిని చూసిన కేటీఆర్ మీకు మంత్రి పదవి ఎప్పుడు వస్తుంది? అని ప్రశ్నించారు. మీ లానే మాకు ఫ్యామిలీ ఎఫెక్ట్ పడుతుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్యామిలీ పాలన కాదు.. మంచిగా పని చేస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయని కేటీఆర్ అన్నారు. ఎంపీగా మీ కూతురు కీర్తి పోటీ చేస్తుందా.. సంకీర్త్ పోటీ చేస్తున్నారా? అని కేటీఆర్ అడిగారు. దయచేసి తనను కాంట్రవర్సీలోకి లాగవద్దంటూ రాజగోపాల్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఇక అనంతరం అసెంబ్లీ లాబీలో రాజగోపాల్ రెడ్డి మీడియాతో కాసేపు చిట్ చాట్ చేశారు.



# వైఎస్సార్సీపీ ముగ్గురు రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైఎస్సార్సీపీ ముగ్గురు రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించింది. రాజ్యసభ బరిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్లా బాబురావు, మేడా రఘునాథ రెడ్డి పేర్లను ఖరారు చేశారు. కాగా రాజ్యసభ బరిలో నిలిచే ముగ్గురు అభ్యర్థుల పేర్లను వైఎస్సార్సీపీ తాజాగా ప్రకటించింది. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ రెడ్డి ఎన్నికల్లో పోటీలో ఉండనున్నారు. ఇక, నేటి నుంచి ఈనెల 15వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలకు 27న పోలింగ్ జరుగనుంది. అనంతరం, అసెంబ్లీలో ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం జగన్ను కలిసి గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు రాజ్యసభ అభ్యర్థులను ముఖ్యమంత్రి అభినందించారు. మేడా రఘునాథరెడ్డి నందలూరు మండలం చెన్నయ్యగారి పల్లెకు చెందినవారు. మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మేడా రామకృష్ణారెడ్డికి ముగ్గురు కుమారులలో రెండవ కుమారుడు మేడా రఘునాథరెడ్డి.

మొదటి కుమారుడు సిట్టింగ్ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి. మేడా రఘునాథరెడ్డి అదే మండలంలోని టంగుటూరులో విద్యాభ్యాసం పూర్తిచేశారు. డిగ్రి పూర్తవ వెంటనే 20 ఏళ్ల వయస్సులోనే బెంగుళూరు కేంద్రంగా నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. 2006లో ఎం ఆర్ కే ఆర్ కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ప్రస్తుతం వ్యాపార రంగంలోనే కొనసాగుతున్నారు.



## రేషన్ సరుకుల పంపిణీలో
# విప్లవాత్మక మార్పులు

● పదేళ్ళుగా పెండింగ్లో ఉన్న ఐసిడిఎస్,ఎండియం కమీషన్ రూ.23కోట్ల 71 లక్షలు విడుదల ● కరోనా సమయంలో చనిపోయిన 53 మంది రేషన్ డీలర్లకు త్వరలో పరిహారం ● కేరళ తరహాలో త్వరలో రేషన్ డీలర్ల సంక్షేమ నిధి ఏర్పాటుకు చర్యలు ● రేషన్ డీలర్ల కమీషన్ పెంచే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది ● రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేసినా లేక అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు ● ఈ ఐదేళ్ళలో రేషన్ పంపిణీకి ప్రభుత్వం 12వేల 438 కోట్ల రూ.లు వెచ్చించింది ● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో గత పదేళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఐసిడిఎస్, ఎండియం కమీషన్ 23కోట్ల 71 లక్షల రూ.లను రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈమేరకు గురువారం వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈని. దులకు సంబంధించిన చెక్కును విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అనేక సంస్కరణలు తీసుకు రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు డోర్ డెలివరీ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 9260 మంది నిరుద్యోగులను ఎండియు ఆపరేటర్లుగా నియమించి వారికి 90 శాతం సబ్సిడీతో 9260 ఎండియు వాహనాలను సమకూర్చి వారికి నెలకు 18 వేల రూపాయలు వంతున చెల్లించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈఆపరేటర్ల ద్వారా నిత్యావసర సరుకులు కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నప్పటికీ చౌకధరల దుకాణదారుల శ్రేయస్సు దృష్ట్యా వారిపై ప్రభుత్వానికి ఉన్నటువంటి సానుకూల ధోరణి వల్ల వారిని స్టాకిస్టులుగా కొనసాగించడం జరుగుతోందని మంత్రి నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో నాణ్యతలేని రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేసే వారని కాని నేడు ఈప్రభుత్వం పూర్తి నాణ్యతతో కూడిన సరుకులను అందించడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రమంతటా సార్టెక్స్ బియ్యాన్ని పంపిణీ చేయడంతో పాటు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి కంది పప్పును పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో రాగులు ఇస్తుండగా ఉత్తరాంధ్రలో రాగి పిండిని పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. త్వరలో రాష్ట్ర మంతటా వీటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ రీసైక్లింగ్ చేసినా లేదా రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడినా అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యల తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రేషన్ సరుకుల పంపిణీకై ఈఐదేళ్ళలో ప్రభుత్వం 12వేల 438 కోట్ల రూ.లను వెచ్చించడం జరిగిందని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కేవలం 1950 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించదని మీడియాలో వచ్చిన వార్త వాస్తవం కాదని ఆయన ఖండించారు. 2012 నుండి పెండింగ్ లో వున్ ఐసిడిఎస్, ఎండియం కమీషను 25 కోట్ల రూ.లకు గాను ఇప్పటికే 2కోట్ల రూ.లు చెల్లించగా మిగతా 23 కోట్ల 71 లక్షల రూ.లను కూడా విడుదల చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల కమీషను కింద మార్చి 2022 వరుకు కిలోకి 70 పైసలు,ఏప్రిల్ 2022 నుండి కిలోకి 90 పైసలు ఇస్తుండగా మన ప్రభుత్వం కిలోకి రూపాయి వంతున ఇస్తోందని పేర్కొన్నారు. రేషన్ డీలర్లు కమీషన్ పెంచాలని విజ్ఞప్తి చేశారని పెంవుదల గురించి చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

కరోనా సమయములో చనిపోయిన 53 మంది చౌకధరల దుకాణదారులకు 50 వేల రూ.లు వంతున పరిహారంగా చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, త్వరలో ఆ పరిహారం చెల్లిండం జరుగుతుందని మంత్రి నాగేశ్వరరావు వెల్లడించారు. గతంలో చౌకధరల దుకాణ ఆథరైజేషన్ రెన్యువల్ కై సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి స్వయంగా వెళ్ళి ఈప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి వచ్చేదని ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకై ఇకపై ఆన్లైన్ ద్వారా చేసే విధముగా సంబంధిత సచివాలయంలో ఎపి సేవా పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించడమైనదని స్పష్టం చేశారు. చౌకధరల దుకాణ ఆథరైజేషన్ రెన్యువల్ పత్రమును కూడా సంబంధిత సచివాలయం నుండే పొందవచ్చని చెప్పారు. రేషన్ డీలర్ల శ్రేయస్సును సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేరళ రాష్ట్రం తరహాలో చౌకధరల దుకాణ డీలర్ల సంక్షేమ నిధి ఏర్పాటుకై కమిటిని ఏర్పాటు చేశామని మంత్రి వివరించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే డీలర్లతో కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ప్రతి డీలర్ నుండి ఏడాదికి 1000



రూపాయలు సంక్షేమ నిధి కోసం సేకరించాలని నిర్ణయించడమైనదని తెలిపారు. ఇందుకుగాను రేషన్ డీలర్ల సంఘం నుంచి ఆమోదం వచ్చిన తరువాత తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2021 లో రేషన్ డీలర్ల నుండి తీసుకొన్నఖాళీ గోనె సంచులు ఒక్కింటికి రూ. 20 ఇచ్చే అంశం ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ఉన్నందున కోర్టు ఆదేశాల అనంతరం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగు తుందని మంత్రి పేర్కొన్నారు. డీలర్లకు సంబంధించిన ఇతర సమస్యలపై కూడా ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రేషన్ డీలర్లందరూ భవిష్యత్తులో కూడా వారు అందిస్తున్న సహకారాన్ని కొనసాగించాలని తద్వారా దేశంలో మన రాష్ట్రం ప్రజా పంపిణీ వ్యవస్థ అగ్రస్థానంలో ఉండేలా సహకరించాలని మంత్రి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ ఎండి వీరపాండ్యన్,ఆసంస్థ డైరెక్టర్ సునీత, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.





## సినిమా కోసం
# సభను వాయిదా వేయడమా?

● ఉభయసభలకు వెళ్లేముందు ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ● రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వ రూపంలో పట్టిన శని, దరిద్రం నేటితో వదిలిపోతోంది ● ఐదేళ్లుగా ఇష్టానుసారం సాగించిన ప్రజావ్యతిరేక పాలన పరిసమాప్తి కానుందన్న అచ్చెన్నాయుడు ● యాత్ర-2 సినిమా కోసం శాసనసభను వాయిదా వేయించడం జగన్ రెడ్డికే చెల్లింది టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : చివరి అసెంబ్లీ సమావేశాలను, బడ్జెట్ తతంగాన్ని వైసీపీప్రభుత్వం అపహాస్యం చేసింది. ఉదయం టీడీపీ చేసిన నిరసనలో ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు పట్టాము. శాసనసభ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. కానీ 9.15 ని.ల వరకు సభలో కోరం లేకపోవడంతో సభను వాయిదా వేశారు. నేడు యాత్ర–2 సినిమా విడుదల అవుతోందని చెప్పి జగన్ రెడ్డి కోరిక మేరకు స్పీకర్ సభను వాయిదా వేశారు. తిరిగి 11గంటలవరకు సభను సమావేశపరచ లేదు. అందుకే టీడీపీ శాసనసభా పక్షం ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ, సభ్యులందరం బయటకు రావడం జరిగిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలన్నీ రాష్ట్ర వినాశనానికే దారి తీశాయన్నారు. చట్టసభల్లో చేసే చట్టాలు, రాష్ట్రాభివృద్ధికి, ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఉండా లి కానీ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వైసీపీప్రభుత్వం చేసిన చట్టాలన్నీ రాష్ట్ర వినా శనానికే దారి తీశాయన్నారు. పేదల బతుకులు బాగు చేయడం గురించి, సామాన్య ప్రజల జీవన స్థితిగతుల గురించి, మహిళలు, యువత, రైతుల సంక్షేమం గురించి ఒక్క చట్టం కూడా తీసుకురాలేదన్నారు . అందుకే బడ్జెట్ సమావేశాల చివరి రోజున ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చీకటి జీవోల ప్రతులను దహనం చేశామని అచ్చెన్నాయుడు తెలిపారు.

**శాసనసభ సాక్షిగా జగన్ సర్కార్ తీసుకొచ్చిన చీకటి జీవోల ప్రతుల్ని దహనం చేశాం : నిమ్మల రామానాయుడు (టీడీపీ శాసనసభ్యులు)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ, విభజనానంతర రాష్ట్రంలోకానీ శాసనసభ జరిగిన తీరు ఒకెత్తు అయితే, 4 ఏళ్ల 10నెలల జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో జరిగింది ఒక ఎత్తు. జగన్ రెడ్డి పాలనలో శాసనసభ నిర్వహించిన రోజులన్నీ బ్లాక్ డేస్ అనే చెప్పాలి. నిండు సభ సాక్షిగా వైసీపీ సభ్యులతో, ప్రతిపక్షసభ్యులపై దాడులు చేయించింది ఈ సభలోనే. వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులు బూతులతో ప్రతిపక్ష సభ్యులపై విరుచుకుపడింది ఈ సభలోనే. ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి, ప్రతి పక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిన తరుణంలో ప్రతిపక్షసభ్యులు నోరెత్త కుండా వారి గొంతులు నొక్కేసింది ఈ సభలోనే. మహిళల ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కించపరిచేలా జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ శాసనసభను కౌరవసభగా మార్చింది. ఇలాంటి అనేక దుశ్చర్యలకు, ప్రజాస్వామ్య హనన చర్యలకు వేదికగా నిలిచిన ఈ సభలో చేసిన అనేక ప్రజా వ్యతిరేక చట్టాలకు సంబంధించిన జీవోలను తగలబెట్టాం. జీవో నెం : 2430 (మీడియాస్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తూ తీసుకొచ్చిన జీవో), జీవో నెం : 217 (మత్స్యకారుల గొంతులు కోస్తూ తీసుకొచ్చిన జీవో), జీవో నెం : 159 (రాజధాని అమరావతిని విచ్ఛిన్నం చేస్తూ మూడు రాజధానుల పేరుతో తీసుకొచ్చిన జీవో), జీవో నెం : 98 (చంద్రన్న పెళ్లికానుక, చంద్రన్న బీమా పథకాల రద్దు జీవో). జీవో నెం : 99 (చంద్రబాబు రైతుల్ని ఆదుకోవడానికి తీసుకొచ్చిన రైతు రుణమాఫీని రద్దుచేస్తూ ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో), జీవో నెం : 96 అన్నం పెట్టే అన్నదాతలను కులం, మతాల వారీగా వర్గీకరించి, కౌలు రైతుల నోట్లో మట్టికొట్టిన వైసీపీప్రభుత్వ జీవో), జీవో నెం : 22 (అన్నదాతలకు గతప్రభుత్వాలు అందించిన ఉచిత విద్యుత్ కు మంగళం పాడుతూ జగన్ రెడ్డి సర్కార్ రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తూ తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన జీవో), ఇలాంటి చీకటి జీవోలను ఈ ఐదేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం 240కు పైగా తీసుకొచ్చిందని రామానాయుడు స్పష్టం చేశారు.

# ప్రతిపక్ష సభ్యులకు సమాన అవకాశాలు కల్పించా

● అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిసారి నిష్పక్షపాతంగా వ్యవహరించానన్న స్పీకర్ ● అనేక ముఖ్యమైన బిల్లులకు సభ ఆమోదం ● విపక్ష సభ్యుల అనుచిత ప్రవర్తనకు నేను బాధితుడిగా మారా ● స్పీకర్ ఛాంబర్ వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేసిన టీడీపీ సభ్యులు ● టీడీపీ సభ్యుల తీరుపై మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సీరియస్ ● టీడీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన స్పీకర్ తమ్మినేని

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిసారి నిష్పక్షపాతంగా వ్యవహరించానని, విపక్ష సభ్యులకు కూడా తాను సమాన అవకాశాలు కల్పించానని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తాను సభాపతిగా వ్యవహరించిన సమయంలో అనేక ముఖ్యమైన బిల్లులు సభ ఆమోదం పొందాయని ఆయన ప్రస్తావించారు. ప్రశ్నోత్తరాలకు సమయం ఇచ్చానని, సభలో జవాబుదారీగా వ్యవహరించానని స్పీకర్ పేర్కొన్నారు. సభ గౌరవ మర్యాదలు పరిరక్షించేలా ప్రతి సభ్యుడూ నడుచుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో ప్రతిపక్ష సభ్యులు తనను ఇబ్బందికి గురిచేశారని సీతారాం అన్నారు. విపక్ష సభ్యుల అనుచిత ప్రవర్తనకు తాను బాధితుడిగా మారానని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు తమ ప్రవర్తనతో శాసనసభ స్థాయిని తగ్గించారని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల విమర్శలను తాను ఓపికగా భరించానని, వారి ప్రవర్తన తనను భాదించిందని ఆయన చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 3 రోజులపాటు జరిగిన బడ్జెట్ సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడిన నేపథ్యంలో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. శ్రీకాకుళం నుంచి శాసనసభ స్పీకర్గా పనిచేసిన నాలుగవ వ్యక్తిగా తనకు అదృష్టం దక్కిందని గుర్తుచేసుకున్నారు. కాగా ఏపీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇక ఈ బడ్జెట సెషన్లో 9 కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. గురువారంతో సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి.

మేనిఫెస్టోలో చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చాం: అసెంబ్లీలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారు. మేం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చాం. హామీలు నెరవేర్చని చంద్రబాబును వామపక్షాలు ఎందుకు ప్రశ్నించలేదు. నిరుద్యోగ భృతిపై చేతులెత్తేసిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదు?. మేం చేసిన అప్పులతో సంక్షేమ పథకాలు అందించాం. గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎక్కడికి పోయాయి. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఏ మంచిపనైనా జరిగిందా?. అప్పులపై టీడీపీ గోబెల్స్ ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పోలిస్తే మేం చేసింది తక్కువే.

మాది సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్సీ రవీంద్రబాబు.. ప్రతీ సంక్షేమ పథకం ప్రజల మేలు కోసమే అమలు చేశాం: మా ప్రభుత్వానికి పబ్లిసిటీ ముఖ్యం కాదు. ప్రజలకి మేలు జరగడం ముఖ్యం. రాష్ట్రానికి కోవిడ్ సమయంలో రావాల్సిన ఆదాయం రాలేదు రెండేళ్ల కోవిడ్ సమయంలో రెండు లక్షల కోట్ల రూపాయిల ఆదాయం తగ్గిపోయింది. గడిచిన నాలుగన్నరేళ్ల పాలనలో 4.60 లక్షల కోట్లు ప్రజలకి నేరుగా అందించాం. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల ఖాతాలలోకి నిధులు జమ చేశాం. మా ప్రభుత్వం వైద్యం, విద్య, వ్యవసాయ రంగాలకి అధిక ప్రాధాన్యతనిచ్చింది. ప్రతీజిల్లాకి ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నాం. మన రాష్ట్రంలో మెడికల్



కళాశాలలు లేకే ఉక్రెయిన్ లాంటి సుదూర దేశాలకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్ధిక ఇబ్బందులు ఉన్నటికీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగలేదన్నారు. కాగా శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు ముందు వ్యక్తిగతంగా వంశీకృష్ణ యాదవ్ హాజరయ్యారు. న్యాయవాదులతో కలిసి చైర్మన్ ముందు హాజరయ్యారు.

మూడు బిల్లులకి శాసనమండలి ఆమోదం: ఆర్జీయూకేటీ విశ్వ విద్యాలయ సవరణ బిల్లు, ఏపీ అసైన్ భూముల సవరణ బిల్లు, ప్రభుత్వ సేవలలో నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు, వేతనవ్యవస్థ హేతుబద్ధీకరణ సవరణ బిల్లులకి శాసన మండలి ఆమోదం తెలిపింది.

## ఐదేళ్లలో ఒక్కసారి కూడా చట్ట సభల్ని సమర్థవంతంగా నిర్వహించలేకపోయారు

● టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాజంనేయస్వామి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఐదు కోట్లమంది ప్రజలకు దేవాలయం లాంటి చట్టసభలను సీఎం జగన్ రెడ్డి వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు అగౌరవపరిచారని టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఐదేళ్ల పాటు నిర్వహించిన 15 వ శాసనసభ, మండలి సమావేశాలు సజావుగా, సమర్ధవంగా నిర్వహించలేకపోయారని మొదటి అసెంబ్లీ సమావేశాల నుంచి నేడు ముగిసిన చివరి సమావేశాల వరకు శాసనసభలో అనేక చీకటి అంశాలు చోటు చేసుకున్నాయన్నారు. గవర్నర్ ప్రసంగం ఆలస్యంగా ప్రారంభం అయింది. శాసనసభలో చేసిన చట్టాలు అమలు కాలేదు. శాసనసభ స్పీకర్ ప్రతిపక్ష సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగించారు. వైసీపీ సభ్యులు సభలో లేని ఉన్నతమైన మహిళల గురించి అసభ్యంగా మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రిని అవమానించారు. ప్రతిపక్ష సభ్యులకు మైక్ ఇవ్వలేదు. ప్రతిపక్ష సభ్యులపై సభలోనే దాడులు చేశారు. కోరం లేక సభను సమయానికి ప్రారంభించలేదు. కౌరవ సభను గౌరవ సభగా మార్చి వచ్చే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తాం. ప్రజారంజక పాలన అందిస్తామని టీడీపీ శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

## టీడీపీకి 17 లోక్సభ సీట్లు : ఇండియా టుడే సర్వే

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో తెలుగుదేశం పార్టీ సత్తా చాటబోతోంది. 17 లోక్సభ స్థానాల్లో విజయ దుందుభి మోగించబోతోందని ఇండియా టుడే అంచనా వేసింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి గట్టి షాక్ తగలబోతోంది. ఆంధ్రప్రదేశ్లోని 25 లోక్సభ స్థానాల్లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తెలుగుదేశం పార్టీ 17 లోక్సభ స్థానాలు గెలుచుకోబోతోంది. వైసీపీ 8 స్థానాలకు పరిమితం కానుంది. మూడ్ ఆఫ్ ది నేషన్ పేరిట ఇండియాటుడే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వే ఫలితాలను గురువారం వెల్లడించింది. 2023 డిసెంబర్ 15 నుంచి జనవరి 28 వరకు సర్వే నిర్వహించినట్లు తెలిపింది. 2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించిన వైసీపీ 22 లోక్సభ స్థానాలనూ గెలుచుకుంది. టీడీపీ 3 స్థానాలకే పరిమితమైంది. ఈసారి ఎన్నికల్లో ఫలితాలు తారుమారు కానున్నాయని ఇండియా టుడే సర్వే అంచనా వేసింది. 45 శాతం ఓటింగ్తో తెలుగుదేశం పార్టీ 17 లోక్సభ స్థానాలను గెలుచుకోబోతోందని పేర్కొంది. వైసీపీ 41 శాతం ఓటింగ్తో 8 స్థానాలకు పరిమితం కానుందని తెలిపింది. ఇక తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఈసారి 10 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని ఇండియా టుడే సర్వే పేర్కొంది. 17 లోక్సభ స్థానాలకు గానూ బీజేపీకి 3, భారాసకు 3, మజ్లిస్ 1 సీటు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. గత ఎన్నికల్లో భారాసకు 9, బీజేపీకి 4, కాంగ్రెస్కు 3, మజ్లిస్ ఒక సీటు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ లోక్సభలోనూ అదే ఒరవడిని కొనసాగిస్తూ ఏడు స్థానాలు పెంచుకోనుందని సర్వే అంచనా వేసింది. భారాసకు భారీగా సీట్లు తగ్గనున్నట్లు తెలిపింది. బీజేపీ ఒక ఎంపీ సీటు కోల్పోనుందని తెలిపింది.

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భూములు పరిశీలించి నివేదికివ్వండి**

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు స్థలాల కేటాయింపునకు అనువైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులను ఆదేశించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించి భూసేకరణకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు గురువారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, సమాచార శాఖ అధికారులతో గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

# ఇది దగా డీఎస్సీ
## ఎన్నికల స్టంట్ మాత్రమే

● కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే ఏపీకి ప్రత్యేక హెూదా తీసుకువస్తానని మాటిస్తున్నా ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ● తెనాలి నియోజక వర్గం కొలకలూరులో 'రాజన్న రచ్చబండ' కార్యక్రమం



తెనాలి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజల పొలాలు, స్థలాలను వైసీపీ ప్రభుత్వం కబ్జా చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం తెనాలి నియోజక వర్గం కొలకలూరులో 'రాజన్న రచ్చబండ' కార్యక్రమం నిర్వహించారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. రచ్చబండ కార్యక్రమంలో ప్రజలంతా తమ సమస్యలను ఏకరవు పెడుతూ కంటతడి పెట్టడం కలచివేసిందని షర్మిల పేర్కొన్నారు. జగనన్న ఏమో తమ పాలన అద్భుతం అంటున్నారు.

ప్రజలేమో అధ్వానం అంటున్నారు. పింఛను రావడంలేదని, ఇళ్లు లేవని బాధపడుతున్నారు. ఉపాధి దొరకడం లేదని చెబుతున్నారు. యువతకు ఉద్యోగాలు లేవంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేదలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు కూడా లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు ప్రజలే గట్టి బుద్ధి చెబుతారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే ఏపీకి ప్రత్యేక హోదా తీసుకువస్తానని మాటిస్తున్నా. గత రెండు ప్రభుత్వాలు సృష్టించిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాం అంటూ షర్మిల ట్వీట్ చేశారు. వైసీపీ ప్రభుత్వం కబ్జా చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇలాంటి పాలన అవసరమో లేదో ప్రజలు ఆలోచించాలన్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం కొలకలూరులో ఆమె పర్యటించారు. సంక్షేమం పేరిట ఒక చేత్తో మట్టిచెంబు ఇచ్చి ఇంకో చేత్తో వెండి చెంబు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో మద్యం వల్ల చనిపోయే వారు ఎక్కువ. ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు..

మాట తప్పారు. మెగా డీఎస్సీ కాదు..దగా డీఎస్సీ.. ఇది ఎన్నికల స్టంట్ మాత్రమే. ఉద్యోగాలు లేక యువత రాష్ట్రం వదిలిపోతున్నారు. పేదలకు 25 లక్షల ఇళ్లు కట్టిస్తానన్న జగన్.. ఒక్క ఇల్లు అయినా కట్టారా? రానున్న ఎన్నికల్లో రాష్ట్రం, మీ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించి ఓటెయ్యండి. చెత్త ఆలోచన ఉన్న ప్రభుత్వం పోతేనే రాష్ట్రం బాగుపడుతుంది. ఏపీకి కాంగ్రెస్ మాత్రమే ప్రత్యేక హోదా ఇస్తుంది. రాహుల్గాంధీ మొదటి సంతకం దానిపైనే అని షర్మిల చెప్పారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణకు ఢిల్లీలో గళమెత్తిన జేడీ





విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విశాఖ ఉక్కు పరిరక్షణకు ఢిల్లీలో జైభారత్ నేషనల్ పార్టీ గళమెత్తింది. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసింది. ఈ విషయాన్నిజేడీ లక్ష్మీ నారాయణ గురువారం మీడియాకు తెలియజేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, స్టీల్ ప్లాంట్ కు సొంత గనులను కేటాయించాలని పోరాట కమిటీ ప్రధాని మోడీని కోరింది. ఆర్.ఐ.ఎన్.ఎల్. ని సెయిల్ తో తిరిగి అనుసంధానించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఆర్.ఐ.ఎన్.ఎల్. గనులు కేటాయించాలని డిమాండు చేసింది. రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ని వ్యూహాత్మకంగా అమ్మేయాలని ఎకనమిక్ ఎఫైర్స్ కేబినెట్ కమిటీ 2021, జనవరి 27న తీసుకున్న నిర్ణయాన్నివిశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని, ఉక్కు ఉద్యమంలో 32 మంది ప్రాణ త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం 66 గ్రామాలకు చెందిన 16,500 మంది రైతులు 20 వేల ఎకరాల పంట పొలాలను అందించారని తెలిపారు. అప్పట్లో కేంద్రం కేవలం 5 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టిందని, ఇవుడు విశాఖ ప్లాంట్ విలువ 3 లక్షల కోట్లకు పైగా ఉందని వివరించారు. మొదట్లో 3.2 ఎం.పి.టి.ఎ. ఉత్పత్తితో ఆరంభమై, ఇవుడు 7.3 ఎం.పి.టి.ఎ.కి స్థాయి ఎదిగిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ 55 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే డివిడెండ్లు, ట్యాక్స్ ల రూపంలో ఆర్.ఐ.ఎన్.ఎల్ కు అందించిందన్నారు. దేశంలోని అన్ని ఉక్కు కర్మాగారాలకు కేపిటేటివ్ మైన్స్ ఉన్నా, సెయిల్ కి మాత్రం ఆ సౌలభ్యం లేకపోవడంతో విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడకు దెబ్బతగులుతోందన్నారు.



# నాలుగు పార్టీలు రెండు కుటుంబాలు

## ప్రాంతీయ పార్టీలకూ, జాతీయ పార్టీలకు వారసులే అధినేతలు

## ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉన్నా అన్ని పార్టీల రాజకీయం ఆ నలుగురు మధ్యే



**ఆంధ్రప్రదేశ్‌లో పేరుకి ఎన్ని పార్టీలు ఉన్నా.. పెత్తనమంతా రెండు కుటుంబాలదే నడుస్తుండటం విశేషంగానే చెప్పుకోవాలి. ఏపీ పాలిటిక్స్ ఇంత కాలం వైసీపీ వర్సెస్ టీడీపీ, జనసేన అన్నట్లు కనిపించాయి.. ఇప్పటికీ ప్రధాన పోటీ ఆ పార్టీల మధ్యే కనిపిస్తున్నా.. కాంగ్రెస్ కూడా రేసులోకి వచ్చి పరిగెత్తే ప్రయత్నం చేస్తోంది. ఇక రాష్ట్రంలో ఉండీ లేనట్లు ఉన్న బీజేపీ ఉనికి చాటుకోవడానికే ఆపసోపాలు పడుతోంది.. ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉన్నా అన్ని పార్టీల రాజకీయం రెండు కుటుంబాల చుట్టే తిరుగుతుండటం ఆసక్తి రేపుతోంది . నీ మిగిలిన నాలుగు పార్టీలు.అందులో రెండు నేషనల్..రెండు ప్రాంతీయ పార్టీల అధ్యక్ష పదవులు రెండు కుటుంబాల చేతుల్లోనే ఉండడం 2024 ఏపీ ఎన్నికల్లో ఒక విశేషం గా చెప్పుకోవచ్చు.. మరిన్ని వివరాలలోకి వెళితే**

### వైఎస్సార్ కాంగ్రెస్- ఏపీ సీఎం జగన్.

తండ్రి వైఎస్ రాజకీయ వారసుడ్ని తానే అంటూ.. కాంగ్రెస్ హై కమాండ్ ను ధిక్కరించి మరీ సొంత పార్టీతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఏపీ సీఎం జగన్.. 151 అసెంబ్లీ సీట్లతో తిరుగులేని మెజార్టీ తో 2019 ఎన్నికల్లో గెలిచి సీఎం అయిపోయారు. ఇప్పుడు వై నాట్ 175 అంటూ మరోసారి ఏపీ లో పవర్ లోకి రావడానికి సర్వ శక్తులూ ఒడ్డుతున్నారు.

ఏపీ రాజకీయాల్లో ఏముంది అంటే..నాలుగు ప్రధాన పార్టీలు రెండు కుటుంబాలు అంతకు మించి ఏమి కనిపించదు.అక్కడ వాళ్ళే ఉంటారు. ఇక్కడ వాళ్లే ఉంటారు. మొత్తం మీద చూస్తే ఏపీలో రెండు రాజకీయ పార్టీలను వైఎస్సార్ వారసులు నడుపుతుంటే, మరో రెండు పార్టీలను ఎన్టీఆర్ కుటుంబీకులు నడుపుతున్నారు. రాష్ట్రంలో మిగిలిన రాజకీయ పార్టీల బలాబలాలు ఎలా ఉన్న రాజకీయాలు మాత్రం రెండు కుటుంబాల నడుమే సాగుతున్నాయి. వాళ్లలో వాళ్లే విమర్శించుకోవడం, ఒకరిపై ఒకరు పోరాటాలు చేయడం, అంతిమంగా అధికారాన్ని నిలబెట్టుకోవడం తప్ప జనాలకు అంతిమంగా ఒరిగే ప్రయోజనం ఏమిటి, సాధారణ ప్రజల పాత్ర ఏమిటనేది మాత్రం అంతు చిక్కదు. ఎన్నికల్లో ఓట్లకు మాత్రమే ప్రజలు పరిమితం అయ్యే రాజకీయం ఏపీలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మొత్తమ్మీద మునుపెన్నడూ లేని విధంగా ఏపీలో ఫ్యామిలీ పాలిటిక్స్ అలా నడిచిపోతున్నాయిప్పుడు.

ఆంధ్ర ప్రదేశ్ ఎలక్షన్స్ దగ్గర పడుతున్న తరుణంలో.. రాజీకీయమంతా రెండు కుటుంబాల కనుసన్నల్లోనే నడుస్తోంది. ఏపీలో రాజకీయాల్ని కుటుంబ పార్టీలనే అవకాశాలున్నా ప్రధాన జాతీయ పార్టీలు ప్రాభవాన్ని కోల్పోయాయి. అధికార పార్టీ కుటుంబ సభ్యులే ప్రతిపక్షంలోను ఉంటారు. ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న వాళ్లు కూడా ఒకే కుటుంబానికి చెందిన వాళ్లే ఉంటారు. వీటి గురించి ఇంతకు మించి చెప్పుకోడానికి కూడా ఏమి లేదు. వేర్వేరు పార్టీల్లో ఒకే కుటుంబంలో వారు ఉ ఒడటంతో గతంలో కూడా ఉన్నా ఇప్పుడు అన్ని ప్రధాన పార్టీలను అయా కుటుంబాలే నడిపించే స్థాయికి ఏపీ రాజకీయం చేరింది. రాజకీయంగా ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నా అందులో చిత్తశుద్ధి ఎంతనేది అందరిలోను సందేహమే.

రానున్న ఎన్నికల్లో ప్రధాన పోటీ వైసీపీ, టీడీపీల మధ్య కనిపిస్తోంది .. టీడీపీకి జనసేనతో పొత్తు కుదరడంతో విజయంపై ధీమాగా ఉంది.. ఇక రాష్ట్ర విభజన దెబ్బతో ఏపీలో కుదేలైన కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ రేసులో స్పీడీ పెంచే ప్రయత్నాల్లో ఉంది. మరోవైపు ఏపీలో ఒంటరిగా పోటీ చేస్తే ఒక్కశాతం ఓట్లు కూడా దక్కించుకోలేని బీజేపీ హడావుడి గట్టిగానే కనిపిస్తోంది. ఇప్పుడా రెండు జాతీయ పార్టీలు.. రెండు ప్రాంతీయ పార్టీల పగ్గాలు రెండు కుటుంబాల చేతిలోనే ఉండడం..

### తెలుగుదేశం - చంద్రబాబు నాయుడు

ఇక తెలుగుదేశం పార్టీకి నాలుగు దశాబ్దాల చరిత్ర ఉంది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆ పార్టీని చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారు. టీడీపీ.. పార్టీ పని అయిపోయింది అనుకున్న ప్రతిసారి.. టీడీపీ తిరిగి లెగుస్తుందంటే అది నమ్మకమైన పసుపు సైనికులు, చంద్రబాబు రాజకీయ వ్యూహాల వల్లే అంటారు ఎనలిస్టులు.. మూడు విడతల్లో దాదాపు 14ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఎన్టీఆర్ నుంచి పార్టీ పగ్గాలు దక్కించుకున్న చంద్రబాబుకు ఇప్పుడు టీడీపీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తీసుకు రావాలని శ్రమిస్తున్నారు. పైబడ్డ వయస్సులో ఇప్పటికీ ఆయనపైనే తెలుగు తమ్ముళ్లు నమ్మకాలు పెట్టుకున్నారు. 70ఏళ్ల పైబడ్డ వయస్సులో ఇప్పటికీ ఆయన పైనే తెలుగు తమ్ముళ్లు నమ్మకాలు పెట్టుకున్నారు. స్కిల్ స్కాం లో రిమాండ్ కు వెళ్లి వచ్చిన చంద్రబాబు ప్రజల్లో వచ్చిన సానుభూతి నీ ఓట్ల రూపంలో మార్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. కుమారుడు లోకేష్ ఒక ప్రక్క అండగా ఉండగా. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోవైపు నమ్మకమైన తోడుగా ఉన్నారు.

## కాంగ్రెస్‌లో షర్మిల



ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో ట్రెండింగ్ అవుతున్న పేరు వైఎస్ షర్మిల.. 2019 వరకు వైసీపీతో కలిసి సాగిన షర్మిల రెండేళ్ల క్రితం సొంతంగా తెలంగాణ పార్టీని స్థాపించి కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఏపీ పాలిటిక్స్‌లో ఎంట్రీ ఇచ్చి.. కాంగ్రెస్‌లో చేరిన రోజుల వ్యవధిలో పీసీసీ అధ్యక్షురాలైన ఆమె.. పగ్గాల చేపట్టి నాటి నుంచి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్‌కి ఊపిరి పోయ్యాలన్నా.. గత వైభవం దిశగా పార్టీని నడపాలన్నా అది షర్మిల వల్లే సాధ్యం అన్న కాంగ్రెస్ హై కమాండ్ నమ్మకాన్ని నిజం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తున్నారు. వైఎస్ కుమార్తెగా వైఎస్ షర్మిలారెడ్డికి ప్రజల్లో మంచి ఆదరణేలభిస్తోంది. అన్నతో సమరానికి సై అంటున్నారు. అన్నా చెల్లెళ్లు చెరో పార్టీని నడిపిస్తున్నారు. జగన్ వైసీపీలో ఉంటే షర్మిల ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు భుజానికి ఎత్తుకున్నారు. ఏపీ రాష్ట్ర విభజన తర్వాత 10యేళ్ళుగా స్థబ్దుగా ఉంది కాంగ్రెస్. గతంలో ఉన్న ఓటు బ్యాంక్ ను మళ్ళీ హస్తం పార్టీలోకి తీసుకురావాల్నది షర్మిల ఆలోచన.

షర్మిల ఎంట్రీతో ఇప్పటికే ఆమె అన్న జగన్ పార్టీ నుంచి మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే వచ్చి కాంగ్రెస్‌లో చేరారు.. టికెట్ల విషయంలో జగన్ నిర్ణయాలతో అసంతృప్తితో ఉన్న పలువురు వైసీపీ నేతలకు కూడా షర్మిల ఆశాదీపంలా కనిపిస్తున్నారంట .. ఆ క్రమంలో బలమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైఎస్ అభిమానులు ఇప్పటికే ఆమెతో టచ్‌లోకి వచ్చారంటున్నారు.

## బిజేపీలో పురందేశ్వరి



స్వయానా చంద్రబాబుకు వదిన అయిన పురందేశ్వరి..ఎన్టీఆర్ మరో వారసురాలు పురంధేశ్వరి బీజేపీకి అధ్యక్షురాలు. ఏపీలో బలపడాలని అనుకుంటున్న జాతీయ పార్టీకి బీజేపీకి కూడా ఎన్టీఆర్ కుటుంబమే పెద్దదిక్కు అయింది. గతంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు పురంధేశ్వరి. ఇప్పుడు కమలం పార్టీని గ్రౌండ్ లెవల్ కు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీలో మరో ప్రధాన ప్రతిపక్షం బీజేపీ అధ్యక్ష బాధ్యతల్ని కొద్ది నెలల క్రితం చేపట్టారు. రాష్ట్రమంతటా పర్యటనలతో బీజేపీలో కొత్త ఉత్సాహం తీసుకొచ్చేందుకు పురందేశ్వరి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏపీలో ఎలాగైనా సొంతంగా బలపడాలన్న బీజేపీ ఆశలు నెరవేరే పరిస్థితి కనిపించదు. ఏరి కోరి తెచ్చుకున్న నాయకులు పార్టీ బలోపేతానికి ఏమాత్రం ఉపయోగ పడకపోవడంతో.. పురంధేశ్వరికి పార్టీ పగ్గాలు అప్పగించారు . ఎన్టీఆర్ మరో వారసురాలు పురంధేశ్వరి బీజేపీకి అధ్యక్షురాలు. ఏపీలో బలపడాలని అనుకుంటున్న జాతీయ పార్టీకి బీజేపీకి కూడా ఎన్టీఆర్ కుటుంబమే పెద్దదిక్కు అయింది. గతంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు పురంధేశ్వరి. ఇప్పుడు కమలం పార్టీని గ్రౌండ్ లెవల్ కు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. టీకాషాయపెద్దలు.. దానికి తగ్గట్టు గానే ఆమె రాష్ట్రం మొత్తం తిరుగుతూ బీజీపీనీ క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ బిడ్డగా రాజకీయాల్లోకి వచ్చి.. పెంచుకున్న అనుభవంతో ఆ మాజీ కేంద్రమంత్రి బీజేపీలో జవసత్వాలు నింపడానికి ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ బీజేపీ, టీడీపీ, జనసేన ల మధ్య ఎన్నికల పొత్తు కుదిరితే కీలకపాత్ర పోషించనున్నారు.



## కోహ్లి నిర్ణయం... భారత్‌కు కోలుకోలేని దెబ్బ : ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు

స్టార్ క్రికెటర్ను విరాట్ కోహ్లిని భారత్ అభిమానులే కాదు, ఇంగ్లండ్ ఫ్యాన్స్, మాజీ క్రికెటర్లు కూడా చాలా మిస్ అవుతున్నారు. వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టులకు దూరమైన కోహ్లి మూడు, నాలుగు టెస్టులకు కూడా దూరమవుతున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. అంతేగాక చివరి టెస్టుకు కూడా అతడు అందుబాటులో ఉండడని కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ కోహ్లి గురించి మాట్లాడాడు. విరాట్ కోహ్లి జట్టుకు దూరమవ్వడం టీమిండియాకు తీరని లోటు అని నాజర్ అభిప్రాయపడ్డాడు. కానీ కుటుంబానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం సరైనదేనని పేర్కొన్నాడు. "అత్యుత్తమ బ్యాటర్లలో విరాట్ కోహ్లి ఒకరు. ఏ సిరీస్ అయినా, ఏ జట్టే అయినా అతడు లేకపోతే తీరని లోటే. క్రికెట్ కూడా కోహ్లి గురించి ఆలోచించాలి. గత 15 ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నాడు. కాస్త విరామం తీసుకుని కుటుంబంతో గడపాలనుకుంటే తప్పేమి లేదు. కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి" "ఈ నిర్ణయం భారత్కు పెద్ద ఎదురు దెబ్బ. అయితే టీమిండియాలో యువ బ్యాటర్లు ఉన్నారు. గత కొంతకాలంగా కేఎల్ రాహుల్ కూడా అన్నిఫార్మాట్లలో గొప్పగా ఆడుతున్నాడు. రాహుల్ తిరిగొస్తాడని భావిస్తున్నా. కానీ టెస్టు సిరీస్లో కోహ్లి అండర్సన్ మధ్య సాగే ఆసక్తికరమైన పోటీనీ మనం మిస్ అవుతాం" అని నాజర్ హుస్సేన్ పేర్కొన్నాడు. తొలి టెస్టులో గాయపడిన కేఎల్ రాహుల్ వైజాగ్ టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే.ఇంగ్లండ్తో టెస్టు సిరీస్ కోసం కోహ్లి హైదరాబాద్కు వచ్చి జట్టుతో చేరాడు. కానీ అదే రోజు రాత్రి వ్యక్తిగత కారణాలతో తిరిగి ఇంటికి పయనమయ్యాడు. కోహ్లి గైర్హాజరీకి స్పష్టమైన కారణం తెలియనప్పటికీ తన భార్య అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో దూరమయ్యాడనే కథనాలు వస్తున్నాయి.

# ఈ తరం క్రికెటర్లలో
# ఆ ఇద్దరు అత్యుత్తమం





టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ తరం ఆటగాళ్లలో ఈ ఇద్దరూ అత్యుత్తమ బ్యాటర్లని కొనియాడాడు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియజేస్తాయని చెప్పాడు. భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట సిరీస్లో తొలి రెండు మ్యాచ్లకు విరాట్ కోహ్లీ దూరమయ్యాడు.

తొలి టెస్టో ఇంగ్లండ్ విజయం సాధించగా.. రెండో టెస్టో భారత్ గెలిచింది. మూడో టెస్ట్ ఫిబ్రవరి 15 నుంచి రాజ్కోట్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో ఓ స్పోర్ట్స్ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోరూట్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

'టెస్ట్ సిరీస్లో భారత్ కూడా దూకుడుగా ఆడుతోంది. విరాట్ కోహ్లీ జట్టులో లేకపోయినా టీమిండియా బలంగానే ఉంది. ఈ తరం క్రికెటర్లలో కోహ్లీ, రోహిత్ అత్యుత్తమ ప్లేయర్లు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియజేస్తాయి. సీనియర్ ఆటగాళ్లు అయిన ఈ ఇద్దరూ మిగతా ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తారు.

వారు భారీ స్కోర్లు చేయకుండా ఆపేందుకు వ్యూహాలు రచిస్తాం. త్వరగా ఔట్ చేయగలిగితే దాదాపు మ్యాచ్పై పట్టు సాధించవచ్చు. వారు ఒక్కసారి క్రీజులో కుదురుకుంటే ఆపడం చాలా కష్టం.'అని జోరూట్ చెప్పుకొచ్చాడు. ఇక మూడో టెస్టో పాటు నాలుగో టెస్టు కూడా విరాట్ కోహ్లీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది.

తన సతీమణి, బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మనివ్వనున్న నేపథ్యంలో తొలి రెండు టెస్టుకు కోహ్లీ దూరంగా ఉన్నాడు. ప్రసవ సమయంలో ఆమె పక్కన ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నాడు. బీసీసీఐ అనుమతితోనే ఇంగ్లండ్తో మ్యాచ్లకు దూరంగా ఉన్నాడు. అలాగే తన రెండో బిడ్డకు సంబంధించిన విషయాలను కోహ్లీ గోప్యంగా ఉంచాడు.

ఎక్కడా కూడా ఈ విషయాన్ని ప్రకటించలేదు. అంతేకాకుండా అనుష్క శర్మ గర్భవతి అనే విషయం తెలియకుండా ఈ జోడీ చాలా జాగ్రత్తలు తీసుకుంది. కోహ్లీ రెండోసారి తండ్రి కాబోతున్నాడనే విషయాన్ని అతని సన్నిహితుడు, సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ అభిమానులకు తెలిపాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా ఈ విషయాన్ని పంచుకున్నాడు.

అనుష్క శర్మ ప్రసవం పూర్తి కాకపోవడంతో కోహ్లీ తన లీవ్ను పొడిగించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను ఇంగ్లండ్తో మూడు, నాలుగో టెస్టు దూరమయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

### మహేంద్రసింగ్ ధోనీ
## స్నేహం కోసం ఏమైనా చేస్తాడు



అంతర్జాతీయ క్రికెటర్కు గుడ్బై పలికి కొన్నేళ్లు గడిచినా మహేంద్రసింగ్ ధోనీకి ఆదరణ ఇప్పటికీ తగ్గలేదు. ఐపీఎల్తోనే కాకుండా యాడ్ షూటింగ్స్తోనూ ధోనీ ఆదాయాన్ని అర్జిస్తున్నాడు. అయితే ధోనీ తన చిన్ననాటి స్నేహితుడి కోసం చేసిన ఓ పని నెట్టింట్లో వైరల్గా మారింది. స్నేహం కోసం అతడి చేసిన పనిని నెటిజన్లు కొనియాడుతున్నారు. అసలేం జరిగిదంటే..మరికొన్ని వారాల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ కోసం ధోనీ తిరిగి ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. నెట్స్లో కఠోర సాధన చేస్తున్నాడు. అయితే అందరిచూపు ధోనీ బ్యాటు వైపు మళ్లింది. 'ప్రైమ్ స్పోర్ట్స్' అనే స్టిక్కర్ ఉన్న బ్యాటుతో ధోనీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. క్రికెట్ ఫ్యాన్స్కు ఈ పేరు పెద్దగా పరిచయం లేదు. దీంతో అది ఎవరిది అని ఆరా తీయడం మొదలుపెట్టారు. కాగా, ధోనీ చిన్ననాటి స్నేహితుడు పరమ్జిత్ సింగ్కు చెందిన కంపెనీయే 'ప్రైమ్ స్పోర్ట్స్'. ధోనీ కెరీర్ ప్రారంభంలో పరమ్జిత్ ఎంతో సాయంపడ్డాడు. ధోనీ బయోపిక్ సినిమా 'ఎంఎస్ ధోనీ.. ది అన్టోల్డ్ స్టోరీ'లో వీరిద్దరి మధ్య ఉన్న బంధాన్ని చక్కగా తెరకెక్కించారు. టీమిండియాలో ధోనీ చోటు దక్కించుకోవడంలో పరమ్జిత్ సాయం కీలకం. ఈ నేపథ్యంలో ధోనీ తన స్నేహానికి గుర్తుగా ప్రైమ్ స్పోర్ట్స్ లోగోతో బరిలోకి దిగాడని తన ఫ్యాన్స్ భావిస్తున్నారు. ధోనీ గొప్ప వ్యక్తిత్వానికి ఇది ఉదాహరణ అని, స్నేహం కోసం ఏమైనా చేస్తాడని కామెంట్లు చేస్తున్నారు.ఐపీఎల్లో ధోనీ చెన్నై సూపర్ కింగ్స్కు ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అయిదు సార్లు చెన్నైకి ధోనీ టైటిళ్లు అందించాడు. గత సీజన్లోనూ ఫైనల్లో గుజరాత్ టైటాన్స్పై నెగ్గి సీఎస్కే ట్రోఫీని సొంతం చేసుకుంది. కాగా, గత సీజన్ అనంతరం ధోనీ మోకాలీ శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇటీవల తిరిగి పూర్తిఫిటెనెస్ సాధించాడు. మరోవైపు గత మూడేళ్లుగా ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజన్ అంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ ధోనీ బరిలోకి దిగుతూ ట్రోఫీలను సాధిస్తున్నాడు.

### ఆటగాళ్లందరి ముందు
## ఇంగ్లండ్ కోచ్‌కు క్షమాపణలు చెప్పా



ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్కు ఆటగాళ్లందరి ముందు క్షమాపణలు చెప్పానని టీమిండియా మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ తెలిపాడు. ఐపీఎల్లో తామిద్దరం కోల్కతా నైట్రైడర్స్కు ఆడే సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపాడు. 2012 ఐపీఎల్ సీజన్ ఫైనల్కు ముందు ఈ ఘటన చోటు చేసుకుందన్నాడు.కోల్కతా నైట్రైడర్స్ తొలిసారి 2012 సీజన్లో విజేతగా నిలిచింది. ఈ సీజన్ ఫైనల్ మ్యాచ్కు ఆ జట్టు స్టార్ పేసర్ లక్ష్మీపతి బాలాజీ గాయపడటంతో ఓవర్సీస్ పేసర్ బ్రెట్లీని బరిలోకి దించాల్సి వచ్చింది. దాంతో స్టార్ బ్యాటర్ అయిన బ్రెండన్ మెక్కల్లమ్పై ఆ జట్టు వేటువేయాల్సి వచ్చింది. ఈ ఘటననే తాజాగా గుర్తు చేసుకున్న గంభీర్.. కెప్టెన్గా మెక్కల్లమ్కు జట్టులోని ఆటగాళ్లందరి ముందు క్షమాపణలు చెప్పానని గుర్తు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.'ఐపీఎల్ 2012 సీజన్ ఫైనల్ కోసం చెన్నై వెళ్లే ముందు జట్టు సభ్యులందరి సమక్షంలో బ్రెండన్ మెక్కల్లమ్కు క్షమాపణలు చెప్పాను. జట్టు నుంచి తప్పిస్తున్నందుకు క్షమించాలని కోరాను. 'నీ ఆటతీరు వల్ల నిన్ను పక్కనపెట్టడం లేదు. టీమ్ కాంబినేషన్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది'అని మెక్కల్లమ్కు వివరించాను. ఇలా ఎవరూ చేయరు. కానీ నేను జట్టులోని ఆటగాళ్లందరి ముందు అతన్ని క్షమాపణలు కోరాను. జట్టులోని అందరి ముందు క్షమాపణలు చెప్పకపోతే.. ఏదో తప్పు చేశాననే అపరాధ భావం నన్ను వెంటాడుతోంది. కెప్టెన్ అంటే ప్రశంసలు పొందడం, క్రెడిట్ తీసుకోవడమే కాదు. ఆటగాళ్లకు క్షమాపణ చెప్పే ధైర్యం కూడా ఉండాలి. కొన్నిసార్లు ఇది ఇబ్బందికరంగా ఉంటుంది. కానీ సారథిగా ఎదగాలంటే ఇవన్నీ చేయాల్సిందే.'అని గంభీర్ చెప్పు కొచ్చాడు.చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన నాటి ఫైనల్లో గంభీర్ సారథ్యంలోని కేకేఆర్ విజేతగా నిలిచి తొలి టైటిల్ అందుకుంది. 2014లో అతని సారథ్యం లోనే రెండో టైటిల్ గెలిచింది. అప్పటి నుంచి మరో టైటిల్ అందుకోలేక పోయిం ది. బ్రెండన్ మెక్కల్లమ్ కోచ్గా.. ఇయాన్ మోర్గాన్ సారథ్యంలో 2021లో ఫైనల్ చేరిన కేకేఆర్ తృటిలో టైటిల్ చేజార్చుకుంది. చెన్నై చేతిలో ఓటమి పాలైంది.2018లో కేకేఆర్ను వదిలేసిన గంభీర్.. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగాడు. ఆశించిన రీతిలో రాణించకపోవడంతో టోర్నీ మధ్యలోనే రిటైర్మెంట్ ప్రకటించాడు.

## భరత్ విషయంలో ఇది చాలా అన్యాయం



టీమిండియా యువ వికెట్ కీపర్ కేఎస్ భరత్పై వస్తున్న విమర్శలను ప్రముఖ వ్యాఖ్యాత హర్షా భోగ్లే ఖండించాడు. వికెట్ల వెనుక భరత్ పాత్ర అద్వితీయమని కొనియాడాడు. ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ టెస్టు సిరీస్లో భరత్ ప్రధాన వికెట్ కీపర్గా ఉన్న విషయం తెలిసిందే. భారత్లోని స్పిన్ పిచ్లపై వికెట్ కీపింగ్ కఠినంగా ఉంటుందని కేఎల్ రాహుల్ను కాదని కీపింగ్ గ్లవ్స్ బాధ్యతలను భరత్కు అందించారు.అయితే వికెట్ కీపింగ్లో సత్తాచాటుతున్న భరత్ బ్యాటింగ్లో అంచనాలను అందుకోలేకపోయాడు. ఉప్పల్, వైజాగ్ టెస్టులో నిరాశపరిచాడు. తొలి టెస్టులో 41, 28 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్లో భారత్ కష్టాల్లో ఉన్నప్పుడు అశ్విన్తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. భరత్ క్రీజులో ఉన్నంతసేపు టీమిండియా గెలుపు మీద అభిమానులు ధీమాగానే ఉన్నారు. కానీ అతడు ఔటైన అనంతరం మిగిలిన బ్యాటర్లు వరుసగా పెవిలియన్కు క్యూ కట్టారు. తన సొంతగడ్డపై జరిగిన వైజాగ్ టెస్టులో 17, 6 పరుగులకే వెనుదిరిగాడు. "ఇంగ్లండ్ సిరీస్లో కేఎస్ భరత్ రాణించట్లేదని నివేదికలను చూసి బాధపడ్డా. అవును, బ్యాటుతో అంచనాలకు తగ్గట్లుగా పరుగులు చేయలేకపోయాడు. కానీ టాప్ క్లాస్ వికెట్ కీపింగ్ చేస్తున్నాడు. రెండు నైపుణ్యాలతో వికెట్ కీపర్ సత్తాచాటాలి. కానీ ఒకే కొలమానంతో అతడు ప్రతిభను అంచనా వేయడం అన్యాయం. అతడు అద్భుతమైన క్యాచ్తో పాటు 30కు పైగా పరుగులు సాధించాడు" అని హర్షా భోగ్గే అన్నాడు. వైజాగ్కు చెందిన భరత్ ఇప్పటివరకు ఏడు టెస్టులు ఆడాడు. 221 పరుగులు చేశాడు.

కాగా, మూడో టెస్టుకు బుమ్రా దూరమవుతున్నాడని వస్తున్న వార్తలపై భోగ్లే స్పందించాడు. బ్యాటింగ్కు అనుకూలించే రాజ్కోట్ టెస్టుకు బుమ్రాకు విశ్రాంతిని ఇవ్వడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డాడు. "ఒక వేళ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తే.. బౌలింగ్కు అనుకూలించే పిచ్పై ఆడే మ్యాచ్కు పక్కన పెట్టండి. కానీ బ్యాటింగ్ పిచ్పై అతడు దూరమైతే, అతడి ప్రదర్శనను ఎవరూ భర్తీచేయలేరు. రాజ్కోట్ పిచ్ బ్యాటింగ్కు అనుకూలిస్తుంది. మూడో టెస్టుకు మరో వారం సమయం ఉంది. అతడిని రాజ్కోట్లో ఆడించి రాంచీ టెస్టుకు విశ్రాంతిని ఇవ్వడం మంచి ఆలోచన. ధర్మశాల టెస్టుకు అతడు తిరిగి అందుబాటులోకి వస్తాడు" అని హర్షా భోగ్లే పేర్కొన్నాడు.

అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి రాజ్కోట్ వేదికగా మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 23నుంచి రాంచీలో నాలుగో టెస్టు, మార్చి 7వ తేదీ నుంచి చివరి టెస్టు ధర్మశాలలో జరగనుంది.

## సెమీఫైనల్లో పాకిస్థాన్ తడబాటు.. ఆసీస్ లక్ష్యం ఎంతంటే..?





అండర్ 19 ప్రపంచకప్ 2024లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో సెమీఫైనల్లో పాకిస్థాన్ బ్యాటర్లు తడబడ్డారు. సంచలన ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన దాయాదీ దేశం.. కీలక పోరులో మాత్రం చేతులెత్తేసింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి 48.5 ఓవర్లలో 179 పరుగులకు కుప్పకూలింది.పాకిస్థాన్ బ్యాటర్లలో అజాన్ అవైస్(91 బంతుల్లో 3 ఫోర్లతో 52), అరఫత్ మిన్హాస్(61 బంతుల్లో 9 ఫోర్లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగితా బ్యాటర్లు సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో టామ్ స్ట్రాకర్(6/24) ఆరు వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించగా.. మహ్లీ బియర్డ్మన్, కల్లమ్ విడ్లేర్, రాఫ్ మెక్మిలాన్, టామ్ కాంప్బెల్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన పాకిస్థాన్కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఆచితూచి ఆడిన ఓపెనర్ షామిల్ హుస్సేన్(17)ను స్ట్రాకర్ క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే మరో ఓపెనర్ షెహ్జాబ్ ఖాన్(4)ను కల్లమ్ విడ్లేర్ ఔట్ చేశాడు. ఈ పరిస్థితుల్లో అజాన్ అవైస్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేయగా.. కెప్టెన్ సాద్ బైగ్(3), అహ్మద్ హసన్(4), హరూన్ అర్షద్(80 వరుసగా పెవిలియన్ చేరారు. దాంతో పాక్ 79 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు ఆటతీరు చూసి 100 పరుగులైనా చేస్తుందా? అని అనుకున్నారు. కానీ ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అరఫత్ మిన్హాస్.. అజాన్ అవైస్తో కలిసి ధాటిగా ఆడాడు. బౌండరీలతో ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరోవైపు అజాన్ సైతం పరుగులు రాబట్టడంతో పాక్ ఇన్నింగ్స్ గాడినపడింది. ఈ క్రమంలో అజాన్ 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

54 పరుగులతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని టామ్ స్ట్రాకర్ విడదీసాడు. అజాన్ను కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. నవీద్ అహ్మద్ ఖాన్తో కలిసి 60 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అరఫత్.. ధాటిగా ఆడే క్రమంలో క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. ఈ వికెట్ తర్వాత 15 పరుగుల వ్యవధిలోనే పాకిస్థాన్ చివరి 4 వికెట్లు కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన ఉబైద్ షా(6), మహమ్మద్ జీషన్(4), అలీ రాజా(0) ఆసీస్ బౌలర్ల ధాటికి నిలబడలేకపోయారు.పాకిస్థాన్ బ్యాటింగ్ వైఫల్యంతో భారత అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తొలి సెమీఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి భారత్ ఫైనల్ చేరగా.. రెండో సెమీఫైనల్లో పాకిస్థాన్ గెలవాలని కోరుకున్నారు. అప్పుడు ఫైనల్లో భారత్పాక్ పోరు చూడవచ్చని భావించారు. కానీ పాక్ తడబడుతుండటంతో తీవ్ర నిరాశకు గురయ్యారు.

## వరల్డ్ నెం.1 అయ్యాక బుమ్రా తొలి కామెంట్




ఐసీసీ ర్యాంకింగ్స్లో మూడు ఫార్మాట్లలోనూ నెం.1గా నిలిచిన భారత స్పీడ్స్టర్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో, టీ20ల్లో గతంలోనే నెం.1గా నిలిచిన బుమ్రా.. బుధవారం ఐసీసీ ప్రకటించిన టెస్టు ర్యాంకుల్లోనూ తొలి స్థానం దక్కించుకున్నాడు. అయితే, ఈ అరుదైన ఘనత సొంతం చేసుకున్న వెంటనే బుమ్రా కొందరు ఫ్యాన్స్కు ఊహించని షాకిచ్చాడు. నిరంతరం వెన్నంటి ఉండే మద్దతుదారులకు, విజయాల్లో మాత్రమే కనిపించే భజనపరులకూ తేడా చెబుతూ బుమ్రా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్గా మారింది. స్టాండ్స్లో ఒకే ఒక వ్యక్తి ఉన్న చిత్రం, స్టేడియమంతా జనాలతో నిండిపోయిన చిత్రాన్ని బుమ్రా షేర్ చేశారు. నిజమైన మద్దతుకు, పైపై పొగడ్తలు తేడా ఇలాగే ఉంటుందన్న అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. దీంతో, ఇది వైరల్గా మారింది. ఇక వైజాగ్లో ఇంగ్లండ్తో జరిగిన రెండో టెస్టులో పిచ్ సహకరించకున్నా బుమ్రా అద్భుత ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. 9/91తో ఇంగ్లండ్ బ్యాట్స్మెన్కు చుక్కలు చూపించాడు. చివరకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. వన్డే, టీ20లతో పాటు టెస్టుల్లోనూ నెం.1గా నిలిచిన ఐదో ప్లేయర్గా బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. అంతకుముందు, రికీ పాంటింగ్, మాథ్యూ హేడెన్, షకీబ్ అల్ హసన్, విరాట్ కోహ్లీలకు ఈ గుర్తింపు దక్కింది.

# సూర్య సినిమా

## మార్చి 1న చారి 111



వెన్నెల' కిశోర్ హీరోగా నటిస్తున్న సినిమా 'చారి 111'. టీజీ కీర్తి కుమార్ దర్శకుడు. సుమంత్ హీరోగా 'మళ్ళీ మొదలైంది' వంటి ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్తా విశ్వనాథన్ కథానాయిక. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మార్చి 1న థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు నిర్మాత వెల్లడించారు. 'చారి 111' రిలీజ్ డేట్ పోస్టర్ ఇంట్రెస్టింగ్గా, ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ కలిగించే విధంగా డిజైన్ చేశారు. థియేటర్లలోకి గూఢచారిగా ప్రేక్షకుల్ని నవ్వించడానికి 'వెన్నెల' కిశోర్ వస్తున్నట్లు ఉంది. ఈ జనరేషన్ కమెడియన్లలో తనకంటూ సపరేట్ కామెడీ స్టైల్ క్రియేట్ చేసుకున్న ఆయన... ఈ సినిమాలో ఏ విధంగా నవ్విస్తారో థియేటర్లలో చూడాలి. 'చారి 111' ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కన్ఫ్యూజ్ అయ్యే గూఢచారిగా 'చారి' పాత్రలో వెన్నెల కిశోర్ కనిపిస్తారని దర్శక నిర్మాతలు తెలిపారు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమా తీశామని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు. చిత్ర నిర్మాత అదితి సోనీ మాట్లాడుతూ "స్పై జానర్ సినిమాల్లో 'చారి 111' కొత్తగా ఉంటుంది. 'వెన్నెల' కిశోర్ గారి నటన, టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం సినిమాకు హైలైట్ అవుతాయి. మార్చి 1న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. అతి త్వరలో ట్రైలర్, పాటలు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని చెప్పారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా 'చారి 111' పాటలు విడుదల కానున్నాయి.

## మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించిన సముద్రుడు టిజర్

శ్రీ రత్న ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధా వత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ సముద్రుడు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ నేడు చిత్ర టీజర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నగేష్ నారాదాసి మాట్లాడుతూ మత్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్రమిది.మా చిత్రంలో పెద్ద ఆర్టిస్టులు అందరూ



నటించారు. ఈ రోజు మా చిత్ర టీజర్ ను తెలంగాణ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ గారు , తన చేతుల మీదుగా అవిష్కరించి, ఒక సోషియో ఎలిమెంట్ని కమర్షియల్ గా మలిచి సినిమా రూపొందించడం అభినందనీయమని అనడం సంతోషంగా ఉంది.అలాగే మా సినిమా మే3న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు ప్రేక్షకులందరు ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. హీరో రమా కాంత్ మాట్లాడుతూ మా సముద్రుడు చిత్ర టీజర్ ను కేటీఆర్ గారు రిలీజ్ చేయడం సంతోషంగా వుంది. ఈ సందర్భగా కేటీఆర్ గారికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను .అన్ని కమర్షియల్ హంగులతో మా చిత్రాన్ని మే నెల 3వ తేదీన రిలీజ్ చేస్తున్నాం. అందరు చూసి మమ్మలని ముందుకు నడిపిస్తారని ఆశిస్తున్నానుఅని అన్నారు.

## సోలో బాయ్ టైటిల్ అనౌన్స్మెంట్.. ఫస్ట్ లుక్



బిగ్ బాస్ సీజన్ 7 ఫేమ్ గౌతమ్ కృష్ణ, శ్వేతా అవాస్తి, రమ్య పసుపులేటి లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా సోలో బాయ్. ఈ సినిమాను సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సెవెన్ హిల్స్ సతీష్ నిర్మించారు. దర్శ కుడు పి. నవీన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి కొరియో గ్రాఫర్గా ఆట సందీప్ వ్యవహరిస్తు న్నారు. ఈ సినిమా టైటిల్ అనౌ న్స్మెంట్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ వేడుక ఈ నెల 7వ తేదీన జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ గారు మాట్లాడుతూ కోవిడ్ టైంలో నేను బట్టల రామ స్వామి బయోపిక్ అనే సినిమా తీశాను. కోవిడ్ పాండమిక్ టైంలో ఓటిటి ద్వారా ప్రజలకు ఎంటర్టైన్మెంట్ ఇచ్చాం. తర్వాత ఒక మంచి కథ కోసం ఎదురు చూస్తున్న టైం లో ఈ కథ నచ్చి మీ ముందుకు తీసుకుని వచ్చాం. ఈ జెనరేషన్ ఆడియెన్స్ చూడాల్సిన సినిమా. వాళ్లకు ఈజీగా కనెక్ట్ అయ్యే అంశాలు ఉంటాయి. రెండు పాటలు మినహా పూర్తి చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సినిమాతో గౌతమ్ మళ్లీ మీ ముందుకు వస్తున్నాడు గతంలో ఆకాశవీధిలో సినిమాతో అలాగే బిగ్ బాస్ 7 లో ప్రేక్షకుల మనసులు దోచుకున్నాడు. ఇప్పుడు సోలో బాయ్ సినిమాతో మళ్లీ మీ ముందుకు రాబోతున్నాడు. ఇప్పుడు ఈ సినిమా ఫస్ట్ లుక్ తో వచ్చాం ఫ్యూచర్లో టీజర్, ట్రైలర్ తో మీ ముందుకు వస్తాం. సో ఈ సినిమాని ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాం. ఈ సినిమా చూసి బయటకు వచ్చేప్పుడు కనీసం పది నిమిషాలు ఆలోచిస్తారు అన్నారు.

## బిజెపిలోకి ప్రముఖ నిర్మాత



ప్రధాని మోడీ చేస్తున్న వివిధ కార్యక్రమాల వల్ల ఆకర్షితులై కేంద్ర, రాష్ట్రాలలో ఆయన చర్మిష్మ పెరుగుతూ పోతుంది. ఆ కోవలోనే బిజేపికి ఆంధ్రప్రదేశ్లో పెరుగు తున్నఆదరణ తరుణంలో తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుడైన ప్రముఖ సినీ నిర్మాత, పారిశ్రామిక వేత్త చిం తపల్లి రామారావు త్వరలో బిజేపి లోచేరనున్నరని విశ్వసనీయ సమాచారం. గత రెండు దశాబ్దాలుగా సినీ రంగంలో నిర్మాతగా తన శైలిని చూపించిన రామారావు పారిశ్రామిక వేత్తగా కూడా పలు వ్యాపారాలలో రాణించారు.పల్నాడు ప్రాంతానికి చెందిన చింతపల్లి రామారావు త్వరలో బిజేపిలో ఎమ్ఎల్ఏగా కేంద్ర క్యాబినెట్ పెద్దల అండదండలతో టికెట్ హామీ సాధించారని సమాచారం.

## ఈగల్ కాన్సెప్ట్తోనే విధ్వంసం వుంది

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి9న ఈగల్ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని 'ఈగల్' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

ఈగల్ కాన్సెప్ట్ లోనే విధ్వంసం వుంది. ఇది లార్జర్ దెన్ లైఫ్ ఎంటర్ టైనర్. అతని విధ్వంసం సమాజం కోసమే. అదేమిటనేది ప్రస్తుతానికి సస్పెన్స్. ఇందులో కథానాయకుడు పత్తిపండించే రైతులా వుంటారు. అయితే అతను పోరాడుతున్న సమస్య అంతర్జాతీయంగా వుండేది. మనకి కూడా రిలవెంట్ గా వుంటుంది. రాంబో, టెర్మినేటర్ లాంటి సినిమాలని చాలా ఎంజాయ్ చేస్తాం. అలాంటి ఒక సినిమా తీసుకురావాలనే ప్రయత్నం. ఈగల్ అద్భుతమైన యాక్షన్ డ్రామా ఎంటర్ టైనర్. ఖచ్చితంగా ప్రేక్షకులకు చాలా ఎంజాయ్ చేస్తారు. నాకు ముందు నుంచి యాక్షన్ సినిమాలు చేయడం ఇష్టం. అయితే కెరీర్ బిగినింగ్లో కొన్ని పరిమితులు వుం టాయి. ఇప్పుడు ఈగల్ తో పూర్తి స్థాయి యాక్షన్ సినిమా చేసే అవకాశం రావడం ఆనం దంగా వుంది. రవితేజగారితో 'ధమాకా' సినిమాకి కెమరామ్యాన్గా పని చేస్తున్న సమ యంలో ఈ కథ ఆయనకి చెప్పాను. ఆయన కథ విన్న వెంటనే .."ఇది మంచి కమర్షియల్ సినిమా.. చేసేద్దాం" అన్నారు. రవితేజగారు బ్రిలియంట్ యా క్టరని అందరికీ తెలుసు. కానీ కొన్ని సార్లు కమ ర్షియల్ రీజన్స్ వలన ఒకే సినిమాలో కామెడీ డ్యాన్స్ యాక్షన్ ఇలా చాలా రకాలు చేయాల్సి వస్తుంది. ఈగల్లో మాత్ర ఆయన ఒక క్యారెక్టర్ లానే కనిపిస్తారు. ఆ తేడా చూసే ప్రేక్షకులకు అర్థ మౌతుంది. ఇంటెన్స్గా ఉంటూ కూల్ గా వుండటం ఆయనలో డిఫరెంట్ క్వా లిటీ. తేజ సజ్జాతో ఓ సినిమా చేస్తు న్నాను. త్వర లోనే ఆ సినిమా గురించి తెలియజేస్తాం.





## వారంలో రెండు రిలీజ్‌లు

హీరోలకన్నా హీరోయిన్స్ కి వారి కెరీర్ ఎక్కువగా లక్ మీద ఆధారపడి ఉంటుంది. అఫ్కోర్స్ వారి ఎఫర్ట్ లేనిదే ఆఫర్లు వచ్చే ఛాన్స్ లేదు కానీ ఎంతోకొంత లక్ ఫేవర్ చేయాల్సిందే. కొందరు హీరోయిన్స్ కి ఒకేసారి వరుస ఆఫర్లు వస్తుంటాయి.. కొందరికి ఎంత టాలెంట్ ఉన్నా ఛాన్స్ లు రావు. ఈ లాజిక్ ఇప్పటివరకు ఎవరికి అర్థం కాదు. హీరోయిన్స్ విషయంలో ఎప్పుడు వెలితిగా ఉండే టాలీవుడ్ లో కొద్దిగా టాలెంట్ చూపించే హీరోయిన్స్ కి అవకాశాల మీద అవకాశాలు ఇస్తుంటారు. లేటెస్ట్ గా నార్త్ భామ కావ్య థాపర్ కి తెలుగులో అవకాశాలు ఎక్కువ అయ్యాయి. మొదటి సినిమా ఈమాయ పేరేమిటో తో టాలీవుడ్ తెరంగేట్రం చేసిన అమ్మడు ఏక్ మిని కథతో హిట్ అందుకుంది. ఆ సినిమా ఓటీటీ రిలీజ్ అయినా కూడా అక్కడ హిట్ తో ఫాం లోకి వచ్చింది. ఇక తెలుగులో అమ్మడు రెండు మంచి అవకాశాలు అందుకుంది. మాస్ మహరాజ్ రవితేజ తో ఈగల్ సినిమా చేసిన ఈ అమ్మడు సందీప్ కిషన్ తో ఊరు పేరు భైరవ కోన సినిమా చేసింది. ఈ రెండు సినిమాల్లో ఆమెది ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది. రవితేజ హీరోయిన్ లవ్ స్టోరీ లీక్ అయితే రెండు వేరే వేరు డేట్స్ లో మొదలైనా కూడా రిలీజ్ లు మాత్రం వారం గ్యాప్ తో అవుతున్నాయి. ఫిబ్రవరి 9న ఈగల్ రిలీజ్ అవుతుండగా ఫిబ్రవరి 16న ఊరు పేరు భైరవ కోన వస్తుంది. ఈ రెండు సినిమాల్లో కావ్య థాపర్ సెకండ్ హీరోయిన్ గా చేసింది. ఇలా ఒక హీరోయిన్ సినిమాలు రెండు వారం గ్యాప్ లో రిలీజ్ అవ్వడం లక్కీ అని చెప్పొచ్చు. తప్పకుండా ఈ రెండు సినిమాల వల్ల దర్శక నిర్మాతల దృాఎష్టిలో కావ్య పడే అవకాశం ఉంటుంది. ఈ రెండు సినిమాలు సక్సెస్ అందుకుంటే అమ్మడికి మరిన్ని ఆఫర్లు వచ్చేస్తాయి. అలా కావ్య థాపర్ కెరీర్ లో రవితేజ, సందీప్ కిషన్ సినిమాలు ఒకేసారి రిలీజ్ అవ్వడం ఆమెకు లక్కీ అని చెప్పొచ్చు. రెండు సినిమాలు హిట్ పడితే మాత్రం కావ్య ఇక టాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకునే ఛాన్స్ ఉంటుంది. ఊహించని విధంగా కావ్య ఇప్పుడు టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవ కోన ఈ రెండిటితో అమ్మడు ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## ఘనంగా ట్రూ లవర్ ప్రీ రిలీజ్



మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా ట్రూ లవర్. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాను డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను ఈ నెల 10వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకువస్తున్నారు. ఇవాళ ట్రూ లవర్ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ - ట్రూ లవర్ సినిమా తమిళ ప్రీమియర్స్ కు సూపర్ హిట్ టాక్ వచ్చింది. తెలుగులోనూ అదే రెస్పాన్స్ ఉంటుందని ఎక్స్ పెక్ట్ చేస్తున్నాం. ఈ సినిమాను సినిమా సెలబ్రిటీస్ కు, మీడియాకు షోస్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం. అంత నమ్మకంగా ఉన్నాం. ట్రూ లవర్ సినిమా చూస్తున్నంతసేపు అబ్బాయిలైతే తమ జీవితాల్లో ఇలాగే జరిగింది అనుకుంటారు. అమ్మాయిలకూ బాగా నచ్చే సినిమా అవుతుంది అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ - నేను ఈ సినిమా ఫస్ట్ టైమ్ చూసినప్పుడు ఎలాంటి ఎగ్జైట్ మెంట్ కలిగిందో తమిళ ప్రీమియర్స్ తర్వాత సోషల్ మీడియాలో వస్తున్న పోస్ట్ లు చూస్తున్నప్పుడు అంతే సంతోషం కలిగింది. ట్రూ లవర్ సినిమా కథను దర్శకుడు చాలా జెన్యూన్ గా తెరకెక్కించాడు. చాలా డీప్ గా థింక్ చేసి స్క్రిప్ట్ చేశాడు. డైరెక్టర్ గా ప్రభురామ్ వ్యాస్ టాలెంట్ ఇంప్రెస్ చేస్తుంది. అబ్బాయిలు, అమ్మాయిలే కాదు ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమా ఇది. ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఎక్కడా ఇబ్బంది పడకుండా మూవీ చూడొచ్చు. ఈ సినిమాతో ఈ వాలెంటైన్స్ డే మర్చిపోలేకుండా ఉంటుంశ్వదని చెప్పగలను. మణికందన్, శ్రీ గౌరి ప్రియ పర్ ఫార్మెన్స్ లు ట్రూ లవర్ సినిమాకు ప్రధాన ఆకర్షణ అవుతాయి. ఈ జంటతో మా మాస్ మూవీ మేకర్స్ పై స్ట్రైట్ తెలుగు సినిమా చేస్తాం. ఎస్ కేఎన్ బేబి చేసినా, నేను ఇప్పుడు ప్రభాస్ గారితో సినిమా చేస్తూ బిజీగా ఉన్నా...ఇదొక మంచి సినిమా కావడం వల్లే ఇంతగా ప్రమోట్ చేస్తున్నాం. రేవు రాత్ర ప్రీమియర్స్ వేస్తున్నాం. తెలుగు ఆడియెన్స్ అంతా ట్రూ లవర్ను ఇష్టపడతారని ఆశిస్తున్నాం. తెలుగులో ఇప్పటివరకు ఇలాంటి పాయింట్ తో సినిమా రాలేదు. తను ప్రేమించిన అమ్మాయి వేరే వారితో ఫ్రెండ్షిప్ చేస్తూ తనను అవైడ్ చేస్తే ఆ పెయిన్ ఎంతగా ఉంటుందో ఊహించుకోవచ్చు. దీన్ని దర్శకుడు చాలా ఆక్యురేట్ గా రూపొందించాడు అనిపించింది అన్నారు.

## కథా కేళి చిత్రీకరణ పూర్తి



సతీశ్ వేగేశ్న చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. ఆయన కథా కేళి చిత్రంతో తన కొడుకు యశ్విన్ను హీరోగా లాంచ్ చేయబోతోన్నారు. చింతా గోపాలకృష్ణారెడ్డి సమర్పణలో శత మానం భవతి ఆర్ట్స్ బ్యానర్పై సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. ఈ మూవీ టీజర్ను దిల్రాజు చేయగా.. అది ఎం తగానో వైరల్ అయింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ వచ్చింది. సతీశ్ వేగేశ్ను ఈ మూవీ షూటింగ్ను పూర్తి చేశారు. చిత్రయూనిట్ షూటింగ్కు ప్యాకప్ చెప్పేసింది. సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ ప్రక టించారు. ఇక చివరి రోజున ఇలా చిత్రయూనిట్ అంతా కూడా సందడిగా కనిపించారు. ఈ మేరకు మేకర్స్ షేర్ చేసిన ఫోటోల్లో చిత్రయూనిట్ అంతా కనిపిస్తోంది. ఈ చిత్రానికి ఎస్.కె.బాలచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. దాము నర్రావుల కెమెరామెన్గా, మధు ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు. త్వర లోనే ఈ చిత్రానికి సంబంధించిన మిగతా వివరాలను ప్రకటించనున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044